PRAJASAKTI Regd.No. 15795/68

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

సిటీ

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 44 సంచిక : 117 | విజయవాడ, శుక్రవారం 29 నవంబర్ 2024 | 6 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Friday 29 November 2024 | Rs

కార్పొరేట్లకు రూ.3.14 లక్షల కోట్ల లబ్ధి

- తక్కువ పన్ను రేట్ల ప్రభావం
- ఐదేళ్లలో బిజెపి సర్కార్ ఉదారత
- టాప్ 10 శాతం కంపెనీలకు బంపర్ ఆఫర్

6

భారత్ ఘన విజయం

- ఆసియా జూనియర్ హాకీ

మస్కట్(ఒమన్): పురుషుల హాకీ ఆసియాకప్ జూనియర్ విభాగంలో భారత్ తొలి లీగ్ మ్యాచ్‌లో ఘన విజయం సాధించింది. గ్రూప్-ఎలో భాగంగా గురువారం జరిగిన మ్యాచ్‌లో భారత్ 11-0గోల్స్ తేడాతో థాయ్‌లాండ్‌ను చిత్తుచేసింది. తొలి అర్ధభాగం ముగిసేసరికి భారత్ 8-0గోల్స్ ఆధిక్యతలో నిలిచింది. ఆరిజత్ సింగ్, గుర్జోత్ సింగ్, సౌరభ్ ఆనంద్ రెండేసి గోల్స్‌తో రాణించగా.. ఆర్షదీప్, శ్రద్ధానంద, దిల్‌రాజ్, రోహిత్, ముఖేశ్ ఒక్కో గోల్‌తో రాణించారు.

అదే ప్రతిష్టంభన

అదానీ ముడుపులపై పార్లమెంట్ కుదుపు • ప్రధాని మోడీ నోరు విప్పాలి • ప్రతిపక్షాల డిమాండ్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

అదానీ ముడుపుల వ్యవహారం పార్లమెంట్ శీతాకాల సమావేశాలను కుదిపేస్తోంది. అమెరికాలో అదానీ సంస్థపై నమోదైన కేసు, ఈ సంస్థపై వచ్చిన లంచం ఆరోపణలపై చర్చకు ప్రతిపక్ష సభ్యులు పట్టుపట్టారు. కానీ ప్రభుత్వం చర్చకు అంగీకరించకపోవడంతో గత రెండు రోజులుగా ఉభయసభల్లో తుడిచిపెట్టుకుపోయి. గురువారం మూడో రోజు కూడా పార్లమెంట్ ఉభయ సభల్లో అదే పరిస్థితి నెలకొంది. గురువారం ఉదయం 11 గంటలకు ఉభయసభలు ప్రారంభమయ్యాయి. లోక్‌సభప్రారంభం కాగానే ఇటీవలే జరిగిన ఉప ఎన్నికల్లో గెలుపొందిన సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం సభా కార్యకలాపాల్లో భాగంగా ప్రశ్నోత్తరాలు నిర్వహించేందుకు స్పీకర్ ఓం బిర్లా ప్రయత్నించారు. దీంతో వెంటనే ప్రతిపక్ష పార్టీల సభ్యులు తమ స్థానాల్లో లేచి నినాదాలు ఇచ్చుకుంటూ వెల్‌లోకి దూసుకెళ్లారు.

అదానీ వ్యవహారంపై చర్చ జరపాలని, ఈ అంశంపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జెపిసి)తో విచారణ జరపాలని, ప్రధాని మోడీ నోరు విప్పాలని, ప్రభుత్వం వైఖరి తెలపాలని డిమాండ్ చేశారు. దీంతో సభలో గందరగోళం నెలకొంది. వెంటనే సభను లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా వేశారు. మధ్యాహ్నం 12 గంటలకు సభ పున్నప్రారంభమైన తరువాత కూడా ఎటువంటి మార్పు రాలేదు. దీంతో లోక్‌సభను నేటి (శుక్రవారం)కి వాయిదా పడింది. మరోవైపు రాజ్యసభలో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. అమెరికాలో అదానీ సంస్థపై కేసుకు సంబంధించి చర్చ చేపట్టాలని కాంగ్రెస్ సహా ప్రతిపక్షాలు డిమాండ్ చేయడంతో సభ గందరగోళం నెలకొంది. చైర్మన్ జగదీప్ ధన్‌ఖర్ సభను మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా వేశారు. మధ్యాహ్నం 12 గంటలకు సభలు పున్నప్రారంభమైన తర్వాత కూడా సభలో ఎటువంటి మార్పు రాలేదు. దీంతో సభను నేటికి వాయిదా వేశారు.

రాజ్యాంగాన్ని చేబూని ఎంపిగా ప్రియాంక ప్రమాణం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

లోక్‌సభ ఎంపిగా ప్రియాంక గాంధీ ప్రమాణ స్వీకారం చేశారు. గురువారం ఉదయం లోక్‌సభ సమావేశం కాగానే ఆమె చేత లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ప్రమాణ స్వీకారం చేయించారు. గురువారం తొలుత తల్లి సోనియా గాంధీ, సోదరుడు రాహుల్ గాంధీతో కలిసి ప్రియాంక పార్లమెంట్‌కు చేరుకున్నారు. లోక్‌సభలోకి ప్రవేశించిన తరువాత లోక్‌సభ సెక్రటరీ జనరల్ ప్రియాంక గాంధీ పేరు పిలవగానే ఆమె చేతిలో రాజ్యాంగ పుస్తకాన్ని పట్టుకొని స్పీకర్ పోడియం వద్దకు వెళ్లారు. రాజ్యాంగ ప్రతిని చూపిస్తూ ప్రమాణ స్వీకారం చేశారు. తొలిసారి లోక్‌సభలో అడుగుపెట్టడం తకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి సోనియా, రాహుల్‌తోపాటు ప్రియాంక పిల్లలు రైహాన్ వాద్రా, మిరయా వాద్రా కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా తన తల్లికి శుభాకాంక్షలు తెలిపారు. కేరళలోని వాయనాడ్ నుంచి కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ ఎంపిగా గెలుపొందారు. ప్రియాంకతో పాటు నాందేడ్ ఎంపిగా గెలుపొందిన రవీంద్ర వసంతరావు చవాన్ కూడా గురువారం ప్రమాణ స్వీకారం చేశారు.

ఇంటర్ పరీక్ష ఫీజు గడువు పొడిగింపు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఇంటర్మీడియట్ పరీక్ష ఫీజు గడువును ఇంటర్మీడియట్ బోర్డు పొడిగించింది. ఈ నెల 21వ తేదీతో ముగిసిన గడువును డిసెంబరు 5 వరకు పొడిగిస్తున్నట్లు బోర్డు కార్యదర్శి కృతికా శుక్లా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో పరీక్ష గడువు ముగిసిన తరువాత అపరాధం రుసుం గ్రాడ్యువల్‌గా బోర్డు పెంచుతోంది. రూ.120లతో మొదలయ్యే రుసుం ఒకేసారి రూ.1000లకు పెంచింది. ఈ ఫీజు చెల్లింపు సరికాదని బోర్డు కార్యదర్శికి ఎస్‌ఎఫ్‌ఐ వినతిపత్రం అందజేసింది. అదేవిధంగా గడువు కూడా పెంచాలని కోరింది. ఇప్పుడు మరలా ఎలాంటి అపరాధ రుసుం లేకుండా డిసెంబరు 5 వరకు చెల్లించేలా ఉత్తర్వులిచ్చింది.

ప్రత్యేక హోదా విషయంలో హైకోర్టు వ్యాఖ్యలు న్యాయం కాదు

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇచ్చే విషయంలో హైకోర్టులో దాఖలైన పిల్‌పై బెంచ్ స్పందిస్తూ రాత పూర్వక హామీ లేనందున దీనిపై వ్యాజ్యంగా తీసుకోలేమని చెప్పడం న్యాయం కాదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పేర్కొన్నారు. దీనిపై గురువారం ప్రకటన విడుదల చేశారు. పార్లమెంటులో ప్రధాని చేసిన ప్రకటనకు విలువ లేదని కేంద్రం వాదించడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని తెలిపారు. వామపక్ష ఎంపిలతో పాటు బిజెపి సభ్యులు కూడా ప్రత్యేక హోదా కోసం డిమాండ్ చేశారని, నాటి ప్రధాని మన్మోహన్‌సింగ్ ప్రత్యేక హోదాపై పార్లమెంటులో ప్రకటన కూడా చేశారని పేర్కొన్నారు. అప్పుడు రాత పూర్వక హామీ ఇవ్వలేదని, దీనికి విలువ లేదని కేంద్ర ప్రభుత్వం చెప్పడం ముమ్మాటికీ విద్రోహమేనని తెలిపారు. ఈ ప్రకటనను తీవ్రంగా ఖండించారు. తక్షణమే ప్రత్యేక హోదా ప్రకటించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ వైఖరిపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు.

దళిత క్రిస్టియన్లను ఎస్‌సిలుగా గుర్తించాలి

సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన నేపథ్యంలో దళిత క్రిస్టియన్లను ఎస్‌సిలుగా గుర్తించాలని శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. మతం, మారినంత మాత్రాన కుల వివక్ష పోలేదని, అంటరానితనం కొనసాగుతూనే ఉందని, అత్యాచారాలు జరుగుతూనే ఉన్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. రాజ్యాంగంలో దళితులకు కల్పించిన హక్కులను మతంతో నిమిత్తం లేకుండా అందరికీ వర్తించేలా చట్టాన్ని సవరించాలని కోరారు.

ప్రాణంతీసిన శిక్షణ

గుండెపోటుతో హెచ్‌ఎం మృతి

శ్రీనివాసరావు (ఫైల్)

నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక నాయకులు, ఉపాధ్యాయులు

ప్రజాశక్తి-గజపతినగరం, భామిని

ఉపాధ్యాయుల స్కూలు లీడర్‌షిప్ రెసిడెన్షియల్ (ఎస్-ఎల్‌డిపి) శిక్షణలో ఓ ప్రధానోపాధ్యాయుడు గుండె పోటుతో మృతి చెందారు. ఈ ఘటన విజయనగరం జిల్లా గజపతినగరం మండలం మరుపల్లి వద్ద బాలాజీ పాలిటెక్నిక్ కళాశాలలో గురువారం చోటుచేసుకుంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రధానోపాధ్యాయులకు స్కూలు లీడర్‌షిప్ పేరిట ఆరు రోజులపాటు శిక్షణ ఇస్తోంది. అందులో భాగంగా పార్వతీపురం మన్యం జిల్లా భామిని మండలం నులకజోడు ఎంపి యుపి స్కూల్ హెచ్‌ఎం శ్రీనివాసరావు (52) మరుపల్లిలోని బాలాజీ పాలిటెక్నిక్ కళాశాలలో శిక్షణకు హాజరయ్యారు. విద్యాశాఖ ఆదేశాల మేరకు అందరూ అక్కడే రాత్రిపూట బస చేస్తున్నారు. ఈ నేపథ్యంలో గురువారం ఆయన గుండెపోటుతో మృతి చెందారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలున్నారు. సమాచారం తెలిసిన వెంటనే విజయనగరం, పార్వతీపురం మన్యం డిఇఒలు మాణిక్యం నాయుడు, ఎన్.తిరుపతినాయుడు ఘటనా స్థలానికి చేరుకొని హెచ్‌ఎం మృతదేహాన్ని పరిశీలించారు. యుటిఎఫ్ నాయకులు పి.రమేష్ చంద్రపట్నాయిక్, చింతా భాస్కరరావు అక్కడికి చేరుకొని విచారం వ్యక్తంచేశారు. సౌకర్యాలు లేకుండా ఇలాంటి శిక్షణ ఇవ్వడం సరికాదని, వెంటనే శిక్షణను రద్దు చేయాలని ఉపాధ్యాయులంతా నిరసన తెలిపారు.

శ్రీనివాసరావు కుటుంబానికి రూ.కోటి పరిహారం చెల్లించాలని ఉపాధ్యాయ సంఘాల ఐక్య వేదిక నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు డిఇఒ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. శిక్షణల పేరుతో మానసిక ఒత్తిడికి గురిచేయడం వల్లే హెచ్‌ఎం మరణించారన్నారు. బోధనకు ఆటంకం లేకుండా శిక్షణలు వేసవి సెలవుల్లో నిర్వహించాలని డిమాండ్ చేశారు. ధర్నాలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. గరివిడి, వంగర మండల వనరుల కేంద్రాల వద్ద ఉపాధ్యాయులు నిరసనలు తెలిపారు.

కేంద్రం చెప్పిందే మేం చేశాం !

- 'సెకి' ఒప్పందంపై మాజీ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి
- శాలువా కప్పాల్సిందిపోయి.. విమర్శిస్తున్నారని వ్యాఖ్య

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

వివాదాస్పద సెకి (సోలార్ ఎనర్జి కార్పొరేషన్) ఒప్పందంలో కేంద్రప్రభుత్వం చెప్పిందే తాము చేశామని మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. వైసిపి కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సెకి ఒప్పందానికి సంబంధించిన వివిధ అంశాలను ఆయన ప్రస్తావించారు. 'ఉచిత కరెంటు ఇస్తూ రైతులకు మేము చేస్తున్న మంచిని కేంద్ర ప్రభుత్వం గుర్తించింది. ఆ మంచిని ప్రశంసించింది. ఆ సంకల్పానికి తోడుగా ఉంటామంటూ లేఖ రాసింది. తామే పవర్ సప్లై చేస్తామని చెప్పింది. దీనిలో మూడోపార్టీకి స్థానం ఎక్కడుంది?' అని ఆయన ప్రశ్నించారు. 'కేంద్రం చెప్పినట్టే మేం చేశాం. కేంద్ర ప్రభుత్వ సంస్థయైన సెకితో, రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన డిస్కామ్‌లు ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఇది కేంద్ర రాష్ట్రాల మధ్య జరిగిన ఒప్పందం' అని చెప్పారు. 'అది కూడా రూ.2.49కే ఇస్తామని చెప్పింది. ఇంటర్ స్టేట్ ట్రాన్స్‌మిషన్ ఛార్జీలు లేకుండా ఇస్తామని చెప్పింది. స్పెషల్ ఇన్సెంటివ్ కూడా ఇస్తానని అంది. వీటన్నింటివల్ల ఏడాదికి రూ.4,400 కోట్లు కలిసి వస్తాయి. ఒప్పందం ప్రకారం పాతికేళ్లకు లక్షలకోట్లు కలిసివచ్చేవి' అని జగన్ చెప్పారు. 'ఇది రాష్ట్ర చరిత్రలోనే అతి తక్కువ ఖర్చుతో వచ్చే విద్యుత్' అని ఆయన అన్నారు. ఇంత తక్కువకు విద్యుత్ తీసుకువస్తే శాలువా కప్పి సన్మానం చేయాల్సింది పోయి, విమర్శిస్తున్నారని, మంచి చేసిన వాడిపై రాళ్లు వేస్తున్నారని అన్నారు. 'మంచిలేదు.. చెడులేదు. ధర్మం లేదు.. న్యాయం లేదు బండలు వేయడమే వారి పని' అని ఆయన వ్యాఖ్యానించారు.

ఇలాంటి ఆఫర్‌ను కాదంటే, తక్కువ ధరకు విద్యుత్ వస్తుంటే కొనలేదని మరలా ఇదే నాయకులు విమర్శలు చేసేవారని పేర్కొన్నారు. అదానీపై నమోదైన కేసు వ్యవహారంలో ఎక్కడా తనపేరు లేదని ఒక ప్రశ్నకు జవాబుగా చెప్పారు. సిఎంగా ఉన్నంతమాత్రాన తనకు ఉన్న సంబంధం ఏమిటని ప్రశ్నించారు. ఉద్దేశపూర్వకంగా తనపై విమర్శలు చేస్తున్నారని అన్నారు. తనపై దుష్ప్రచారమే ధ్యేయంగా తప్పుడు వార్తలు రాస్తున్న రెండు మీడియా సంస్థలపై 100 కోట్ల రూపాయల మేరకు పరువునష్టం దావా వేస్తున్నట్లు తెలిపారు. 48 గంటల్లో ఆ సంస్థలు క్షమాపణ చెప్పాలని, లేని పక్షంలో దావా వేస్తామని తెలిపారు. తెలుగుదేశం పార్టీ హయాంలో జరిగిన ఒప్పందాలపై వివరణ ఇస్తూ 2014-19 మధ్య కాలంలో 133 పిపిఎలు చేసుకున్నారని, వాటికి రూ.4.84 నుండి రూ.4.83 వరకూ ధర ఉందని వివరించారు. 2014లో 640 మెగావాట్లను చంద్రబాబునాయుడు యూనిట్ రూ.6.49కి ఒప్పందం చేసుకున్నారని వివరించారు. విండ్ పవర్లో చంద్రబాబు చేసుకున్న ఒప్పందం వల్ల 25 ఏళ్లలో రూ.50 వేల కోట్లు ప్రభుత్వంపై భారం పడుతుందని, సోలార్ ఎనర్జీని సరాసరి రూ.5.90 పైసలకు ఒప్పందం చేసుకున్నారని తెలిపారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేదని, యథేచ్ఛగా చట్ట ఉల్లంఘన జరుగుతుందని పేర్కొన్నారు. తాను సంపద సృష్టిస్తే, చంద్రబాబు ఆవిరి చేస్తున్నారని మరో ప్రశ్నకు జవాబుగా చెప్పారు.



విజయ్‌బాబుకు రూ.50 వేలు జరిమానా

ప్రజాశక్తి-అమరావతి

ప్రభుత్వ వ్యతిరేక సోషల్ మీడియా పోస్టుల ఆధారంగా పోలీసులు నమోదు చేస్తున్న కేసులు సుప్రీం కోర్టు తీర్పునకు వ్యతి రేకమంటూ జర్నలిస్ట్ పోలా విజయ్‌బాబు దాఖలు చేసిన పిల్‌ను హైకోర్టు డిస్మిస్ చేసింది. పోలీసులపై విచారణకు ఆదేశించాలంటూ పిల్ దాఖలు చేయడాన్ని తప్పుపట్టింది. ఇది రాజకీయ ప్రేరిత వ్యాజ్యమని తేల్చింది. కోర్టు ఖర్చుల కింద విజయ్‌బాబుకు రూ.50 వేలు జరిమానా విధించింది. నెలరోజుల్లో రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థకు ఆ మొత్తాన్ని చెల్లించాలని చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన డివిజన్ బెంచ్ తీర్పు వెలువరించింది. బెదిరింపులకు, వ్యక్తుల ప్రతిష్టను దెబ్బతీసేందుకు కొందరు సోషల్ మీడియాను వేదికలుగా చేసుకుంటే చర్యలు తప్పవని హెచ్చరించింది. బాధితులు కోర్టుకు రావాలేగానీ సంబంధం లేని వాళ్లు కోర్టులో పిల్‌వేయడం కుదరదని చెప్పింది.

ఫార్మా విషవాయువుకు మరో కార్మికుడు బలి

వీరశేఖర్ మృతదేహం

ప్రజాశక్తి - పరవాడ (అనకాపల్లి జిల్లా)

పరవాడ ఫార్మా సిటీలోని ఠాగూర్ లేబొరేటరీలో విషవాయువు లీకై అస్వస్థతకు గురైన కార్మికుల్లో గురువారం తెల్లవారుజామున సిహెచ్.వీరశేఖర్ మృతిచెందాడు. దీంతో మృతుల సంఖ్య రెండుకు చేరింది. ఠాగూర్ లేబొరేటరీలో మంగళవారం అర్ధరాత్రి రియాక్టర్ కమ్ రిసీవర్ ట్యాంక్ (జిఎల్ఆర్ -325) నుంచి హైడ్రోక్లోరిక్ యాసిడ్ (విషవాయువు) లీకైన ఘటనలో ఒడిశాకు చెందిన అమిత్‌బాగ్ మృతిచెందిన విషయం తెలిసిందే. ఇదే ఘటనలో అస్వస్థతకు గురైన 29 మందిలో కాకినాడ జిల్లా పిఠాపురం గ్రామానికి చెందిన సిహెచ్.వీరశేఖర్ గురువారం తెల్లవారుజామున మరణించారు.

సిపిఎం, సిఐటియు నాయకుల పరామర్శ

విశాఖ నగరంలోని కిమ్స్ ఐకాన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని సిపిఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శి కె.లోకనాథం, గాజువాక జోన్ కార్యదర్శి ఎం.రాంబాబు, సిఐటియు అనకాపల్లి జిల్లా కోశాధికారి వివి.శ్రీనివాసరావు పరామర్శించారు. మృతులకు రూ.కోటి ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. కెజిహెచ్‌లో చికిత్స పొందుతున్న వారిని సిఐటియు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి. కుమార్ పరామర్శించారు.

మృతుల కుటుంబాలకు రూ.40 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా

ఠాగూర్ లేబొరేటరీలో జరిగిన ప్రమాదంలో మృతిచెందిన వారికి సంబంధించి ఒక్కొక్క కుటుంబానికీ రూ.40 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇవ్వనున్నట్టు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రకటించారు. ఘటనపై అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్‌తో ఆయన మాట్లాడారు. కార్మికులకు న్యాయం చేయాలని సంస్థ యాజమాన్యంతో మాట్లాడినట్లు ఆయన తెలిపారు. రూ.40 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇచ్చేందుకు యాజమాన్యంతో ఒప్పందం జరిగిందన్నారు. విషవాయువు లీకేజీ ఘటనపై విచారణ జరిపి, నిర్లక్ష్యంగా వ్యవహరించిన కంపెనీపై తగు చర్యలు తీసుకుంటామన్నారు.

జార్ఖండ్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తున్న హేమంత్ సొరెన్

జార్ఖండ్ ముఖ్యమంత్రిగా హేమంత్‌సొరెన్ ప్రమాణం

రాంచీ : జార్ఖండ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా హేమంత్ సొరెన్ ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్ర గవర్నర్ సంతోశ్ కుమార్ గంగ్వార్ ఆయన చేత ప్రమాణం చేయించారు. ముఖ్యమంత్రిగా నాలుగోసారి హేమంత్ బాధ్యతలు చేపట్టారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని గురువారం సాయంత్రం నాలుగు గంటలకు రాష్ట్ర రాజధాని రాంచీలోని మొరాబాదీ మైదానంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ జాతీయాధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభలో ప్రతపక్షనేత రాహుల్ గాంధీ, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, సమాజ్‌వాదీ పార్టీ(ఎస్‌పి) చీఫ్ అఖిలేశ్ యాదవ్, ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్, ఆయన భార్య సునీత కేజ్రీవాల్, పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్, కర్నాటక ఉప ముఖ్యమంత్రి డి.కె శివకుమార్, ఆర్‌జెడి నాయకులు తేజస్వీ యాదవ్ సహా పలువురు ఇండియా బ్లాక్ నేతలు హాజరయ్యారు. జార్ఖండ్‌లో వరుసగా రెండో సారి సీఎంగా గెలిచి, బాధ్యతలు చేపట్టిన ఏకైక ముఖ్యమంత్రి హేమంత్ సొరెన్ కావటం గమనార్హం. 2013లో తొలిసారి ముఖ్యమంత్రిగా హేమంత్ బాధ్యతలు స్వీకరించారు. 'ఐకమత్యమే మన ఆయుధం. ఇందులో ఎలాంటి సందేహమూ లేదు. మనల్ని ఎవరూ విభజించలేరు. మౌనంగా ఉంచలేరు. వారు(బిజెపి) మనల్ని వెనక్కి లాగితే, మనం ముందుకు వెళ్తాం. వారు మనల్ని మౌనంగా ఉంచే ప్రయత్నం చేస్తే, మన తిరుగుబాటు స్వరం మరింత పెద్దదవుతుంది. ఎందుకంటే, మనం జార్ఖండ్‌వాసులం. జార్ఖండ్‌వాసులు తలవంచరు" అని ప్రమాణస్వీకారోత్సవానికి ముందు ఎక్స్ వేదికగా ఆయన బీజేపీని విమర్శించారు.

ఉక్కు కార్మికులపై యాజమాన్యం వేధింపులు

- 6 నెలలుగా జీతాలకు నోచని కాంట్రాక్టు కార్మికులు
- 1385 రోజులుగా స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ పోరాటం
- కేంద్ర విధానంపై కూటమి పాలకుల మౌనం

3

ఎన్‌టిపిసిలోకి అదానీ ప్రవేశం ప్రమాదకరం

- రాజకీయ పార్టీల నేతలు, ప్రముఖుల వ్యాఖ్య
- 'ఎన్‌టిపిసిలోకి అడ్డగోలుగా అదానీ' కథనంపై విశాఖలో సర్వత్రా చర్చ

2

పత్తి కొనుగోలులో గోల్‌మాల్

2

ఫాసిజాన్ని ఎదిరిద్దాం

వెనిజులా పిలుపు • అంతర్జాతీయంగా ఫాసిస్ట్ వ్యతిరేక భావజాలాన్ని పెంపొందించేందుకు కమిటీ

ఫాసిజాన్ని నిర్మూలించాలని పిలుపునిస్తున్న వివిధ దేశాల ప్రతినిధులు

కారకస్ : ఫాసిస్ట్ వ్యతిరేక, వలసవాద, సామ్రాజ్యవాద వ్యతిరేక విలువలకు రక్షణగా ప్రపంచవ్యాప్తంగా ప్రభుత్వాలను ఒక తాటిపైకి తీసుకువచ్చేందుకు వెనిజులా ప్రభుత్వం అంతర్జాతీయ ఫాసిస్ట్ వ్యతిరేక భావజాలాన్ని పెంపొందించే కమిటీని ఏర్పాటు చేసింది. ఫాసిజాన్ని సమూలంగా నిర్మూలించేందుకు ఈ కమిటీ పనిచేస్తుందని పేర్కొంది. అధ్యక్షుడు నికొలస్ మదురో చేసిన ప్రతిపాదనతో ఈ చొరవను చేపట్టారు. కమిటీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వెనిజులా విదేశాంగ మంత్రి యాన్ గిల్ మాట్లాడుతూ, ఈ విలువల కోసం ప్రపంచ వ్యాప్తంగా ప్రజలందరినీ సమీకరించాలని, ఫాసిజాన్ని కచ్చితంగా ఓడించే లక్ష్యంతో అంతర్జాతీయ సమాజానికి మార్గదర్శకంగా నిలవాలని పిలుపిచ్చారు. పశ్చిమ దేశాల్లో ఫాసిజం ముప్పు బాగా పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ తరుణంలో ఫాసిస్ట్ వ్యతిరేక, వలసవాద వ్యతిరేక ప్రయోజనాల కోసం పనిచేయాలని కోరారు. 75 దేశాలకు చెందిన దాదాపు వెయ్యిమంది ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

కార్మికులపై తన ఆధిపత్యాన్ని కొనసాగించేందుకు సామ్రాజ్యవాదం ఈ ఫాసిజాన్ని ఒక సాధనంగా ఉపయోగిస్తోందని గిల్ విమర్శించారు. అదే రీతిలో భయానకతను నిర్మూలించడానికి సోషలిజం ఒక్కటే మార్గమని ఉద్బోధించారు. సామ్రాజ్యవాదం సేవలో ఈ ఫాసిజం భావజాలం తరిస్తున్నదని వ్యాఖ్యానించారు. ప్రజలపై ఆధిపత్యాన్ని చెలాయించడానికి, వారి వనరులను కొల్లగొట్టడానికి ఇది ప్రయత్నిస్తోందన్నారు. ప్రపంచం నేడు కీలకమైన మలుపులో వుందని,సహజ వనరునుల లూటీ చేసి బడా పెట్టుబడిదారులకు దోచిపెట్టేందుకు ఫాసిజం తోడ్పడుతుందన్నారు. మన ప్రజల కష్టాలకు, సామాజిక రుగ్మతలకు అసలు కారణం వలసవాదమేనన్నారు. 1945లో ఫాసిజాన్ని దాదాపుగా ఓడించినా, ఆనాటి బూర్జువా వ్యవస్థలు, పెత్తందారుల్లో అది విలీనమై, నేడు తిరిగి ప్రజలపై ఆధిపత్యం చెలాయించాలని చూస్తోందన్నారు. ఈ సందర్భంగా గాజాపై ఇజ్రాయిల్ దాడులు, రష్యా, ఉక్రెయిన్ యుద్ధం గురించి గిల్ ప్రస్తావించారు. నాజీవాదానికి అవశేషంగా ఉక్రెయిన్ మిగిలిందని ఆయన వ్యాఖ్యానించారు. ఆ దేశానికి అమెరికా మద్దతునివ్వడం సిగ్గుచేటన్నారు. సామ్రాజ్యవాదం, విద్వేషాలు లేని మెరుగైన ప్రపంచం కోసం పోరాడాలని, ఇది సుదీర్ఘమైన పోరాటమే అయినా మానవాళి కోసం, న్యాయం కోసం, శాంతి కోసం దీనిని సాగించి తీరాల్సిందేనన్నారు.

గంజాయి, డ్రగ్స్ నియంత్రణకు 'ఈగిల్'

- ఏర్పాటుకు ప్రభుత్వం ఉత్తర్వులు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ నియంత్రణ కోసం 'ఎలైట్ యాంటీ నార్కోటిక్స్ గ్రూప్ ఫర్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్ (ఈగిల్)ను ఏర్పాటుచేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాజధాని అమరావతిలో కేంద్ర కార్యాలయం, జిల్లాల్లో యూనిట్ కార్యాలయాలు ఏర్పాటు చేస్తూ జిఓ 145ను హోంశాఖ ముఖ్యకార్యదర్శి కుమార్ విశ్వజిత్ గురువారం విడుదల చేశారు. గంజాయి, డ్రగ్స్, సరఫరా, రవాణా నియంత్రణ, నేరాల దర్యాప్తు, విచారణపై ఈగిల్ కార్యాచరణ చేపట్టనుంది. ఇందులో పనిచేసేందుకు సిబ్బందిని డిప్యూటేషన్‌పై తీసుకోవాలని ప్రభుత్వం పేర్కొంది. ఈ ఫోర్స్‌కు ముందుగా రూ.8.59 కోట్లు కేటాయించింది. గంజాయి, డ్రగ్స్ వ్యవహారాల్లో విచారణకు ఐదు ప్రత్యేక ఫాస్ట్‌ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. విశాఖపట్నం, రాజమహేంద్రవరం, విజయవాడ, గుంటూరు, తిరుపతిలో ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల ఏర్పాటు కోసం హైకోర్టుకు నివేదించినట్లు వెల్లడించింది.

ఈగిల్‌కు డిజి స్థాయి అధికారి

- రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక స్టేషన్
- త్వరలో మార్గదర్శకాలు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

గంజాయితో పాటు ఇతర మాదకద్రవ్యాల నియంత్రణ కోసం ఏర్పాటు చేసిన ఈగిల్ టాస్క్‌ఫోర్స్‌కు డైరక్టర్ జనరల్ స్థాయి అధికారి నేతృత్వం వహించనున్నారు. ఈ మేరకు రూపొందించిన ప్రతిపాదనలకు రాష్ట్రప్రభుత్వం ఆమోదం తెలిపినట్లు సమాచారం. డిజి స్థాయి అధికారిని నియమించడంతోపాటు, రాష్ట్ర స్థాయిలో ఒక ప్రత్యేక పోలీస్ స్టేషన్ ఈ విభాగం కోసం ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం. జిల్లా స్థాయిలో సాధారణ పోలీసుల సహకారాన్ని తీసుకోనున్నారు. రాష్ట్ర స్థాయిలో ఏర్పాటు చేసే ప్రత్యేక పోలీస్ స్టేషన్‌కు, డిఎస్‌పి స్థాయి అధికారిని నియమించాలని నిర్ణయించినట్లు సమాచారం. ఈ స్టేషన్‌లో కనీసం 60 మంది సిబ్బందిని నియమించాలని కూడా నిర్ణయించారు. అదే విధంగా క్షేత్రస్థాయిలో అవసరమైతే సాయుధ బలగాల సహకారం కూడా తీసుకోవాలని భావిస్తున్నారు. ప్రధానంగా ఉగ్రవాదుల దాడులను అడ్డుకునేందుకు ఏర్పాటుచేసిన ఆక్టోపస్, తీవ్రవాదుల కోసం పనిచేస్తున్న గ్రేహౌండ్స్‌లో పనిచేస్తున్న నైపుణ్యం ఉన్న వారిని కూడా ఈగిల్‌లోకి తీసుకోవాలని నిర్ణయించినట్లు సమాచారం. ఈ మేరకు పూర్తిస్థాయి మార్గదర్శకాలు సాధ్యమైనంత త్వరలో రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయనుంది.

అబ్కారీ నిర్లక్ష్యం వల్లనే : చాలా సంవత్సరాలుగా క్షేత్ర స్థాయిలో అబ్కారీ శాఖ నిర్లక్ష్యం వల్లనే గంజాయి తోటల పెంపకం, అక్రమ రవాణా పెరిగిపోయిందన్న ఆరోపణలు వస్తున్న సంగతి తెలిసిందే. గంజాయి సమాచారం లభిస్తున్నా క్షేత్ర స్థాయిలోకి చొచ్చుకు వెళ్లే పరిస్థితి ఎక్సయిజ్‌శాఖకు లేకపోవడం వల్లనే ఈ పరిస్థితి నెలకొందని చెబుతున్నారు.

పత్తి కొనుగోలులో గోల్‌మాల్

- రైతుల వద్ద నుంచి క్వింటాకు 10 శాతం దిగ్గోత
- తేమ శాతం సడలించినా తొలగని ఇబ్బందులు
- మొక్కుబడిగా సిసిఐ కొనుగోలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రాష్ట్రంలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అనేక సమస్యలు ఎదురవుతున్నాయి. తేమ శాతం 12 నుంచి 15 శాతం వరకు అనుమతిస్తామని సిసిఐ అధికారులు ప్రకటించినా ఆచరణలో మాత్రం తేమ శాతాన్ని సాకుగా చూపి కొనుగోలులో రైతుల నుంచి క్వింటాలుకు గరిష్టంగా 10 కేజీల వరకు బయ్యర్లు తీసుకుంటున్నట్టు తెలిసింది. దీంతో కొనుగోలు కేంద్రం వరకు వచ్చిన రైతులు సిసిఐ అధికారుల ఆంక్షలకు తలొగ్గక తప్పడం లేదు. రాష్ట్ర వ్యాప్తంగా 2024-25 ఆర్థిక సంవత్సరంలో 65 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని సిసిఐ నిర్ణయించింది. అయితే ఇప్పటి వరకు 49 కేంద్రాలు ప్రారంభం అయ్యాయి. వీటిల్లో 41 జిన్నింగ్ మిల్లుల వద్ద కొనుగోలు ప్రారంభం అయింది. ఇంకా ఎనిమిది ప్రాంతాల్లో కొనుగోలు ప్రారంభం కాలేదు. మొత్తంగా 65 కేంద్రాలకు గాను 41 మాత్రమే పనిచేస్తున్నాయి. అలాగే వ్యవసాయ మార్కెట్ కమిటీల పరిధిలో గుంటూరు, పల్నాడు, ఎన్‌టిఆర్, ప్రకాశం, ఏలూరు జిల్లాల్లో మొత్తం ఎనిమిది కేంద్రాలకు గాను నాలుగు మాత్రమే ప్రారంభమయ్యాయి. అనంతపురంలో రెండు, కడప, విజయనగరం జిల్లాల్లో ఒక్కొక్కటి చొప్పున నాలుగు కేంద్రాలు ప్రారంభించాల్సి ఉన్నా అనంతపురంలో ఒకటి, కడపలో ఒకటి మాత్రమే ప్రారంభించారు.

గ్రామాల్లోనే దళారులకు పత్తిని విక్రయిస్తున్న కౌలు రైతులు

రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం సాయంత్రం వరకు కేవలం 7172 మంది రైతుల నుంచి 2,37,144 క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేసినట్టు సిసిఐ అధికార వర్గాలు తెలిపాయి. పత్తి క్వింటాలుకు రూ.7521 మద్దతు ధరను ప్రభుత్వం ప్రకటించినా ఈ ధర రావాలంటే రైతులు క్వింటాకు ఎనిమిది నుంచి పది కిలోలు వదులుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. బహిరంగ మార్కెట్‌లో ప్రస్తుతం రూ.6,000 వేల నుంచి రూ.6500కు కొనుగోలు చేస్తున్నారు. సిసిఐ ఆంక్షలను సాకుగా చూపి దళారులు పెద్ద ఎత్తున రంగ ప్రవేశం చేశారు. ప్రధానంగా తేమ శాతం 12 శాతం మించకూడదని సిసిఐ నిబంధన విధించింది. అయితే ప్రస్తుతం 18 నుంచి 20 శాతం వరకు తేమ ఉన్నట్టు అధికారులు చెబుతున్నారు. ఈనేపథ్యంలో తేమ శాతం ఆంక్షలు సడలించాలని సిసిఐ ఉన్నతాధికారుల దృష్టికి కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తీసుకువెళ్లారు. దీంతో తేమ శాతం 15 శాతం వరకు ఉన్నా కొంటామని సిసిఐ ప్రకటించింది. అయినా 18 నుంచి 20 శాతం వరకు ఉందని సాకు చూపి క్వింటాకు 10 కిలోలు తగ్గించి బయ్యర్లు, సిసిఐ అధికారులు నమోదు చేస్తున్నారు. కనీస మద్ధతు ధర రూ.7521 రావాలంటే సిసిఐ అధికారుల ఆంక్షలకు తలొగ్గాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇ-క్రాప్ చేసిన వారే కొనుగోలు కేంద్రానికి రావాలనే నిబంధన వల్ల చాలా మంది కౌలు రైతులు నేరుగా సిసిఐ కేంద్రాలకు రాలేక ఇంటి వద్దకు అమ్ముకుంటున్నారు. తేమ శాతం తగ్గించి తీసుకువెళ్లేందుకు రైతులు పత్తిని ఆరబెట్టుకుని ఇళ్లలో నిల్వ చేసుకోవడం ఇబ్బందిగా మారింది. ఆరబెట్టుకోవడానికి, నిల్వ చేసుకోవడానికి స్థలం లేక పొలం నుంచి ఇంటికి తీసుకువచ్చిన వెంటనే అమ్ముకోవాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి.

రెసిడెన్షియల్ తరగతులొద్దు

- శ్రీనివాసరావు మృతిపై ఉపాధ్యాయ సంఘాల ఆగ్రహం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

విజయనగరం జిల్లాలో లీడర్‌షిప్ శిక్షణలో ఉపాధ్యాయుడు ఎస్ శ్రీనివాసరావు మృతిపై ఉపాధ్యాయ సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. రెసిడెన్షియల్ శిక్షణా తరగతులు నిర్వహించొద్దన్నా నిర్వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశాయి. రెసిడెన్షియల్ శిక్షణ తరగతులను రద్దు చేయాలని యుటిఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్ వెంకటేశ్వర్లు, కెఎస్ఎస్ ప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. సాల్ట్ కార్యక్రమంలో భాగంగా శిక్షణ పేరుతో ఉపాధ్యాయులపై ఒత్తిడి తీసుకురావడం సరికాదని పేర్కొన్నారు. ప్రభుత్వం ఉపాధ్యాయులందరికీ అందుబాటులో మండల లేదా డివిజన్ కేంద్రాల్లో శిక్షణా తరగతులు నిర్వహించాలని, లేదంటే శిక్షణా తరగతులనే రద్దు చేయాలని ఎపిటిఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి హృదయరాజు, ఎస్ చిరంజీవి డిమాండ్ చేశారు. సాల్ట్ పథకం కింద నిర్వహిస్తున్న రెసిడెన్షియల్ శిక్షణల్లో ఉపాధ్యాయులు మానసికంగా తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె నరహరి, ఎన్‌వి రమణ తెలిపారు. విద్యాశాఖ మంత్రి, అధికారులు తక్షణమే స్పందించి తరగతులను రద్దు చేయాలని ఎపి ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎజిఎస్ గణపతిరావు, కె ప్రకాష్‌రావు డిమాండ్ చేశారు. తరగతులను రద్దు చేయాలని షెడ్యూల్డ్ ట్రైబ్స్ టీచర్స్ ఫెడరేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి సుధాకర్, కె కుమార్, ఎస్‌టిఎఫ్ అధ్యక్షులు ఎస్ రామాంజనేయులు, ఫూలే టీచర్స్ ఫెడరేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అన్నం శ్రీనివాసులు, వాసిలి సురేష్, ఎపిటిఎఫ్ అమరావతి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సివి ప్రసాద్, రాధాకృష్ణ వేర్వేరు ప్రకటనల్లో డిమాండ్ చేశారు.

కార్మిక సంక్షేమం, ఫార్మా ప్రమాదాలపై సమీక్ష

- ముఖ్యమంత్రికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు లేఖ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

కార్మిక సంక్షేమం, ఫార్మా కంపెనీల్లో ప్రమాదాలపై దృష్టి పెట్టి తక్షణం సమీక్ష నిర్వహించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ తరపున కార్యదర్శి వి శ్రీనివాసరావు.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు లేఖ రాశారు. ఈ లేఖను గురువారం మీడియాకు విడుదల చేశారు. రాష్ట్రంలో ప్రతిరోజూ ఎక్కడో ఒకచోట ఏదోఒక ఫ్యాక్టరీలో ప్రమాదం జరుగుతోందన్నారు. ప్రత్యేకంగా అనకాపల్లి జిల్లా పరవాడ ఫార్మా, అచ్యుతాపురం ఎస్ఇజెడ్ పరిశ్రమల్లో ఈ ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. పరవాడలో ఠాగూర్ ఫార్మా కంపెనీలో (యూనిట్-3)లో 27వ తేదీన జరిగిన ప్రమాదంలో ఇద్దరు చనిపోయారని, 26 మంది అస్వస్తతకు గురయ్యారని తెలిపారు. ఠాగూర్ యాజమాన్యం ఈ ప్రమాదం పట్ల తీవ్ర నిర్లక్ష్యం వహించిందని, సకాలంలో వైద్యం అందినట్లయితే ఇంత తీవ్రత ఉండేది కాదని పేర్కొన్నారు. కనీసం ప్రమాదం జరిగిన విషయాన్ని ప్రభుత్వ యంత్రాంగానికి తెలియకుండా రహస్యంగా ఉంచిందని, గత ఐదారు మాసాల్లోనే దాదాపు 18 పారిశ్రామిక ప్రమాదాలు జరిగాయని తెలిపారు. సానుభూతి ప్రకటించి ఎంతో కొంత సహాయం ప్రకటించి చేతులు దులుపుకుంటోందని, ఇదిన్యాయ సమ్మతం కాదని తెలిపారు. ఫార్మా కంపెనీల్లో సోషల్ ఆడిట్ తక్షణమే నిర్వహించి, ఒక్క ఫార్మా కంపెనీలో కూడా ప్రమాదం జరగకుండా నివారించాలని కోరారు. కార్మిక చట్టాలను అమలు చేయకుండా యాజమాన్యం వాటిని తుంగలో తొక్కుతున్నా కార్మిక శాఖ పట్టించుకోవడం లేదని తెలిపారు. యాజమాన్యం ప్రయోజనాలకు అనుగుణంగా కార్మికశాఖ వ్యవహరిస్తోందని పేర్కొన్నారు. అదే సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వల్ల కార్మిక సంక్షేమం బలవుతోందని, కార్మిక సంక్షేమం విషయంలో గత ప్రభుత్వం వలే ఈ ప్రభుత్వం కూడా తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని చెప్పడానికి విచారిస్తున్నట్లు తెలిపారు. ప్రతిరోజూ ఏదో ఒక శాఖను సమీక్షిస్తున్నా ఇంతవరకు కార్మిక శాఖపై సమీక్షించ`కపోవడం విచారకరమన్నారు. ప్రమాదాలకు కారణమైన యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని సిపిఎం రాష్ట్ర కమిటీ తరపున విజ్ఞప్తి చేశారు.

ఎన్‌టిపిసిలోకి అదానీ ప్రవేశం ప్రమాదకరం

- రాజకీయ పార్టీల నేతలు, పలువురు ప్రముఖులు
- 'ఎన్‌టిపిసిలోకి అడ్డగోలుగా అదానీ' కథనంపై ఉమ్మడి విశాఖలో సర్వత్రా చర్చ

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో, అనకాపల్లి విలేకరి

'ఎన్‌టిపిసిలోకి అడ్డగోలుగా అదానీ' శీర్షికతో గురువారం ప్రజాశక్తిలో ప్రచురితమైన పరిశోధనాత్మక కథనంపై ఉమ్మడి విశాఖ జిల్లాలో తీవ్ర చర్చ జరుగుతోంది. పరవాడ ఎన్‌టిపిసి, చుట్టుపక్కల పరిసరాల్లో ఎక్కడ చూసినా అదానీ వ్యవహారంపైనే మాట్లాడుకోవడం కనిపించింది. కేంద్ర ఇంధన శాఖ మాజీ కార్యదర్శి ఇఎఎస్.శర్మ సహా సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్ నాయకులు, ఉత్తరాంధ్ర చర్చా వేదిక నాయకులు ఈ అంశంపై స్పందించారు. ఎన్‌టిపిసిలోకి అదానీ ప్రవేశం ప్రమాదకరమని వారంతా పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను అదానీ ప్రదేశ్‌గా మార్చేస్తారా ? అని మండిపడ్డారు.

విస్మయపరిచింది



ఎన్‌టిపిసికి బొగ్గు సరఫరా కాంట్రాక్ట్ అదానీ గ్రూపునకే ఇస్తారన్న విషయం జిల్లా వాసులను విస్మయపరిచింది. ఇప్పటికే కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ శక్తులైన అదానీ, అంబానీలకు ప్రభుత్వ రంగ సంస్థలను ధారాదత్తం చేస్తోంది. కేంద్రప్రభుత్వం ఇప్పటికైనా తన పోకడలను మార్చుకోవాలి. పాలకులు అదానీ సంస్థల ఏజెంట్లుగా వ్యవహరించడం సమంజసం కాదు.

- మీసాల సుబ్బన్న, కాంగ్రెస్ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు

దేశంలో వనరులన్నింటినీ అదానీ పరం చేస్తున్న ఎన్‌డిఎ

దేశంలోని వనరులన్నింటినీ ఒక్కొక్కటిగా కార్పొరేట్ అదానీ పరం చేయడానికి ఎన్‌డిఎ కూటమి ప్రయత్నిస్తోంది. ఎన్‌టిపిసికి ఒడిశా బొగ్గు గనుల నుంచి తాల్చేరు పోర్టు ద్వారా షిప్పులలోగానీ, రైలు రవాణాలోగానీ ప్రతిరోజూ పరవాడలోని థర్మల్ ప్లాంట్‌కు వస్తుంది. గతం నుంచీ చిన్న చిన్న కాంట్రాక్టర్లు బొగ్గును విశాఖ, గంగవరం పోర్టుల నుంచి పవర్ స్టేషన్‌కు రవాణా చేసేవారు. ఎన్‌డిఎ ప్రభుత్వం 2024లో అధికారంలోకి వచ్చిన తర్వాత దేశం అదానీమయం అవ్వడం చూస్తున్నాం. ఇప్పటికే గంగవరం పోర్టు అదానీ పరమైంది. ప్రభుత్వ రంగ బొగ్గు కంపెనీల నుంచి వచ్చే బొగ్గు బదులు విదేశీ గనుల నుంచి అత్యధిక ధరలకు బొగ్గును కొనాలని కేంద్రం ఆదేశించడంతో ఎన్‌టిపిసి వంటి ప్లాంట్‌లు అదానీ యాజమాన్యంలో ఉన్న విదేశీ బొగ్గు గనుల నుంచి కొనే దైన్య పరిస్థితి ఏర్పడింది. చిన్న కాంట్రాక్టర్లను కూడా వదలకుండా వారి కాంట్రాక్టులను కూడా అదానీ లాగేసుకోవడం బాధాకరం.

- ఇఎఎస్.శర్మ, కేంద్ర ఇంధన శాఖ మాజీ కార్యదర్శి

సిఎం, డిప్యూటీ సిఎం స్పందించాలి

ఎన్‌టిపిసిలోకి అదానీ అడ్డగోలుగా ప్రవేశించడంపై సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ స్పందించాలి. ఎన్‌టిపిసి యాజమాన్యం కూడా అధికార పార్టీ నాయకుల ఒత్తిడికి లొంగకుండా పాత కాంట్రాక్టర్‌ను కొనసాగించాలి. తాజా వ్యవహారంపై జిల్లా కలెక్టర్ స్పందించి యాజమాన్యానికి, కాంట్రాక్టర్‌కు రక్షణ కల్పించాలి.

- బుద్ధ రాజేష్, ఉత్తరాంధ్ర చర్చా వేదిక నాయకులు.

అదానీ రాకతో నష్టం

అదానీ రాకతో చిన్నాచితకా కాంట్రాక్టర్లతో పాటు విశాఖ పోర్టుకు కూడా ప్రమాదం. ఆంధ్రప్రదేశ్ క్రమేపీ అదానీ గుప్పెట్లోకి పోతోంది. పార్లమెంటు పరిధిలో ఇటువంటి నాయకులపై సమగ్ర విచారణ జరిపించి నిజానిజాలు బయటపెట్టాలి. అదానీ బారి నుంచి రాష్ట్రాన్ని కాపాడే బాధ్యతను టిడిపి కూటమి ప్రభుత్వం తీసుకోవాలి.

- వైఎన్.భద్రం, సిపిఐ అనకాపల్లి జిల్లా నాయకులు

అడ్డగోలు కేటాయింపులు

ఆంధ్రప్రదేశ్‌ని అదానీ రాష్ట్రంగా మార్చే ప్రయత్నంలో భాగంగా అడ్డగోలు కేటాయింపులు చేస్తున్నారు. అందులో భాగంగా కీలకమైన ఎన్‌టిపిసికి బొగ్గు సరఫరా చేస్తున్న కాంట్రాక్టర్లపై ఒత్తిడి తీసుకొచ్చి అదానీకి దొంగ చాటున కాంట్రాక్టు అప్పచెప్పే ప్రయత్నం చేస్తున్నారు. ఇది కేంద్ర బిజెపి, ఎపిలోని కూటమి ప్రభత్వం, అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సిఎం.రమేష్ ఆశీస్సులతో జరుగుతోంది. దీనివల్ల ఎన్‌టిపిసి మనుగడకే ప్రమాదం.

కె.లోకనాథం, సిపిఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శి

పూలే సేవలు మరువలేం

- సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

సమాజంలో కుల వ్యవస్థ నిర్మూలన, విద్యాభ్యాసంలో మహిళలను ప్రోత్సహించడం, వంటి పలు సామాజిక అంశాల్లో మహాత్మ జ్యోతి బా పూలే అందించిన సేవలు మరువలేనివని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ పేర్కొన్నారు. జ్యోతి బా పూలే వర్ధంతి సందర్భంగా రాష్ట్ర సచివాలయంలో గురువారం జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలన, మహిళలు, అణగారిన వర్గాలకు విద్యను అందించడంలో పూలే విశేషమైన కృషి చేశారన్నారు. 1873లో సత్యశోధక్ సమాజ్‌ను స్థాపించారన్నారు. పూలేకు నివాళులర్పించిన వారిలో సిఎం ముఖ్య కార్యదర్శి ఎం.రవిచంద్ర, కార్యదర్శులు ఎవి రాజమౌళి, ప్రద్యుమ్న, సమాచార పౌరసంబంధాల శాఖ కార్యదర్శి ఎస్.సురేష్ కుమార్ తదితరులు ఉన్నారు.

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి : చీఫ్ విప్ జివి ఆంజనేయులు

బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతో కృషి చేసి ఆయా వర్గాలకు జ్యోతిరావు పూలే ఆశాజ్యోతిగా పేరుగాంచారని ప్రభుత్వ చీఫ్ విప్ జివి ఆంజనేయులు అన్నారు. మంగళగిరిలోని టిడిపి ప్రధాన కార్యాలయంలో గురువారం జరిగిన పూలే వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. కుల వ్యవస్థను, జాతి వివక్షను, స్త్రీ అణచివేతను వ్యతిరేకించారని, సమాజంలో సమానత్వం కోసం పూలే కృషి చేశారని అన్నారు. సమాజ శ్రేయస్సుకే తన జీవితాన్ని అంకితం చేశారని చెప్పారు. పూలేకు నివాళులర్పించిన వారిలో ఎమ్మెల్సీ పి.అశోక్‌బాబు, టిడిపి నాయకులు జంగా కృష్ణమూర్తి, గౌడ కార్పొరేషన్ ఛైర్మన్ గురుమూర్తి, పద్మశాలి కార్పొరేషన్ ఛైర్మన్ అబద్దయ్య, టిడిపి నాయకులు రఘురామరాజు, కోటేశ్వరరావు, హసన్ బాషా, పీరయ్య, బాపనయ్య తదితరులు పాల్గొన్నారు.

పూలే ఆశయాలను ఆచరణలో పెట్టిన జగన్ : రమేష్‌యాదవ్

బడుగు బలహీన వర్గాల కోసం అహర్నిశలు పని చేసిన జ్యోతిరావు పూలే ఆశయాల సాధనకు జగన్ కృషి చేశారని ఎమ్మెల్సీ ఆర్.రమేష్ యాదవ్ అన్నారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని పూలేకు నివాళులర్పించారు. బిసిలకు నిజమైన న్యాయం జరిగింది జగన్ పాలనలోనేని చెప్పారు. నివాళర్పించిన వారిలో మాజీ మంత్రి జోగి రమేష్, ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి, లిడ్ క్యాప్ మాజీ ఛైర్మన్ రాజశేఖర్, పార్టీ నాయకులు నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

కె శ్రీనివాస్, తెలకపల్లి రవికి సిపిఎం అభినందనలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

యోగి వేమన విశ్వవిద్యాలయం ద్వారా గజ్జల మల్లారెడ్డి జీవిత సాఫల్య పురస్కారానికి ఎంపికైన జర్నలిస్టులు కె.శ్రీనివాస్, తెలకపల్లి రవికి సిపిఎం రాష్ట్ర కమిటీ తరపున వి.శ్రీనివాసరావు అభినందనలు తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రజాస్వామ్య, లౌకికవాద పరిరక్షణలో పాత్రికేయులు మరింత ముఖ్యమైన పాత్ర నిర్వహించాలని కోరారు.

పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న రమాదేవి, ప్రభావతి తదితరులు

పూలే ఆశయ సాధనకు కృషి

- గంజాయి పేరుతో సంక్షేమ పథకాలకు కోతా?
- ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి రమాదేవి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

సమాజంలో అట్టడుగు శ్రమ జీవుల హక్కుల కోసం పోరాడిన జ్యోతి బా పూలే ఆశయ సాధన కోసం పోరాడటం అంటే ఆలోచనలను అర్థం చేసుకుని ఆచరించడమని, ఐద్వా ఆ దిశగా కృషి చేయడంతో ఆయనకు ఘన నివాళి అర్పిస్తుందని ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి రమాదేవి తెలిపారు. వడ్డేశ్వరంలోని ఐద్వా కార్యాలయంలో రాష్ట్ర కమిటీ సమావేశం సందర్భంగా పూలే వర్ధంతి సభను నిర్వహించారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ... పేదలపై, శ్రమజీవులపై భారాలు వేయడంలో ఒక ప్రభుత్వంతో మరో ప్రభుత్వం పోటీ పడుతున్నాయన్నారు. గంజాయిని వంద రోజుల్లో నిర్మూలిస్తామని చెప్పిన మాటలు ప్రగల్భాలుగానే మిగిలాయని, ఇప్పుడు సంక్షేమ పథకాలతో లింకు పెట్టి పేదలకు పథకాలు అందకుండా ఎసరు పెడుతున్నారని చెప్పారు. కొన్ని కుటుంబాల్లో బిడ్డలు, భర్త గంజాయి లేక మద్యానికి బానిసలైతే తల్లులు నిస్సహాయంగా రోదిస్తున్నారని తెలిపారు. గంజాయి వ్యాపారం చేసే వారని, వారికి అండగా ఉన్న రాజకీయ నాయకులను పట్టుకోలేని ప్రభుత్వం గంజాయి దొరికితే సంక్షేమ పథకాలు రద్దు చేస్తామనడం విడ్డూరంగా ఉందన్నారు. డిసెంబరు 10 వరకూ వెర్రితలలు వేస్తున్న విష సంస్కృతిని నిరసిస్తూ విస్తృత ప్రచారం చేయాలని మహిళలకు రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చిందని చెప్పారు. విద్యుత్ ట్రూ అప్ ఛార్జీల పేరిట ప్రజలపై భారం వేయడం తగదని, ఈ విషయంలో జరిగిన అవినీతిపై విచారించి ముడుపులు అందుకున్నవారి నుంచి ప్రభుత్వం ఆ మొత్తాన్ని వసూలు చేయాలని, అక్రమ విద్యుత్ కొనుగోలు ఒప్పందాలను రద్దు చేసి ప్రజలపై భారాలు లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. కందిపప్పు, నూనె, చౌక దుకాణాల ద్వారా సరఫరా చేస్తానన్న రాష్ట్ర ప్రభుత్వం వాగ్దానాన్ని ఇంతవరకూ అమలు చేయకపోవడాన్ని ప్రశ్నించారు. ఉచిత సిలిండర్ పథకాన్ని నగదు బదిలీ విధానంలో కాకుండా నేరుగా ఉచితంగా అందించాలని కోరారు. రూ.10 లక్షల వరకూ డ్వాక్రా రుణాలకు జీరో వడ్డీని అమలు చేయాలన్నారు. అధిక ధరలపై సంతకాలు సేకరించి ప్రధాన మంత్రికి కూడా పంపాలని రాష్ట్ర కమిటీ నిర్ణయించిందని చెప్పారు. ఈ సమావేశానికి ప్రభావతి అధ్యక్షత వహిం చగా, సత్యవతి, శ్రీనివాస కుమారి, పూర్ణ, రమణి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

పీఆర్‌సి, గ్రాట్యూటీ బకాయిల చెల్లింపునకు చర్యలు

- పిటిడి కమిషనర్‌ను కోరిన ఎస్‌డబ్ల్యూఎఫ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఆర్‌టిసి ఉద్యోగులకు పిఆర్‌సి, గ్రాట్యూటీలోని బకాయిలను చెల్లించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎస్‌డబ్ల్యూఎఫ్) కోరింది. ఈ మేరకు ఫెడరేషన్ అధ్యక్షులు ఎస్‌కె జిలాని బాషా, ప్రచార కార్యదర్శి టిపిఆర్ దొర పిటిడి కమిషనర్‌కు వినతిపత్రాన్ని గురువారం అందజేశారు. ఆర్‌టిసి ఉద్యోగుల్లో ఎంప్లాయి పెన్షన్ స్కీంను ఎంపిక చేసుకున్న వారికి 2020, జనవరి 1 నుంచి ఆర్‌టిసి గ్రాట్యూటీ ఫార్ములా ప్రకారం గ్రాట్యూటీ చెల్లింపులు జరగాలని, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్‌లో 300 ఎర్నెడ్ లీవులు లేనివారికి అకౌంట్‌లోని అర్ధవేతనపు సెలవులు లెక్కించి ఇవ్వాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నట్లు చెప్పారు. ఇప్పటికీ అనేక డిపోల్లో గ్రాట్యూటీ చెల్లింపుల్లో రూ.16 లక్షలు సీలింగ్‌తో చెల్లింపులు జరిగాయని, కొందరికి రూ.12 లక్షలు మాత్రమే చెల్లించారని చెప్పారు. తమకు రావాల్సిన బకాయిలు చెల్లించాలని ఏలూరు, కొవ్వూరు, తాడేపల్లిగూడెం, నరసాపురం వంటి డిపోల్లో ఉద్యోగులు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. ఈ దరఖాస్తులను ఇప్పటికీ పరిష్కరించలేదన్నారు. అర్హులైన వారికి పిఆర్‌సి 2022, గ్రాట్యూటీ వేతన బకాయిల చెల్లింపులు జరిగేలా ఉత్తర్వులివ్వాలని కమిషనర్‌ను కోరారు.

ఒక ఘటనపై వేర్వేరు ఎఫ్ఐఆర్‌లు చెల్లవు : ఆర్‌జివి

ప్రజాశక్తి-అమరావతి

సోషల్ మీడియా పోస్టులపై పలు ఎఫ్ఐఆర్‌లను నమోదు చేయడాన్ని సినీ దర్శకుడు రాంగోపాల్ వర్మ సవాల్ చేసిన కేసులో పోలీసులకు హైకోర్టు నోటీసులు జారీచేసింది. కౌంటర్ వేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను డిసెంబరు 2కు వాయిదా వేస్తున్నట్లు జస్టిస్ బొప్పన వరాహ లక్ష్మీనరసింహ చక్రవర్తి గురువారం ప్రకటించారు. . ప్రకాశంజిల్లా, మద్దిపాడు పోలీసులు నమోదు చేసిన కేసును ప్రధాన కేసుగా తీసుకుని మిగిలిన వాటిని మూసేయాలని పిటిషనర్ న్యాయవాది కోరారు.

ఆమె స్టేట్‌మెంట్ రికార్డు

కాంట్రాక్టు ఇప్పిస్తానంటూ మాజీ మంత్రి మేరుగ నాగార్జున, మరొకరు తనపై అత్యాచారం చేశారంటూ విజయవాడకు చెందిన ఒక మహిళ ఫిర్యాదు చేయడంతో తాడేపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. తాను చేసిన ఫిర్యాదు వాస్తవం కాదని కోర్టుకు వచ్చి ఆమె నేరుగా చెప్పారు. దీంతో, ఫిర్యాదుదారు అఫిడవిట్ దాఖలుకు అనుగుణంగా ఆమె స్టేట్‌మెంట్ రికార్డు చేయాలని మేజిస్ట్రేట్ ముందు పిటిషన్ వేసినట్లు హైకోర్టుకు పోలీసులు తెలిపారు. ఆమె స్టేట్‌మెంట్ రికార్డు చేశాక కేసు విషయంలోఏం చేయాలో నిర్ణయిస్తామని అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సాయి రోహిత్.. హైకోర్టుకు నివేదించారు. ఇందుకు అనుమతించిన హైకోర్టు విచారణను డిసెంబర్ 11కు వాయిదా వేసింది.

ఆ మెడికల్ సీట్ల భర్తీకి కీలక ఆదేశాలు

ఎంబిబిఎస్ స్పెషల్ స్ట్రే వేకెన్సీ సీట్ల భర్తీ నిమిత్తం హైకోర్టు కీలక ఉత్తర్వులిచ్చింది. అమలాపురంలోని కోనసీమ మెడికల్ కాలేజీ, కర్నూలులోని ప్రభుత్వ మెడికల్ కాలేజీతోపాటు ఆ జిల్లాలోని విశ్వభారతి కాలేజీల్లో కన్వీనర్ కోటా కింద పెరిగిన 76 సీట్లను స్పెషల్ స్ట్రే వేకెన్సీ రౌండ్ కింద కౌన్సిలింగ్ నిర్వహించాలంది. ఈ మేరకు ఎన్‌టిఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయానికి ఆదేశించింది. కన్వీనర్, యాజమాన్య, ఎన్ఆర్ఐ కోటా కింద ఏ కాలేజీల్లో కూడా సీట్లు కేటాయించని అభ్యర్థులందరి నుంచి ఆప్షన్లు తీసుకుని స్పెషల్ స్ట్రే వేకెన్సీ కౌన్సెలింగ్ 76 సీట్లకు నిర్వహించాలని ఆదేశించింది. వీటిని పొందిన కారణంగా ఖాళీ అయ్యే బిడిఎస్ కోర్సు సీట్లను భర్తీ చేసేందుకు కన్వీనర్ కోటా కింద తిరిగి స్పెషల్ స్ట్రే వేకెన్సీ రౌండ్ కౌన్సెలింగ్ నిర్వహించాలంది. ప్రతిభ ఆధారంగానే సీట్ల భర్తీ చేయాలంది. ఎంబిబిఎస్ తరువాత బిడిఎస్ సీట్లకు కౌన్సెలింగ్ నిర్వహించాలని చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, జస్టిస్ రావు రఘునందన్‌రావుతో కూడిన ధర్మాసనం ఆదేశించింది. పెరిగిన 76 సీట్ల భర్తీ కౌన్సెలింగ్‌లో పాల్గొనే అవకాశం లేకుండా ర్యాంకుల ఆధారంగా తమ తర్వాత ఉన్న అభ్యర్థులతో స్పెషల్ స్ట్రే వేకెన్సీ కౌన్సెలింగ్ చేయాలనే నిర్ణయాన్ని నలుగురు విద్యార్థులు సవాల్ చేసిన కేసులో హైకోర్టు పైవిధంగా ఉత్తర్వులు జారీ చేసింది.

విద్యాసాగర్ పిటిషన్

సినీనటి కాదంబరి జత్వానీ ఫిర్యాదు ఆధారంగా పెట్టిన కేసులో తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోరుతూ వ్యాపారవేత్త విద్యాసాగర్ వేసిన పిటిషన్‌లో కౌంటర్ వేయాలని సిఐడిని హైకోర్టు ఆదేశించింది. జత్వాని కూడా కౌంటర్ వేయాలంది. విచారణను డిసెంబరు 3కు వాయిదా వేస్తున్నట్లు జస్టిస్ విఆర్‌కె కృపాసాగర్ ప్రకటించారు.


రామ్మూర్తికి నివాళులర్పిస్తున్న చంద్రబాబు

రామ్మూర్తి నాయుడికి చంద్రబాబు నివాళి

- కర్మక్రియల్లో పాల్గొన్న కూటమి నేతలు

ప్రజాశక్తి - రామచంద్రాపురం (చంద్రగిరి)

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోదరుడు, మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తినాయుడు కర్మక్రియలు చిత్తూరు జిల్లా నారావారి పల్లెలో గురువారం జరిగాయి. ఈ కార్యక్రమంలో చంద్రబాబు, ఆయన సతీమణి నారా భువనేశ్వరి, మంత్రి నారా లోకేష్‌తోపాటు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. రామ్మూర్తి నాయుడు తనయుడు నారా రోహిత్ కర్మక్రియలు నిర్వహించారు. కర్మక్రియల్లో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పురందేశ్వరితోపాటు మంత్రుల కొల్లు రవీంద్ర, వి.అనిత, సవిత, బిసి జనార్ధన్, మండపల్లి రాంప్రసాద్‌రెడ్డి, అనగాని సత్యప్రసాద్, నిమ్మల రామానాయుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామరాజు, మాజీ మంత్రి దేవినేని ఉమా, పలువురు ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, టిడిపి కూటమి నేతలు పాల్గొని రామ్మూర్తి నాయుడికి నివాళి అర్పించారు.

పరువునష్టం దావా వేస్తాననడం హాస్యాస్పదం

- జగన్‌పై ఆనం వెంకటరమణారెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మాజీ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి పరువునష్టం దావా వేస్తాననడం హాస్యాస్పదమని టిడిపి నేత, ఆక్వా కల్చర్ డెవలప్‌మెంట్ అథారిటీ ఛైర్మన్ ఆనం వెంకటరమణారెడ్డి విమర్శించారు. పరువుంటే ఎఫ్‌బిఐపై కేసు వేయగలరా? అని గురువారం ఒక ప్రకటనలో ప్రశ్నించారు. జగన్ విద్యుత్ రంగాన్ని తన లంచాల దాహంతో ఐదేళ్లపాటు సర్వనాశనం చేశారన్నారు. సోలార్ విద్యుత్ ధరలు రోజురోజుకూ దిగజారిపోతుంటే తను మాత్రం యూనిట్ ధర రూ.2.49లకు ఒప్పందం ఎందుకు కుదుర్చుకున్నారని ప్రశ్నించారు. సెకీ ఇతర రాష్ట్రాలకు లేఖ రాయకుండా రాష్ట్ర ప్రభుత్వానికే ఎందుకు రాసిందో చెప్పగలవా? అని ప్రశ్నించారు. సెకీతో ఒప్పందం చేసుకుని ఉంటే ఎఫ్‌బిఐ తన పేరును ఛార్జిషీట్‌లో ఎందుకు దాఖలు చేశారని నిలదీశారు. పరువునష్టం దావా వేయడాన్ని తాము స్వాగతిస్తున్నామని, అలా అయితే తన నిజ స్వరూపమే బయటపడుతుందని పేర్కొన్నారు.

వైకల్యాన్ని అధిగమించి...

అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీల్లో వికలాంగ క్రీడాకారులు తమ ప్రతిభను చాటారు. ఎన్‌టిఆర్ జిల్లా వికలాంగుల వయోవృద్ధుల సంక్షేమశాఖ ఆధ్వర్యాన స్థానిక ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో గురువారం నిర్వహించిన క్రీడా పోటీల్లో పలువురు విద్యార్థినులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

-ఫొటో టివి రమణ

ఉక్కు కార్మికులపై యాజమాన్యం వేధింపులు

- 6 నెలలుగా జీతాలకు నోచుకోని కాంట్రాక్టు కార్మికులు
- 3 నెలలుగా అధికారులు, ఉద్యోగులదీ అదే పరిస్థితి
- 1385 రోజులుగా స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ పోరాటం
- కేంద్ర విధానంపై కూటమి పాలకుల మౌనం

ప్రజాశక్తి- గ్రేటర్ విశాఖ బ్యూరో

అర్ధాకలి బతుకులు, కాలే కడుపులతో విశాఖ ఉక్కు కార్మికులు తమ పోరాటాన్ని కొనసాగిస్తున్నారు. విశాఖ ఉక్కును వంద శాతం ప్రైవేటీకరణ చేస్తామంటూ ప్రధాని నరేంద్ర మోడీ ప్రకటన చేసినప్పటి నుంచి ఇప్పటికి 1386 రోజులుగా కార్మికులు ఉక్కు రక్షణకు అలుపెరగని పోరాటాన్ని చేస్తున్నారు. వారిపై కేంద్రం, స్టీల్ ప్లాంట్ యాజమాన్యం ఎన్ని కుట్రలకు దిగినా వెరవలేదు. గడిచిన ఆరు నెలలుగా కాంట్రాక్టు కార్మికులకు జీతాల చెల్లింపులను స్టీల్ యాజమాన్యం నిలిపివేసింది. 14 వేల మంది కాంట్రాక్టు కార్మికుల (కుటుంబాలతో కలిపితే సుమారు 50 వేల మంది)పై ఆర్థిక భారాన్ని కేంద్రం, స్టీల్ యాజమాన్యం మోపుతున్నాయి. ఎగ్జిక్యూటివ్స్ (అధికారులు), పర్మినెంట్ స్టీల్ ఉద్యోగులుగా ఉన్న 12,500 మందికి మూడు నెలలుగా యాజమాన్యం జీతాలు చెల్లించకుండా మొండిగా వ్యవహరిస్తోంది. అయినా, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వ పార్టీలు టిడిపి, జనసేనలకు ఏ మాత్రమూ పట్టడం లేదు. కేంద్రాన్ని అడిగే ధైర్యం లేక మౌనంగా ఉన్నారంటూ టిడిపిలోనూ దిగువ శ్రేణి నేతల్లో తాజాగా చర్చ జరుగుతోంది. గడిచిన కొన్నాళ్లుగా యాజమాన్యం ప్లాంట్‌లోని మూడు ఫర్నేస్‌ల్లో ఒకదాన్ని మూసివేయడం, కాంట్రాక్టు కార్మికులను నిలిపేసేందుకు వ్యూహం రచించడం, రెగ్యులర్ ఉద్యోగుల్లోనూ 2,500 మందిని నాగర్‌నార్ ప్లాంట్‌కు పంపాలన్న పన్నాగాలు పన్నడం, విఆర్ఎస్‌కు తలుపులు తెరవడం తెలిసిందే. వాటిలో కొన్ని కుట్రలను ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యాన కార్మిక వర్గం, విశాఖ ప్రజానీకం తిప్పికొట్టారు. కొద్ది నెలలుగా కార్మికుల పొట్టలపై కొట్టాలని యాజమాన్యం నిర్ణయించుకుంది. జీతాలివ్వకపోతే కడుపు మండి ఉద్యమాలు చేసే ఓపికలు తగ్గిపోయి ప్రైవేటీకరణకు అంతిమంగా అంగీకరిస్తారన్న కుట్రతో మోడీ సర్కారు ఇక్కడి యాజమాన్యానికి డైరెక్షన్ ఇచ్చి ఉండొచ్చన్నది ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఈ నేపథ్యంలోనే అనకాపల్లి జిల్లా నక్కపల్లిలో మిట్టల్ స్టీల్‌ప్లాంట్ స్థాపన వ్యవహారాన్ని కేంద్రం, అనకాపల్లి బిజెపి ఎంపి సిఎం.రమేష్ ఎగదోస్తూ ప్రజలను అటువైపు దారి మళ్లిస్తూ వైజాగ్ స్టీల్‌ను బలహీనపరిచే ఎత్తుగడ వేశారన్న చర్చ సాగుతోంది.

కార్మికుల్లేని ప్లాంట్ కోసమే కేంద్ర తాపత్రయం

విశాఖ స్టీల్ ప్లాంట్‌లో కార్మికుల్లేకుండా ఖాళీ చేయించాలన్న తాపత్రయం కేంద్రంలో కనిపిస్తోంది. ప్యాకేజీ పేరుతో కేంద్రం ఇచ్చిన నిధుల ఖర్చు చూస్తే ప్లాంట్ ప్రైవేటీకరణకు అనువైన రీతిలోనే జరిగిందన్నది అర్థమవుతోంది. నెలకు పర్మినెంట్, కాంట్రాక్టు కార్మికులకు కేవలం రూ.80 కోట్లు జీతాలకు ఇవ్వాల్సి ఉండగా, ఒక్కపైసా ఇవ్వడానికి కూడా కేంద్రం అంగీకరించలేదు. రూ.500 కోట్లు ఇచ్చానని చెబుతున్నప్పటికీ దానిలో జిఎస్‌టి కిందే రూ.233 కోట్లును ఉక్కు యాజమాన్యం చెల్లించేసింది. రూ.150 కోట్లు విద్యుత్ బకాయిలకు ఇచ్చేసింది. మరో దఫా రూ.1,140 కోట్లు కేంద్రం ఇచ్చినా, ఈ మొత్తాన్ని బ్యాంకు వడ్డీ చెల్లింపులకు వినియోగించేశారు. ఒక్క రూపాయి కూడా జీతాల కోసం వెచ్చించలేదు. రాష్ట్రంలోని టిడిపి ప్రభుత్వం రాష్ట్ర విద్యుత్ సంస్థకు సిఫారసు చేసి ఛార్జీలు కట్టకుండా ప్లాంట్‌కు ఉపశమనం కలిగించాలని కార్మికులు విజయవాడ ఇటీవల వెళ్లి చంద్రబాబుకు విజ్ఞప్తి చేసినా ఫలితం లేకపోయింది. విశాఖపట్నం ఎంపీ సీటు, గాజువాక ఎమ్మెల్యే సీటు టిడిపికి ఇస్తే స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను నిలుపుదల చేస్తామని, కేంద్రం మెడలు వంచుతామని చెప్పిన టిడిపి అధినేత చంద్రబాబునాయుడు 2024 ఎన్నికల్లో గెలుపు తర్వాత కన్నెత్తి చూడడం లేదు. తాజాగా ప్లాంట్‌లో నెలకొన్న పరిస్థితులపై సిఎం మౌనం దాల్చడాన్ని ఇక్కడి ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

మాజీ డిప్యూటీ సిఎం పిఎ నివాసాల్లో ఎసిబి సోదాలు

- 43 రకాల ఆస్తులు గుర్తింపు
- భారీగా బంగారం, వెండి స్వాధీనం

ప్రజాశక్తి- శ్రీకాకుళం ప్రతినిధి, కోటబొమ్మాళి

మాజీ డిప్యూటీ సిఎం ధర్మాన కృష్ణదాస్ పిఎ గొండు మురళి ఇళ్లు, కార్యాలయంలో ఎసిబి అధికారులు గురువారం సోదాలు నిర్వహించారు. శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి, జలుమూరు మండలం లింగనాయుడుపేట, బుడితి, శ్రీకాకుళం నగరంతో పాటు విశాఖపట్నం తదితర ప్రాంతాల్లో ఏకకాలంలో ఆరు చోట్ల సోదాలు చేపట్టారు.

పత్రాలను పరిశీలిస్తున్న ఎసిబి అధికారులు

ఈయన గతంలో బుడితి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ల్యాబ్ టెక్నిషియన్‌గా పనిచేశారు. ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నారన్న సమాచారంతో సోదాలు చేసినట్లు తెలిసింది. సోదాల్లో 43 రకాల స్థిర, చర ఆస్తులను గుర్తించినట్లు ఎసిబి అధికారులు వెల్లడించారు. 35 ఎకరాల భూమి, ఐదు ఇళ్లు, రెండు కార్లు గుర్తించారు. రాత్రి ఏడు గంటల సమయానికి 900 గ్రాముల బంగారం, సుమారు 15 కేజీల వెండి గుర్తించినట్లు ఎసిబి డిఎస్‌పి రమణమూర్తి చెప్పారు. వీటితో పాటు విలువైన డాక్యుమెంట్లు, మరికొన్ని రకాల ఆస్తి పత్రాలను గుర్తించామని చెప్పారు. ఇంకా పలుచోట్ల సోదాలు కొనసాగుతున్నాయని, బ్యాంకు పత్రాలు, బ్యాంకు లాకర్‌ల్లో దాచిపెట్టిన బంగారాన్ని ఇంకా స్వాధీనం చేసుకోవాల్సి ఉందని తెలిపారు.

'ఉపాధి' పథకం నుంచి భారీగా కార్మికుల తొలగింపు

న్యూఢిల్లీ : ఏడాదికి వంద రోజుల పని దినాలు పొందే చట్టబద్ధమైన హక్కును కల్పిస్తున్న ఉపాధి హామీ చట్టాన్ని, ఆ చట్టం కింద అమలవుతున్న ఉపాధి పథకాలను నిర్వీర్యం చేసేవిధంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కుయుక్తులను కొనసాగిస్తూనేవుంది. ఒక వైపు బడ్జెట్‌లో నిధులు తెగ్గోస్తూ మరోవైపు సాంకేతిక ఇబ్బందులు సృష్టిస్తూ వివిధ రూపాల్లో చట్టాన్ని నీరుగారుస్తోంది. ఈ క్రమంలోనే ఇటీవల కాలంలో పెద్ద సంఖ్యలో ఉపాధి జాబ్ కార్డులను తొలగించి లబ్దిదారుల సంఖ్యను తగ్గిస్తోంది. ఈ పథకం కింద ప్రతి గ్రామీణ కుటుంబానికీ ఓ జాబ్ కార్డు అందజేశారు. ఈ కార్డు లేని వారికి పథకం వర్తించదు. అయితే జాబ్ కార్డులోని సభ్యుల పేర్లను తొలగించడానికి చట్టంలో కొన్ని నిబంధనలు పొందుపరిచారు. వాటిని ఆసరాగా చేసుకొని 2021-22లో 1.49 కోట్ల మంది కార్మికుల పేర్లను కార్డుల నుండి తొలగించారు. 2022-23 నాటికి ఆ సంఖ్య 5.53 కోట్లకు పెరిగింది. అంటే ఏకంగా 247 శాతం పెరిగిందన్న మాట. గత నాలుగు సంవత్సరాల కాలంలో దేశవ్యాప్తంగా 10.43 కోట్ల మందిని ఈ పథకం నుండి దూరం చేశారు. 2022-23లో కార్మికులను అధిక సంఖ్యలో తొలగించడానికి ఓ కారణం ఉంది. ఉపాధి పథకానికి ఆధార్ ఆధారిత చెల్లింపుల విధానాన్ని (ఎబిపిఎస్) వర్తింపజేస్తూ కేంద్ర ప్రభుత్వం అనేక సర్క్యులర్లు జారీ చేసింది. ఆధార్ ఆధారిత చెల్లింపుల విధానం పనిచేయాలంటే ముందుగా ప్రతి కార్మికుడి ఆధార్ నెంబరును జాబ్ కార్డుతో అనుసంధానించాల్సి ఉంటుంది. అయితే సరైన వెరిఫికేషన్ చేయకుండా జాబ్ కార్డులను తొలగించడమే ఫీల్డ్ ఆఫీసర్లు పనిగా పెట్టుకున్నారని, ఎబిపిఎస్ సమ్మతి శాతాన్ని పెంచడమే వారి లక్ష్యమని ఎకనమిక్ అండ్ పొలిటికల్ వీక్లీలో ప్రచురితమైన ఓ పత్రం తెలిపింది. బీహార్‌లోని ఔరంగాబాద్ జిల్లా మదన్‌పూర్ బ్లాక్‌లో సుమారు 53 వేల కార్మికుల పేర్లను తొలగించారు. అలాగే పశ్చిమ బెంగాల్‌లోని బీర్‌భుమ్ జిల్లా మయురేశ్వర్-1 బ్లాక్‌లో 32 వేల పేర్లు గల్లంతయ్యాయి. పశ్చిమ బెంగాల్ తదితర రాష్ట్రాల్లోనూ ఎక్కువ సంఖ్యలో జాబ్ కార్డులు, లబ్దిదారులను తొలగించారు.

పెండింగ్ వేతనాల కోసం శానిటేషన్ కార్మికుల ఆందోళన

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న శానిటేషన్ వర్కర్లు (ఆయాలు) గురువారం ఆందోళనలు చేపట్టారు. తూర్పు గోదావరి జిల్లా ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల శానిటేషన్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జిల్లాలోని పలు ప్రభుత్వ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న శానిటేషన్ కార్మికులు జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయానికి ప్లకార్డులతో చేరుకున్నారు. అనంతరం సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి పవన్ ఆధ్వర్యంలో డిఇఒ వాసుదేవరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ కార్మికులకు నాలుగు నెలలుగా వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. దీంతో ఆర్థికపరమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నా రన్నారు ప్రతినెల 5వ తేదీలోపు వేతనాలు చెల్లించాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, శానిటేషన్ పరికరాలు గ్లౌజులు, మాస్కులు, శానిటేషన్, చీపుర్లు, ఫినాయిల్ వంటివి ప్రభుత్వమే సరఫరా చేయాలన్నారు. ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, ఇఎస్ఐ సౌకర్యం కల్పించాలని, ఏడాదికి రెండు జతల యూనిఫాం ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీనిపై డిఇఒ మాట్లాడుతూ బడ్జెట్ రాగానే బకాయి వేతనాలు చెల్లిస్తామన్నారు.

ధాన్యం సేకరణలో సమస్యలపై 2, 3 తేదీల్లో నిరసనలు

- ఎపి కౌలు రైతు సంఘం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని ప్రభుత్వం 48 గంటల్లోనే మిల్లులకు తరలించాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం డిమాండ్ చేసింది. ధాన్యం సేకరణలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై డిసెంబరు 2, 3 తేదీల్లో స్థానికంగా నిరసనలు తెలియజేయాలని పిలుపునిచ్చింది. ఈ అంశంపై సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం హరిబాబు, సహాయ కార్యదర్శి పి రంగారావుతో కలిసి విజయవాడలోని బాలోత్సవ భవన్‌లో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్ల తీరు అస్తవ్యస్తంగా ఉందన్నారు. తేమ శాతాన్ని బట్టి ధాన్యానికి ధరను ఆర్‌బికె వద్ద నిర్ణయిస్తామని ప్రభుత్వం చెబుతున్నా, అదీ అమలు జరగడం లేదన్నారు. రైతును మిల్లు వద్దకు పంపిస్తున్నారని, మిల్లర్ చెప్పిన ధరకే రైతులను ఒప్పించిన అనంతరమే ధాన్యం కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. ఈ క్రమంలో తేమ తక్కువగా ఉన్నా.. ఎక్కువగా ఉన్నట్లు మిల్లర్లు చెప్పి రైతులకు ధర తగ్గించి మోసం చేస్తున్నట్లు చెప్పారు. మిల్లుకు టార్గెట్‌ను బట్టి రోజుకు 2 నుంచి 6 లారీల ధాన్యాన్ని మాత్రమే తరలిస్తున్నారని, ఫలితంగా కల్లాల్లో ధాన్యం ఎక్కడిదక్కడే ఉన్నాయన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ధాన్యం సేకరణ వాట్సాప్ నెంబరుకు మెసేజ్ పెట్టినా ధాన్యం కొనుగోలుకు వారం రోజుల వరకూ వేచి ఉండాల్సిన పరిస్థితి ఉందన్నారు. కృష్ణా జిల్లా అవిరిపూడి గ్రామంలో ఒక రైతు వాట్సాప్‌కు ఈ నెల 20న మెసేజ్ పెడితే 26న ధాన్యం కాటా వేశారని, నేటికీ ఆ ధాన్యాన్ని తరలించలేదని తెలిపారు. తేమలో వ్యత్యాసాన్ని బట్టి ఆ ధాన్యానికి రూ.1,661 రావాల్సి ఉండగా, ఆర్‌బికెలో రూ.1,649గా నిర్ధారించారని, అనంతరం మిల్లర్లు రూ.1,550కే కొంటానంటు న్నారని రైతు తమ దృష్టికి తెచ్చారన్నారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎటువంటి ఫలితం లేదన్నారు. ప్రస్తుతం తుపాను ప్రభావం నెలకొనడంతో రైతులను వ్యాపారులు అడ్డగోలుగా దోచుకుంటున్నారని, క్వింటాకు రూ.200 నుంచి రూ.300 తక్కువకు ధాన్యం కొనుగోలు చేస్తున్నారని చెప్పారు. తేమ శాతాన్ని 25 వరకూ సడలించాలని, గ్రామాల నుంచి ధాన్యం తరలించే వాహనాల సంఖ్యకు పరిమితిని తొలగించాలని కోరారు. కేరళ, ఛత్తీస్‌గఢ్‌లో ఇస్తున్నట్లుగా క్వింటాకు కనీసం రూ.500 బోనస్ ప్రకటించాలన్నారు. అన్ని మిల్లులు డ్రైయర్ మిల్లులుగా మార్చడానికి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి గ్రామంలో రైతులు పంటలు ఆరబోట్టుకోవడానికి వీలుగా స్థలాలు సేకరించాలని, కౌలు రైతులకు, నిజమైన సాగుదారులకు సబ్సిడీపై టార్పాలిన్లు అందజేయాలని డిమాండ్ చేశారు.

ధాన్యం సేకరణ వాట్సాప్ నెంబరుకు వచ్చిన మెసేజ్‌ను చూపుతున్న హరిబాబు, చిత్రంలో రంగారావు

దళిత క్రిస్టియన్లను ఎస్‌సిలుగా గుర్తించాలి : కెవిపిఎస్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

దళిత క్రిస్టియన్లను ఎస్‌సిలుగా గుర్తిస్తూ చట్టం చేయాలని ప్రభుత్వాన్ని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) డిమాండ్ చేసింది. సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో ఇప్పటికైనా దళిత క్రిస్టియన్లను ఎస్‌సిలుగా గుర్తించాలని సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఒ నల్లప్ప, అండ్ర మాల్యాద్రి గురువారం ఒక ప్రకటనలో కోరారు.చట్టపరంగా ఇందుకు అవసరమైన ప్రక్రియను ప్రారంభించాలన్నారు. మతం మారినంత మాత్రాన కులవివక్ష పోలేదని, అంటరానితనం కొనసాగుతూనే ఉందని, కుల దురహంకార దాడులు, అత్యాచారాలు జరుగుతూనే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగంలో దళితులకు కల్పించిన మౌలిక హక్కులను మతంతో నిమిత్తం లేకుండా అందరికీ వర్తించేలా చట్టాన్ని సవరించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు.

తప్పుడు కేసులతో వేధింపులు తగవు : అంబటి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

సోషల్ మీడియాలో పోస్టింగ్‌ల పేరుతో వైసిపి కార్యకర్తలను వేధించడం తప్ప ప్రజలకు టిడిపి కూటమి ప్రభుత్వం చేసిందేమీ లేదని మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. గుంటూరులోని వైసిపి కార్యాలయంలో గురువారం మహాత్మ జ్యోతిరావుపూలే 134 వర్ధంతి సందర్భంగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేక ప్రజల దృష్టిని మరల్చేందుకు సోషల్ మీడియా కేసులను తెరపైకి తెచ్చారన్నారు. తప్పుడు కేసులు పెట్టి వేధించడం, కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న టిడిపి నాయకులకు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. జ్యోతిరావు పూలే స్ఫూర్తితో వైసిపి ప్రభుత్వం పేదలకు ప్రాథమిక విద్యను దగ్గర చేస్తే టిడిపి కూటమి ప్రభుత్వం అందుకు భిన్నంగా కార్పొరేట్ విద్యను ప్రోత్సహిస్తోందని తెలిపారు. తల్లికి వందనం పథకాన్ని అటకెక్కించారని విమర్శించారు. జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో నాణ్యమైన విద్యను అందించారని తెలిపారు.

గంగవరం పోర్టును స్టీల్‌ప్లాంట్‌కు అప్పగించాలి : సిపిఎం

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖపట్నం)

అదానీ గంగవరం పోర్టును వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌కు అప్పగించాలని సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు డిమాండ్ చేశారు. విశాఖ జగదాంబ సమీపంలోని పార్టీ కార్యాలయంలో ఆయన గురువారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ సోలార్ విద్యుత్ కొనుగోలు ఒప్పందంలో రూ.2029 కోట్లను గౌతం అదానీ గత ప్రభుత్వ పెద్దలకు ముడుపులు చెల్లించినట్లు అమెరికా న్యాయవ్యవస్థ బయటపెట్టిందని, ఇది అతిపెద్ద కుంభకోణమని తెలిపారు. వైజాగ్ స్టీల్‌ప్లాంట్ భూముల్లో ఏర్పడ్డ గంగవరం పోర్టును అదానీ ఎలా కైవశం చేసుకున్నారో వివరించారు. ప్రభుత్వ రంగ సంస్థ అయిన స్టీల్‌ప్లాంట్‌కు గంగవరం పోర్టు పక్కలో బల్లెంలా ఉందన్నారు. ప్లాంట్‌కు బొగ్గు సరఫరా చేయకుండా, ప్లాంట్‌ను నిర్వీర్యం చేయడానికి అదానీ కుట్రపన్నారని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా స్టీల్‌ప్లాంట్ రూ.3 వేల కోట్లు నష్టపోయిందని తెలిపారు. అదానీ ఎగుమతులు, దిగుమతుల ధరలు పెంచి ప్లాంట్‌ను నష్టాల పాల్జేశారన్నారు. గంగవరం పోర్టుకు చెందిన మూడు వేల ఎకరాల్లో వెయ్యి ఎకరాల భూమి స్టీల్‌ప్లాంట్‌కు చెందినదేనని గుర్తు చేశారు. గతంలో గంగవరం పోర్టులో రాష్ట్ర ప్రభుత్వం వాటా 10.4 శాతం ఉండగా.. గత ప్రభుత్వం ఆఘమేఘాల మీద అప్పటి గంగవరం పోర్టు ఛైర్మన్ డివిఎస్.రాజుపై ఒత్తిడి తెచ్చి అదానీకి గంగవరం పోర్టును అప్పగించిందని విమర్శించారు. 2019లో చంద్రబాబు ప్రభుత్వం విశాఖలోని కాపులుప్పాడలో రూ.3 వేల కోట్ల విలువ కలిగిన 130 ఎకరాల భూమిని అప్పనంగా డేటా సెంటర్ పేర అదానీకి కట్టబెట్టిందన్నారు. ఆ తరువాత అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం దాన్ని రద్దు చేసి, తిరిగి ఆ భూమిని అదానీ పరమే చేసిందన్నారు. ప్రస్తుత టిడిపి కూటమి ప్రభుత్వం వెంటనే ఆ భూమిని స్వాధీనం చేసుకోవాలని జగ్గునాయుడు డిమాండ్ చేశారు. తాజాగా అమెరికా న్యాయవ్యవస్థ బయటపెట్టిన మహాకుంభకోణంలో ముడుపులు చెల్లించిన అదానీని, పుచ్చుకున్న రాజకీయ పెద్దలను తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. సోలార్ విద్యుత్‌తో పాటు భీమిలి బీచ్ శాండ్ మైనింగ్, డేటా సెంటర్ భూములు, గిరిజన ప్రాంతంలో సోలార్ ప్రాజెక్టుకు కేటాయించిన భూములు, గంగవరం పోర్టు.. ఇలా అదానీ గ్రూపుతో చేసుకున్న ఒప్పందాలన్నింటినీ రద్దు చేయాలన్నారు. పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డాక్టర్ బి.గంగారావు మాట్లాడుతూ గంగవరం పోర్టు విలువ 2015 నాటికి రూ.16 వేల కోట్లు అయితే కేవలం రూ.6 వేల కోట్లుకు అదానీకి కట్టబెట్టారన్నారు. డివిఎస్.రాజుకు ఆనాడు బిఒటి పద్ధతిలో ఇస్తే, దానిని అమ్మడానికి అర్హత కూడా ఆయనకు లేకపోయినా జగన్‌మోహన్‌రెడ్డి బలవంతంగా ఇప్పించారని సిపిఎం ఆనాడే ఆరోపించిందని గుర్తు చేశారు. ఇది స్టీల్‌ప్లాంట్ కోసం నిర్మాణం చేసిన పోర్టుగనుక దానిని ప్లాంట్‌కే అప్పగించాలన్నారు. సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వి.కృష్ణారావు పాల్గొన్నారు.

విశాఖ ఉక్కును నిర్వీర్యం చేయడం తగదు : సిఐటియు

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

విశాఖ ఉక్కు కర్మాగారాన్ని కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కుట్రలు పన్ని నిర్వీర్యం చేయడం తగదని సిఐటియు సీనియర్ నాయకులు ఎన్ రామారావు అన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యాన కూర్మన్నపాలెం కూడలిలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు గురువారానికి 1386వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) కార్యకర్తలు కూర్చున్నారు. వారినుద్దేశించి ఆయన మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్‌లో ఉత్పత్తిని తగ్గించి, కార్మికులను ఆర్థికంగా దెబ్బతీసి, ముడి సరుకు రాకుండా చేసి కర్మాగారాన్ని దెబ్బతీసేందుకు కేంద్రం కుట్రలు చేస్తోందన్నారు. ఐక్య పోరాటాలతో కార్మికులంతా వాటిని తిప్పికొట్టాలని కోరారు. ప్లాంట్ పరిరక్షణకు రాష్ట్రంలోని టిడిపి కూటమి ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు.

శుభమ్ హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
కార్పొరేట్ ఆఫీసు: 425, ఉద్యోగ్ విహార్ ఫేజ్ 4, గురుగ్రామ్-122015 (హర్యానా)
shubham Ph.: 0124-4212530/31/32, E-Mail : customercare@shubham.co Website : www.shubham.co

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 (ఇకమీదట 'చట్టం' అని పిలువబడు)లోని సెక్షన్ 13(2) నోటీసు

ఇందుమూలంగా మీ దృష్టికి తీసుకురావడమేమనగా సెక్యూర్డ్ క్రెడిటర్ శుభమ్ హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ దీని రిజిస్టర్డ్ ఆఫీసు: 608-609, 6వ అంతస్తు, ఛాణీ-సి అన్సల్ ఇంటిరియల్ టవర్, కమ్యూనిటీ సెంటర్, నరైన విహార్, న్యూఢిల్లీ-110028 (ఇకపై 'SHDFCL' అని పిలువబడు) ద్వారా మీ రుణ ఖాతా ఎన్‌పిఏగా వర్గీకరించబడినది మరియు మీరు SHDFCLకి మీ రుణం పై పూర్తి బకాయిలను చెల్లించాల్సి ఉంది. మీరు చెల్లించవలసిన వడ్డీలు, ఖర్చు, ఛార్జీలు మొత్తాలను పైన పేర్కొన్న మొత్తంపై ఒప్పంద రేటుతో భవిష్యత్ వడ్డీని కూడా కలిపి చెల్లించవలసి ఉంటుంది. కాబట్టి, ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల్లోపు SHDFCLకి ఈ బకాయిలను చెల్లించవలసిందిగా మిమ్మల్ని కోరుతున్నాము. విఫలమైతే, చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం అధికారాలను వినియోగించుకోవడానికి SHDFCLకి అధికారం ఉంటుంది. రుణగ్రహీత వివరాలు మరియు సురక్షిత ఆస్తుల క్రింది విధంగా ఉన్నాయి:

క్ర. సం.	రుణ నెం/ రుణగ్రహీత(లు)/ సహ	దరఖాస్తుదారు చిరునామా	డిమాండ్ నోటీసు మొత్తం & మొత్తం	సెక్యూర్డ్ అసెట్
1	లోన్ నెం: 0VDA2305000005063011, బొద్దులూరి చందు రావ్, భర్త బుద్ద అమర్ నాథ్, బొద్దులూరి అమర్ నాథ్	4-64, దావాజీ గూడెం, పాపర్తి నగర్, విజయవాడ రోడ్, కృష్ణా, ఆంధ్రప్రదేశ్-521101	22-11-2024 & ₹8,67,550/-	ఆర్.ఎస్.నెం.419/5, డోర్ నెం.4-3, అసెస్‌మెంట్ నెం.603, భూదవరం రెవెన్యూ (గ్రామం), గన్నవరం మండలం, దావాజీగూడెం (గ్రామం), కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-521101

ప్రదేశం: గుర్గామ్
తేదీ: 28-11-2024

అధీకృత అధికారి
శుభమ్ హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

ది గాంధీ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్
హెడ్ ఆఫీస్ : నెం. హెచ్.948, మ్యూజియం రోడ్, గవర్నర్‌పేట, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ - 520002. ఫోన్ : 0866-2433379, 2436365

స్థిరాస్తి అమ్మకం కొరకు వేలం ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు ఫైనాన్షియల్ అసెట్స్ రీకన్‌స్ట్రక్షన్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (అమలు) రూల్స్, 2002లోని రూల్ 8(6)కి సంబంధించిన నిబంధనతో చదవబడింది. ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి "ఋణగ్రహీత (లు) మరియు హామీదారు (లు) మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, బ్యాంక్ అధీకృత అధికారి స్వాభావిక స్వాధీనం చేసుకొని బకాయి వసూలు చేసుకొనుటకు క్రింద ఆస్తిని "ఎక్కడ ఎలా ఉన్నదో", "ఏది ఎలా ఉన్నదో" మరియు "ఏదైతే ఎలా ఉన్నదో అది అలానే" ప్రాతిపదిన అమ్ముటకు నిర్ణయించడమైనది.

1	**రుణగ్రహీతల వివరాలు: 1) ప్రధాన రుణగ్రహీత:** అన్నపరెడ్డి వెంకట స్వామి, S/o అన్నపరెడ్డి సుబ్బారావు. **2.సహ రుణగ్రహీత:** అన్నపరెడ్డి పుష్పవతి, W/o అన్నపరెడ్డి వెంకట స్వామి. **3.కో రుణగ్రహీత:** అన్నపరెడ్డి అనూష, D/o అన్నపరెడ్డి వెంకట స్వామి. **4. సహ రుణగ్రహీత:** అన్నపరెడ్డి నాగమల్లేశ్వర శ్యామ్ సుందర్, S/o అన్నపరెడ్డి కోటేశ్వరరావు, **డిమాండ్ నోటీసు తేదీ:** 15/05/2023 బకాయి మొత్తం ది.30.04.2023 నాటికి రూ.25,50,282/- మరియు తదుపరి వడ్డీతో సహా. **మెయిన్ బ్రాంచ్** యొక్క లోన్ నంబర్: **012213005838**లో. **ఆస్తి వివరణ:-** ఆస్తి హోల్డర్: అన్నపరెడ్డి వెంకట స్వామి. డోర్ నెం. 45-1-3/2 మరియు 45-1-33, 2వ అంతస్తు, A- బ్లాక్, ఫ్లాట్ నం.4, AB ట్విన్స్ అపార్ట్‌మెంట్, గుణదల. సర్వే నెం.245/1, 245/2,245/3 మరియు 244Bలోని 1497.3 చదరపు గజాల ఆస్తిలో 40 చదరపు గజాల UDSతో 3 BHK ఫ్లాట్‌లో అపార్ట్‌మెంట్ ఉంటుంది. అసెస్‌మెంట్ నెం.1073200922. గుణదల సబ్ రిజిస్ట్రీ కింద. Doc No. 4674/2010. సాధారణ ప్రాంతం మరియు పార్కింగ్ ఏరియా 60 SFTతో సహా ప్లింట్ ఏరియా 1140 SFT. **అపార్ట్‌మెంట్ సరిహద్దులు:** తూర్పు:- కె.అన్నపూర్ణమ్మ, ధర్మారావు & ఇతరులు, దక్షిణం:- పల్లోత్ బుచ్చయ్య, ఎ.శ్రీరాములు & ఇతరులు, పశ్చిమం:- బండి వెంకట రామారావు, ఉత్తరం:- ఏలూరు రోడ్డు. **ఫ్లాట్ సరిహద్దులు:** తూర్పు:- ఓపెన్ టు స్కై, దక్షిణం:- B-బ్లాక్, పశ్చిమం:- కారిడార్, ఉత్తరం:- ఫ్లాట్ నం.1. **రిజర్వు ధర : రూ. 35,00,000/- (అక్షరాల ముప్పై ఐదు లక్షలు మాత్రమే) మరియు ధరావత్తు సొమ్ము రూ.3,50,000/- (అక్షరాల మూడు లక్షల యాభై వేల రూపాయలు మాత్రమే)**గా నిర్ణయించటమైనది. **వేలం తేది & సమయం:** మెయిన్ బ్రాంచ్‌లో ది.17-01-2025, ఉ॥11:00గం॥లకు.
2	**రుణగ్రహీతల వివరాలు: ప్రధాన రుణగ్రహీత: అన్నపరెడ్డి పుష్పవతి,** W/o అన్నపరెడ్డి వెంకట స్వామి. **2.కో రుణగ్రహీత:** అన్నపరెడ్డి వెంకట స్వామి, S/o అన్నపరెడ్డి సుబ్బారావు. **3.కో రుణగ్రహీత:** అన్నపరెడ్డి అనూష, D/o అన్నపరెడ్డి వెంకట స్వామి **4.కో రుణగ్రహీత:** అన్నపరెడ్డి నాగమల్లేశ్వర శ్యామ్ సుందర్, S/o అన్నపరెడ్డి కోటేశ్వరరావు. **డిమాండ్ నోటీసు తేదీ:** 15/05/2023. బకాయి మొత్తం ది.30.04.2023 నాటికి రూ.**25,43,642/-** మరియు తదుపరి వడ్డీతో సహా. **మెయిన్ బ్రాంచ్** యొక్క లోన్ నంబర్: **012213005836**లో. **ఆస్తి వివరణ:-** ఆస్తి హోల్డర్: అన్నపరెడ్డి పుష్పవతి. డోర్ నెం. 45-1-3/2 మరియు 45-1-33, 2వ అంతస్తు, A- బ్లాక్, ఫ్లాట్ నం.1, AB ట్విన్స్ అపార్ట్‌మెంట్, గుణదల. సర్వే నెం.245/1, 245/2,245/3లో 1497.3 చ.గజాల ఆస్తిలో 40 చదరపు గజాల UDSతో 3 BHK ఫ్లాట్ మరియు 244B అపార్ట్‌మెంట్. అసెస్‌మెంట్ నం.107932009 గుణదల సబ్ రిజిస్ట్రీ ఆధ్వర్యంలో. డాక్ నెం.4675/2010తో. సాధారణ ప్రాంతం మరియు పార్కింగ్ ఏరియా 60 SFTతో సహా ప్లింట్ ఏరియా 1140SFT. **అపార్ట్‌మెంట్ సరిహద్దులు:** తూర్పు:- కె.అన్నపూర్ణమ్మ, ధర్మారావు & ఇతరులు, దక్షిణం:- పల్లోత్ బుచ్చయ్య, ఎ.శ్రీరాములు & ఇతరులు, పశ్చిమం:- బండి వెంకట రామారావు, ఉత్తరం:- ఏలూరు రోడ్డు, **ఫ్లాట్ సరిహద్దులు:** తూర్పు:- ఓపెన్ టు స్కై, దక్షిణం:- అన్నపరెడ్డి వెంకట స్వామి ఫ్లాట్ నం.4, పశ్చిమం:- కారిడార్, ఉత్తరం:- ఓపెన్ టు స్కై. **రిజర్వు ధర : రూ. 40,00,000/- (అక్షరాల నలభై లక్షలు మాత్రమే) మరియు ధరావత్తు సొమ్ము రూ.4,00,000/- (అక్షరాల నాలుగు లక్షల రూపాయలు మాత్రమే)**గా నిర్ణయించటమైనది. **వేలం తేది & సమయం:** మెయిన్ బ్రాంచ్‌లో ది.02-12-2024, ఉ॥11:00గం॥లకు.
3	**రుణగ్రహీతల వివరాలు: ప్రధాన రుణగ్రహీత : అన్నపరెడ్డి నాగమెల్లేశ్వర శ్యామ్ సుందర్,** S/o అన్నపరెడ్డి కోటేశ్వరరావు, **1.సహ రుణగ్రహీత:** అన్నపరెడ్డి వెంకట స్వామి, S/o ఎ.సుబ్బారావు, **2.సహ రుణగ్రహీత:** అన్నపరెడ్డి పుష్పవతి, W/o A. వెంకట స్వామి, **3.సహ రుణగ్రహీత:** అన్నపరెడ్డి అనుష, D/o A. వెంకట స్వామి **డిమాండ్ నోటీసు తేదీ:** 15/05/2023 బకాయి మొత్తం ది.30.04.2023 నాటికి రూ.**16,73,188/-** మరియు తదుపరి వడ్డీతో సహా. **మెయిన్‌బ్రాంచ్** యొక్క లోన్ నంబర్: **012213005835**లో. **ఆస్తి వివరణ:** ఆస్తి హోల్డర్: అన్నపరెడ్డి నాగమెల్లేశ్వర శ్యామ్ సుందర్. డోర్ నెం.45-1-3/2 మరియు 45-1-33,4వ అంతస్తు, A- బ్లాక్, ఫ్లాట్ నం.1, A- బ్లాక్, AB ట్విన్స్ అపార్ట్‌మెంట్, గుణదల, Vjw. సర్వే నెం.245/1, 245/2,245/3 మరియు 244Bలో 1497.3 చ.గజాల ఆస్తిలో 35 చ.గజాల UDSతో 3 BHK ఫ్లాట్‌లో అపార్ట్‌మెంట్ ఉంటుంది. అసెస్‌మెంట్ నెం.1073200921. గుణదల సబ్ రిజిస్ట్రీ ఆధ్వర్యంలో. డాక్ నెం.1754/2011 & 1755/2011. సాధారణ ప్రాంతం మరియు పార్కింగ్ ప్రాంతం 24+36 SFTతో సహా ప్లింట్ ప్రాంతం 1385 SFT. **ఆస్తి సరిహద్దులు:** తూర్పు:- కె.అన్నపూర్ణమ్మ, ధర్మారావు & ఇతరులు, దక్షిణం:- పల్లోత్ బుచ్చయ్య, ఎ.శ్రీరాములు & ఇతరులు, పశ్చిమం:- బండి వెంకట రామారావు, ఉత్తరం:- ఏలూరు రోడ్డు, **ఫ్లాట్ సరిహద్దులు:** తూర్పు:- ఓపెన్ టు స్కై, దక్షిణం:- ఫ్లోట్ నెం.4, పశ్చిమం:- కారిడార్, ఉత్తరం:- ఓపెన్ టు స్కై. **రిజర్వు ధర : రూ. 35,00,000/- (అక్షరాల ముప్పై ఐదు లక్షలు మాత్రమే) మరియు ధరావత్తు సొమ్ము రూ.3,50,000/- (అక్షరాల మూడు లక్షల యాభై వేల రూపాయలు మాత్రమే)**గా నిర్ణయించటమైనది. **వేలం తేది & సమయం:** మెయిన్ బ్రాంచ్‌లో ది.17-01-2025, ఉ॥11:00గం॥లకు.
4	**రుణగ్రహీతల వివరాలు: ప్రధాన రుణగ్రహీత: ఆరెళ్ల లక్ష్మి,** W/o నాగేశ్వరరావు. **డిమాండ్ నోటీసు తేదీ:** 01/09/2023. బకాయి మొత్తం ది.31.08.2023 నాటికి రూ.**11,90,600/-** మరియు తదుపరి వడ్డీతో సహా. **మెయిన్ బ్రాంచ్** యొక్క లోన్ నంబర్: **01-2213-009478**లో. **ఆస్తి వివరణ:-** ఆస్తి హోల్డర్: ఆరెళ్ల లక్ష్మి. డోర్ నెం.42-52-7/1, ఫ్లాట్ నెం.1282P, బ్లాక్ నెం.52, లెనిన్ సెంటర్, యెరుకుల వీధి, అజిత్ సింగ్ నగర్, విజయవాడ-520015. ముత్యాలంపాడు గ్రామంలోని సర్వే నెం.17పిలో 44 చ.గజాల విస్తీర్ణంలో ఆర్‌సిసి భవనం. అసెస్‌మెంట్ నెం.133876. విజయవాడ సబ్ రిజిస్ట్రీ కింద డాక్ నెం. 3431/2004. ఫ్లాట్ నెం.1282P **సరిహద్దులు:** తూర్పు:- ఫ్లాట్ నెం.1283, దక్షిణం:- రోడ్డు, పశ్చిమం:- ఫ్లాట్ నెం.1282P, ఉత్తరం:- ఫ్లాట్ నెం.1289. **రిజర్వు ధర : రూ. 8,00,000/- (అక్షరాల ఎనిమిది లక్షలు మాత్రమే) మరియు ధరావత్తు సొమ్ము రూ.80,000/- (అక్షరాల ఎనభై వేల రూపాయలు మాత్రమే)**గా నిర్ణయించటమైనది. **వేలం తేది & సమయం:** మెయిన్ బ్రాంచ్‌లో ది.17-01-2025, ఉ॥11:00గం॥లకు.
5	**రుణగ్రహీతల వివరాలు: ప్రధాన రుణగ్రహీత: బొర్ర రామమోమన్ రెడ్డి,** S/o బి. రామమూర్తి రెడ్డి. **డిమాండ్ నోటీసు తేదీ:** 15/05/2023. బకాయి మొత్తం ది.30.04.2023 నాటికి రూ.**46,14,948/-** మరియు తదుపరి వడ్డీతో సహా. **మెయిన్ బ్రాంచ్** యొక్క లోన్ నంబర్: **01-2213-009159**లో. **ఆస్తి వివరణ:-** ఆస్తి హోల్డర్: బొర్రా రామ్మోహన రెడ్డి. డోర్ నెం.43-129-7, ఫ్లాట్ నెం.3261, అజిత్ సింగ్ నగర్, కె.ఎల్.రావు రోడ్, విజయవాడ. అసెస్‌మెంట్ నెం.1073059606 (పాత అసిస్ట్ నెం.139498) మరియు బ్లాక్ నెం.129 మరియు విజయవాడ సబ్ రిజిస్ట్రీ కింద. (G+1) సర్వే నెం.17P లాట్:16.54145759 మరియు పొడవు:80.64242698లో 133.33 చదరపు గజాల పరిధిలో భవనం: **ఆస్తి సరిహద్దులు:** తూర్పు:- ఫ్లాట్ నెం.3262, దక్షిణం:- MPL రోడ్, పశ్చిమం:- MPL రోడ్, ఉత్తరం:- ఫ్లాట్ నెం.3260. **రిజర్వు ధర : రూ. 45,00,000/- (అక్షరాల నలభై ఐదు లక్షలు మాత్రమే) మరియు ధరావత్తు సొమ్ము రూ.4,50,000/- (అక్షరాల నాలుగు లక్షల యాభై వేల రూపాయలు మాత్రమే)**గా నిర్ణయించటమైనది. **వేలం తేది & సమయం:** మెయిన్ బ్రాంచ్‌లో ది.03-01-2025, ఉ॥11:00గం॥లకు.
6	**రుణగ్రహీతల వివరాలు: ప్రధాన రుణగ్రహీత: బూరుగ ఇస్మాయిల్,** S/o లాజర్ (లేటు). **డిమాండ్ నోటీసు తేదీ:** 01/09/2023. బకాయి మొత్తం ది.31.08.2023 నాటికి రూ.**15,99,723/-** మరియు తదుపరి వడ్డీతో సహా. **మెయిన్ బ్రాంచ్** యొక్క లోన్ నంబర్:**01-2213-006640**లో. **ఆస్తి వివరణ:-** ఆస్తి హోల్డర్: బూరుగ ఇస్మాయిల్. డోర్ నెం. 18-10/1-2, 8వ లైన్, గుంటూరు వారి వీధి, కేదారేశ్వరపేట, విజయవాడ-520003. NTS నెం.15లో 43-51 చదరపు గజాల పరిధిలో టాచ్డ్ హౌస్ (ప్రస్తుతం ఖాళీగా ఉంది). మరియు 3*25 అడుగులు మరియు 1-6జ30-4 అడుగులు మరియు 3*36 అడుగుల అసెస్‌మెంట్ నెం.425544 ఉమ్మడి మార్గంలో 25-38 చ.గజాల 1/5 UDS. విజయవాడ సబ్ రిజిస్ట్రీ కింద డాక్ నెం. 285/2010. **సైట్ సరిహద్దులు:** తూర్పు:- ఎం.కొండ బాబు (11-9 అడుగులు), దక్షిణం:- మీసాల వేద నాయకం (33-4 అడుగులు), పశ్చిమం:- యర్రా కట్ట (11-9 అడుగులు), ఉత్తరం:- బూరుగ జాన్ సునాదర్ మరియు ఉమ్మడి మార్గం (33-4 అడుగులు). **రిజర్వు ధర : రూ. 2,50,000/- (అక్షరాల రెండు లక్షల యాభై వేలు మాత్రమే) మరియు ధరావత్తు సొమ్ము రూ.25,000/- (అక్షరాల ఇరవై వేల రూపాయలు మాత్రమే)**గా నిర్ణయించటమైనది. **వేలం తేది & సమయం:** మెయిన్ బ్రాంచ్‌లో ది.06-01-2025, ఉ॥11:00గం॥లకు.
7	**రుణగ్రహీతల వివరాలు: ప్రధాన రుణగ్రహీత: చల్లగాలి జయకుమార్,** S/o డేవిడ్. **డిమాండ్ నోటీసు తేదీ:** 15/05/2023. బకాయి మొత్తం ది.30.04.2023 నాటికి రూ.**35,33,562/-** మరియు తదుపరి వడ్డీతో సహా. **అజిత్ సింగ్‌నగర్ బ్రాంచ్** యొక్క లోన్ నంబర్:**042213003568**లో. **ఆస్తి వివరణ:-** ఆస్తి హోల్డర్: చల్లగాలి జయకుమార్. డోర్ నెం:42-64-13, ఫ్లాట్ నెం.335, బ్లాక్ నెం.14, MK బేగ్ స్కూల్ దగ్గర, అజిత్ సింగ్ నగర్, విజయవాడ-520015. 133-1/3 చ. సర్వే నెం.17Pలోని యార్డులు RCC భవనాన్ని కలిగి ఉంటాయి. అసెస్‌మెంట్ నంబర్ 1073057993. విజయవాడ సబ్ రిజిస్ట్రీ కింద డాక్ నెం.570/1997 & MODT నెం.4594/2018. **ఆస్తి సరిహద్దులు:** తూర్పు:- రోడ్డు, దక్షిణం:- ఫ్లాట్ నెం-334, పశ్చిమం:- ఫ్లాట్ నెం-332, ఉత్తరం:- ఫ్లాట్ నెం-336. **రిజర్వు ధర : రూ. 38,00,000/- (అక్షరాల ముప్పై ఎనిమిది లక్షలు మాత్రమే) మరియు ధరావత్తు సొమ్ము రూ.3,80,000/- (అక్షరాల మూడు లక్షల ఎనభై వేల రూపాయలు మాత్రమే)**గా నిర్ణయించటమైనది. **వేలం తేది & సమయం:** మెయిన్ బ్రాంచ్‌లో ది.18-01-2025, ఉ॥11:00గం॥లకు.
8	**రుణగ్రహీతల వివరాలు: ప్రధాన రుణగ్రహీత: చల్లగాలి పద్మావతి దేవి,** W/o వెంకట పున్నమ రాజు (లేటు). **డిమాండ్ నోటీసు తేదీ:** 01/01/2024. బకాయి మొత్తం ది.31.12.2023 నాటికి రూ.**69,51,195/-** మరియు తదుపరి వడ్డీతో సహా. **మెయిన్ బ్రాంచ్** యొక్క లోన్ నంబర్:**01-2213-008714**లో. **ఆస్తి వివరణ:-** ఆస్తి హోల్డర్: చల్లగాలి పద్మావతి దేవి. డోర్ నెం. 8-6, సాన్వి ఎన్‌క్లేవ్ దగ్గర, జెండా చెట్టు సెంటర్, రామాలయం దగ్గర, మసీద్ సెంటర్ సిగ్నల్స్, ఎనికేపాడు, విజయవాడ రూరల్. సర్వే నెం.205/9లో 175 చదరపు గజాల స్థలంలో ACS షెడ్ ఉంటుంది. అసెస్‌మెంట్ నెం.1110. గుణదల సబ్ రిజిస్ట్రీ కింద డాక్ నెం.5521/2011 & MODT:1630/2015. **ఆస్తి సరిహద్దులు:** తూర్పు:- కల్యాణం శ్రీనివాసరావు (34-8 అడుగులు), దక్షిణం:- బజార్ (48-9 అడుగులు), పశ్చిమం:- పంచాయతీ బజార్ (34-0 అడుగులు), ఉత్తరం:- 4-6 అడుగుల బజార్ (43 -0 అడుగులు). **రిజర్వు ధర : రూ. 25,00,000/- (అక్షరాల ఇరవై ఐదు లక్షలు మాత్రమే) మరియు ధరావత్తు సొమ్ము రూ.2,50,000/- (అక్షరాల రెండు లక్షల యాభై వేల రూపాయలు మాత్రమే)**గా నిర్ణయించటమైనది. **వేలం తేది & సమయం:** మెయిన్ బ్రాంచ్‌లో ది.31-12-2024, ఉ॥11:00గం॥లకు.
9	**రుణగ్రహీతల వివరాలు: ప్రధాన రుణగ్రహీత: చల్లగాలి శ్రీనివాసబాబు,** S/o వెంకట పున్నమ రాజు (లేటు). **డిమాండ్ నోటీసు తేదీ:** 01/01/2024. బకాయి మొత్తం ది.31.12.2023 నాటికి రూ.**95,43,241/-** మరియు తదుపరి వడ్డీతో సహా. **మెయిన్ బ్రాంచ్** యొక్క లోన్ నంబర్:**01-2213-008332**లో. **ఆస్తి వివరణ:-** ఆస్తి హోల్డర్: చల్లగాలి శ్రీనివాస బాబు. డోర్ నెం. 3-34, CMR ప్లాజా వెనుక వైపు మరియు నారాయణ కళాశాల సరస్వతి భవన్, ఫ్లై ఓవర్ స్టార్టింగ్ పాయింట్ దగ్గర, నిడమనూరు, విజయవాడ రూరల్-521104. సర్వే నెం.113/11లోని 205.7 చ.గజాల ఆస్తి ACS షెడ్‌ను కలిగి ఉంది. అసెస్‌మెంట్ నం.1684. గుణదల సబ్ రిజిస్ట్రీ కింద డాక్ నెం.1799/2012 %& MODT:8015/2014. **ఆస్తి సరిహద్దులు:** తూర్పు:- 12 అడుగుల ఉమ్మడి మార్గం (61 లింకులు), దక్షిణం:- నర్రా వెంకటేశ్వరరావు (71 లింకులు), పశ్చిమం:- బొర్రా సాంబశివరావు (61 లింకులు), ఉత్తరం:- గరిమెళ్ల వెంకటేశ్వరరావు (71 లింకులు). **రిజర్వు ధర : రూ. 30,00,000/- (అక్షరాల ముప్పై లక్షలు మాత్రమే) మరియు ధరావత్తు సొమ్ము రూ.3,00,000/- (అక్షరాల మూడు లక్షల రూపాయలు మాత్రమే)**గా నిర్ణయించటమైనది. **వేలం తేది & సమయం:** మెయిన్ బ్రాంచ్‌లో ది.31-12-2024, ఉ॥11:00గం॥లకు.
10	**రుణగ్రహీతల వివరాలు: ప్రధాన రుణగ్రహీత: చెరుకూరి శకుంతల,** W/o లోకేశ్వరరావు (లేటు). 1. కుమారుడు : చెరుకూరి సత్యనారాయణ, S/o చెరుకూరి శకుంతల మరియు లోకేశ్వరరావు (లేటు) 2. మనవరాలు : తాతినేని రాజశ్రీ, D/o తాతినేని కరుణ కుమార (లేటు) (చెరుకూరి శకుంతల మరణించిన కుమార్తె (లేటు), 3. మనవడు : తాతినేని రాజేష్, S/o తాతినేని కరుణ కుమారి (లేట్) (మరణించిన చెరుకూరి శకుంతల కుమార్తె (లేటు) **డిమాండ్ నోటీసు తేదీ:** 01/08/2023. బకాయి మొత్తం ది.31.07.2023 నాటికి రూ.**36,85,104/-** మరియు తదుపరి వడ్డీతో సహా. **మెయిన్ బ్రాంచ్** యొక్క లోన్ నంబర్:**012213009022**లో. **ఆస్తి వివరణ:-** ఆస్తి హోల్డర్: చెరుకూరి శకుంతల (లేటు) డోర్ నెం.46-4-130B, బెత్లాహెం నగర్, గుణదల, విజయవాడ. అసెస్‌మెంట్ నం.290602. గుణదల సబ్ రిజిస్ట్రీ కింద గుణదల గ్రామంలోని సర్వే నెం.413/A భాగంలో 207.55 చదరపు గజాల కొండ పోరంబోకులో డాక్ నంబర్ ఆస్తి ఉంది. **ఆస్తి సరిహద్దులు:** తూర్పు:- చెరుకూరి కృష్ణ కుమారి, దక్షిణం:- చెరుకూరి సత్యనారాయణ, పడమర:- తాతినేని కరుణ కుమారి, ఉత్తరం:- రోడ్డు.. **రిజర్వు ధర : రూ. 15,00,000/- (అక్షరాల పదిహేను లక్షలు మాత్రమే) మరియు ధరావత్తు సొమ్ము రూ.1,50,000/- (అక్షరాల ఒక లక్ష ఐదు వేల రూపాయలు మాత్రమే)**గా నిర్ణయించటమైనది. **వేలం తేది & సమయం:** మెయిన్ బ్రాంచ్‌లో ది.30-12-2024, ఉ॥11:00గం॥లకు.
11	**రుణగ్రహీతల వివరాలు: మరణించిన ప్రధాన రుణగ్రహీత కుటుంబ సభ్యులు: తాతినేని కరుణ కుమారి,** W/o రాజేంద్ర ప్రసాద్ (లేటు) 1. కుమార్తె : తాతినేని రాజశ్రీ, 2. కుమారుడు : తాతినేని రాజేష్. **డిమాండ్ నోటీసు తేదీ:** 01/10/2023. బకాయి మొత్తం ది.31.07.2023 నాటికి రూ.**45,08,635/-** మరియు తదుపరి వడ్డీతో సహా. **మెయిన్ బ్రాంచ్** యొక్క లోన్ నంబర్:**012213009252**లో. **ఆస్తి వివరణ:-** ఆస్తి హోల్డర్: తాతినేని కరుణ కుమారి (లేటు). డోర్ నెం.46-4-130C, బెత్లాహెం నగర్, గుణదల, విజయవాడ. అసెస్‌మెంట్ నం.290604. గుణదల సబ్ రిజిస్ట్రీ కింద డాక్ నెం.1000/2010 & MODT నం.6819/2015. గుణదల గ్రామంలోని సర్వే నెం.413/Aలో 242.21 చ.గజాల కొండ పోరంబోకు ఆస్తి RCC బిల్డింగ్‌ను కలిగి ఉంది. **ఆస్తి సరిహద్దులు:** తూర్పు:- చెరుకూరి శకుంతల, దక్షిణం:- చెరుకూరి సత్యనారాయణ, పడమర:- దారి, ఉత్తరం:- రోడ్డు. **రిజర్వు ధర : రూ. 15,00,000/- (అక్షరాల పదిహేను లక్షలు మాత్రమే) మరియు ధరావత్తు సొమ్ము రూ.1,50,000/- (అక్షరాల ఒక లక్ష ఐదు వేల రూపాయలు మాత్రమే)**గా నిర్ణయించటమైనది. **వేలం తేది & సమయం:** మెయిన్ బ్రాంచ్‌లో ది.30-12-2024, ఉ॥11:00గం॥లకు.
12	**రుణగ్రహీతల వివరాలు: ప్రధాన రుణగ్రహీత : జీవా మణి దూపాటి** W/o D. విల్సన్, **2. సహ రుణగ్రహీత:** సల్మాన్ రాజు దూపాటి S/o D. విల్సన్, **3. సహ రుణగ్రహీత:** సురభి శారద W/o డేనియల్, **4. సహ రుణగ్రహీత:** ఎస్టర్ బాబు దూపాటి S/o D. విల్సన్. **డిమాండ్ నోటీసు తేదీ:** 15/05/2023. బకాయి మొత్తం ది.30.04.2023 నాటికి రూ.**55,59,976/-** మరియు తదుపరి వడ్డీతో సహా. **మెయిన్ బ్రాంచ్** యొక్క లోన్ నంబర్:**012213009559**లో. **ఆస్తి వివరణ:-** ఆస్తి హోల్డర్: జీవ మణి దూపాటి. డోర్ నెం.40-16/1-39, ఆర్.వార్డ్ నెం.10, బ్లాక్ నెం.9, జార్జ్ పేట, లబ్బీపేట, విజయవాడ. అసెస్‌మెంట్ నం.1073107749 (పాత అసెస్‌మెంట్ నం.216183). డాక్ నెం.1266/2004 & MODT నెం.3437/2016తో పటమట సబ్ రిజిస్ట్రీ. టౌన్ ప్లానింగ్ సర్వే నెం.1లో 33 చదరపు గజాల స్థలం. (G+2) భవనం (207 SFTతో కూడిన ప్రతి అంతస్తు) కలిగి ఉంటుంది. **ఆస్తి సరిహద్దులు :** తూర్పు: దూపాటి దానియేలు దూపాటి సుజాతకు విక్రయించబడింది, దక్షిణం: RCM స్కూల్ (మచ్చ దేవ సహాయం), పశ్చిమం: మున్సిపల్ రోడ్, ఉత్తరం: నందిగాం రాజరత్నం పక్కనే ఉన్న 6-అడుగుల ఉమ్మడి రోడ్డు. **రిజర్వు ధర : రూ. 40,00,000/- (అక్షరాల నలభై లక్షలు మాత్రమే) మరియు ధరావత్తు సొమ్ము రూ.4,00,000/- (అక్షరాల నాలుగు లక్షల రూపాయలు మాత్రమే)**గా నిర్ణయించటమైనది. **వేలం తేది & సమయం:** మెయిన్ బ్రాంచ్‌లో ది.08-01-2025, ఉ॥11:00గం॥లకు.
13	**రుణగ్రహీతల వివరాలు: ప్రధాన రుణగ్రహీత : సుజాత దూపాటి** W/o ఏస్టర్ బాబు, **డిమాండ్ నోటీసు తేదీ:** 15/05/2023. బకాయి మొత్తం ది.30.04.2023 నాటికి రూ.**48,63,933/-** మరియు తదుపరి వడ్డీతో సహా. **మెయిన్ బ్రాంచ్** యొక్క లోన్ నంబర్:**012213009693**లో. **ఆస్తి వివరణ:-** ఆస్తి హోల్డర్: సుజాత దూపాటి, డోర్ నెం.40-16/1-39, అర్.వార్డ్ నెం.10, బ్లాక్ నెం.9, జార్జ్ పేట, లబ్బీపేట, విజయవాడ. అసెస్‌మెంట్ నెం.1073107750 (పాత అసెస్‌మెంట్ నం.216184). డాక్ నెం.3990/2016 & MODT నెం.5536/2016తో పటమట సబ్ రిజిస్ట్రీ. టౌన్ ప్లానింగ్ సర్వే నెం.1లో 33 చ.వ.లు. (G+2) బిల్డింగ్ (ప్లింత్ ఏరియా 215 SFTతో ప్రతి అంతస్తు) ఉంటుంది. **ఆస్తి సరిహద్దులు :** తూర్పు:- జాయింట్ స్టెప్స్, దక్షిణం:- RCM స్కూల్ (మచ్చ దేవ సహాయం), పశ్చిమం:- దూపాటి జీవమణి, ఉత్తరం:- నందిగాం రాజరత్నం పక్కనే ఉన్న 6-0 అడుగుల ఉమ్మడి రోడ్డు. **రిజర్వు ధర : రూ. 35,00,000/- (అక్షరాల ముపై ఐదు లక్షలు మాత్రమే) మరియు ధరావత్తు సొమ్ము రూ.3,50,000/- (అక్షరాల మూడు లక్షల యాభై వేల రూపాయలు మాత్రమే)**గా నిర్ణయించటమైనది. **వేలం తేది & సమయం:** మెయిన్ బ్రాంచ్‌లో ది.08-01-2025, ఉ॥11:00గం॥లకు.
14	**రుణగ్రహీతల వివరాలు: ప్రధాన రుణగ్రహీత : గుండాబత్తిన శామ్యూల్,** S/o ప్రభు దాస్. **డిమాండ్ నోటీసు తేదీ:** 20/09/2023. బకాయి మొత్తం ది.31.08.2023 నాటికి రూ.**33,65,961/-** మరియు తదుపరి వడ్డీతో సహా. **మెయిన్ బ్రాంచ్** యొక్క లోన్ నంబర్:**01-2213-009333**లో. **ఆస్తి వివరణ:-** ఆస్తి హోల్డర్: గుండాబత్తిన శామ్యూల్. డోర్ నెం: 32-11-12/CA, కనక దుర్గమ్మ గుడి వీధి, బాల భాస్కర్ నగర్, మొఘల్రాజపురం, విజయవాడ. పటమట సబ్ రిజిస్ట్రీ కింద అసెస్‌మెంట్ నం.1073101500 (పాత అసిస్ట్ నం.208000). సర్వే నెం.1/1ఎ మరియు ఫ్లాట్ నెం.46లో 115 చ.గజాల విస్తీర్ణంలో RCCB భవనం నిర్మించబడింది. **ఆస్తి సరిహద్దులు:** తూర్పు:- రోడ్డు, దక్షిణం:- చి.రమణమ్మ, పడమర:- ఎం వెంకట రత్నం, ఉత్తరం:-డి.వెంకట రెడ్డి. **రిజర్వు ధర : రూ. 25,00,000/- (అక్షరాల ఇరవై ఐదు లక్షలు మాత్రమే) మరియు ధరావత్తు సొమ్ము రూ.2,50,000/- (అక్షరాల రెండు లక్షల యాభై వేల రూపాయలు మాత్రమే)**గా నిర్ణయించటమైనది. **వేలం తేది & సమయం:** మెయిన్ బ్రాంచ్‌లో ది.07-01-2025, ఉ॥11:00గం॥లకు.
15	**రుణగ్రహీతల వివరాలు: ప్రధాన రుణగ్రహీత : కాకుల రామకృష్ణ,** S/o రంగారావు. **డిమాండ్ నోటీసు తేదీ:** 15/05/2023. బకాయి మొత్తం ది.30.04.2023 నాటికి రూ.**31,86,097/-** మరియు తదుపరి వడ్డీతో సహా. **అజిత్‌సింగ్‌నగర్ బ్రాంచ్** యొక్క లోన్ నంబర్:**042213003692**లో. **ఆస్తి వివరణ:-** ఆస్తి హోల్డర్: కాకుల రామకృష్ణ, డోర్ నెం: 77-83-9, ఫ్లాట్ నెం - 2146, అసెస్‌మెంట్ నెం 1073073912. రాధా నగర్, పాయకాపురం, విజయవాడ. సర్వే నెం.6p,8p,9,10p,11p,12p,45p,46p,80p,81p; బ్లాక్ నెం.83, విజయవాడ సబ్ రిజిస్ట్రీ. 72+72 చ.గజాల విస్తీర్ణంలో నిర్మించిన భవనం. **ఆస్తి సరిహద్దులు:** తూర్పు:- ఫ్లాట్ నెం-2145, దక్షిణం:- రోడ్డు, పడమర:- ఫ్లాట్ నెం-2147, ఉత్తరం:- ఫ్లాట్ నెం-2135. **రిజర్వు ధర : రూ. 35,00,000/- (అక్షరాల ముపై ఐదు లక్షలు మాత్రమే) మరియు ధరావత్తు సొమ్ము రూ.3,50,000/- (అక్షరాల మూడు లక్షల యాభై వేల రూపాయలు మాత్రమే)**గా నిర్ణయించటమైనది. **వేలం తేది & సమయం:** మెయిన్ బ్రాంచ్‌లో ది.18-01-2025, ఉ॥11:00గం॥లకు.
16	**రుణగ్రహీతల వివరాలు: మరణించిన ప్రధాన రుణగ్రహీత కుటుంబ సభ్యులు: మద్దిపట్ల శాంతి,** భర్త, కుటుంబ సభ్యులు: **మద్దిపట్ల ఆదినారాయణ,** S/o సిద్దయ్య, కుమారుడు: **మద్దిపట్ల సాయి కుమార్,** కుమార్తె: **మద్దిపట్ల దివ్య,** కుమార్తె: **మద్దిపట్ల శిరీష. డిమాండ్ నోటీసు తేదీ:** 20/11/2023. బకాయి మొత్తం ది.31.10.2023 నాటికి రూ.**19,39,958/-** మరియు తదుపరి వడ్డీతో సహా. **అజిత్‌సింగ్‌నగర్ బ్రాంచ్** యొక్క లోన్ నంబర్:**04-2213-002467**లో. **ఆస్తి వివరణ:-** ఆస్తి హోల్డర్: మద్దిపట్ల సంతి (లేట్). డోర్ నెం.77-145/3-20 (పాత డోర్ నం.77-145/3-19), ఫ్లాట్ నెం.3786(భాగం) మరియు 3785(భాగం), 3వ రోడ్డు, చర్చి దగ్గర, సుందరయ్య నగర్, పాయకాపురం, విజయవాడ - 15. అసెస్‌మెంట్ నెం.165676 మరియు డాక్‌తో విజయవాడ సబ్ రిజిస్ట్రీ కింద నం.6538/2006. సర్వే నెం.42P, 43P మరియు 47Pలో 67.00 చ.గజాలు ఉన్న ఆస్తి RCC భవనాన్ని కలిగి ఉంది. ఫ్లాట్ నెం. 3786(భాగం) మరియు 3785(భాగం) **సరిహద్దులు.** తూర్పు:-ఫ్లాట్ నెం-3786, దక్షిణం:- రోడ్డు, పడమర:- ఫ్లాట్ నెం-3785, ఉత్తరం:- ఫ్లాట్ నెం-3773. **రిజర్వు ధర : రూ. 8,00,000/- (అక్షరాల ఎనిమిది లక్షలు మాత్రమే) మరియు ధరావత్తు సొమ్ము రూ.80,000/- (అక్షరాల ఎనిమిది వేల రూపాయలు మాత్రమే)**గా నిర్ణయించటమైనది. **వేలం తేది & సమయం:** మెయిన్ బ్రాంచ్‌లో ది.18-01-2025, ఉ॥11:00గం॥లకు.
17	**రుణగ్రహీతల వివరాలు: మరణించిన ప్రధాన రుణగ్రహీత కుటుంబ సభ్యులు: పిల్లా శ్రీకాంత్,** S/o దుర్గారావు. మరణించిన సహ-రుణగ్రహీత, పిల్లా దుర్గారావు కుటుంబ సభ్యులు, S/o నారాయణరావు, కుమారుడు: పిల్లా శ్రీకాంత్, కుమారుడు: పిల్లా ప్రసాద్, కుమార్తె: చల్లా దుర్గా ప్రసన్న, W/o శ్రీనివాసరావు. **డిమాండ్ నోటీసు తేదీ:** 20/11/2023. బకాయి మొత్తం ది.31.10.2023 నాటికి రూ.**19,39,958/-** మరియు తదుపరి వడ్డీతో సహా. మెయిన్ బ్రాంచ్ యొక్క లోన్ నంబర్:**000430141000397**లో. **ఆస్తి వివరణ:-** ఆస్తి హోల్డర్: పిల్లా శ్రీకాంత్ మరియు పిల్లా దుర్గారావు (లేట్). డోర్ నెం. 42-27-5A, ఫ్లాట్ నెం.506(పార్ట్) & 507(P), రైల్వే కట్టా రోడ్, అజిత్ సింగ్ నగర్, విజయవాడ. అసెస్‌మెంట్ నెం.1073246892, బ్లాక్ నెం.20. విజయవాడ సబ్ రిజిస్ట్రీ ఆధ్వర్యంలో. పిల్లా దుర్గారావు యొక్క డాక్ నెం.4787/1987 మరియు పిల్లా శ్రీ కాంత్ యొక్క 6311/2019. MODT డాక్ నం.1939/2021. సర్వే నెం.17/1లో 88.88 + 44.45 వ 133-1/3 చ.గజాలలో షెడ్ ఉంటుంది. **ఆస్తి సరిహద్దులు:** 88.88 చ.గజాలతో ఫ్లాట్ నెం.506(భాగం) పిల్లా శ్రీకాంత్‌కు చెందినది. తూర్పు:- ఫ్లాట్ నెం.506(భాగం) ఇతరుల, దక్షిణం:- MPL రోడ్ (రైల్వే కట్టా రోడ్), పశ్చిమం:- పిల్లా దుర్గారావు ఫ్లాట్ నెం.507(భాగం), ఉత్తరం:- ఫ్లాట్ నెం.494, **ఆస్తి సరిహద్దులు :** 44.45 చ.గజాల ఫ్లాట్ నెం.507(పార్ట్) పిల్లా దుర్గారావు (లేట్)కి చెందినది. తూర్పు:- పిల్ల శ్రీ కాంత్ యొక్క ఫ్లాట్ నెం.506(భాగం), దక్షిణం:-MPL రోడ్ (రైల్వే కట్ట రోడ్), పశ్చిమం:- ఫ్లాట్ నెం.507(పార్ట్) ఇతరుల, ఉత్తరం:- ఫ్లాట్ నెం.494. **రిజర్వు ధర : రూ. 20,00,000/- (అక్షరాల ఇరవై లక్షలు మాత్రమే) మరియు ధరావత్తు సొమ్ము రూ.2,00,000/- (అక్షరాల రెండు లక్షల రూపాయలు మాత్రమే)**గా నిర్ణయించటమైనది. **వేలం తేది & సమయం:** మెయిన్ బ్రాంచ్‌లో ది.06-1-2025, ఉ॥11:00గం॥లకు.

అమ్మకానికి సంబంధించిన సమాచారము కొరకు బ్యాంక్ www.gandhicub.com నందు లేదా బ్యాంక్ అధీకృత అధికారిని సంప్రదించగలరు.

ది.28-11-2024 సం/- అధీకృత అధికారి

సంపాదకీయం

హెచ్చరిక !

పొరుగుదేశమైన పాకిస్తాన్‌లో ప్రజాస్వామ్యయుతంగా నిరసన తెలుపుతున్నవారిపై భద్రతా బలగాలు ఉక్కుపాదం మోపడం ఆందోళనకరం. జైలులో ఉన్న మాజీ ప్రధాని, పాకిస్తాన్ తెహ్రీక్ ఇన్సాఫ్ (పిటిఐ) అధినేత ఇమ్రాన్‌ఖాన్‌ను విడుదల చేయాలంటూ ఖైబర్ ప్రావిన్స్ ముఖ్యమంత్రి అలీ అమిన్ గండాపుర్, ఇమ్రాన్‌ఖాన్ భార్య బుష్రా బీబీ ఇచ్చిన పిలుపునందుకుని రాజధాని ఇస్లామాబాద్‌కు 'లాంగ్‌మార్చ్' నిర్వహించిన లక్షలాది మంది పిటిఐ మద్దతుదారులపై ప్రభుత్వం అడుగడుగునా నిర్బంధాన్ని ప్రయోగించింది.. వేలాది మంది నిరసనకారులను ముందస్తు అరెస్టులు గావించింది. షిప్పింగ్ కంటైనర్లు, కాంక్రీట్ బారికేడ్లతో ఎక్కడికక్కడ రహదారులను దిగ్బంధించింది. ప్రధాన రహదారులను మూసివేసింది.. మొబైల్, ఇంటర్నెట్ సేవలను బంద్ చేసింది. ఒక్క మాటలో చెప్పాలంటే దేశ రాజధాని నగరాన్ని షట్‌డౌన్ చేసింది. ఎంతగా నిర్బంధాన్ని ప్రయోగించినా, ఎన్ని అవరోధాలు కల్పించినా లెక్కచేయకుండా లక్షలాది మంది ఇస్లామాబాద్‌లోని డి చౌక్‌కు చేరుకున్నారు. అక్కడ కూడా ప్రదర్శన నిర్వహించకుండా అడ్డుకోవడంతో భద్రతా దళాలకు, నిరసనకారులకు మధ్య ఘర్షణలు చోటుచేసుకున్నాయి. ఈ ఘర్షణల్లో భద్రతా సిబ్బందితో సహా ఆరుగురు చనిపోయారు. అదే రోజు రాత్రి పెద్దయెత్తున పిటిఐ మద్దతుదారులను అరెస్టు చేశారు. ఈ పరిణామాలతో తాత్కాలికంగా ఆందోళన విరమించుకుంటున్నట్లు జైలు నుంచి ఇమ్రాన్‌ఖాన్ ప్రకటించారు. నిరసనకారుల డిమాండ్లు మాత్రం నెరవేరలేదు. ప్రజాతంత్ర హక్కుల పట్ల పాక్ ప్రజల్లో ఆకాంక్ష ఎంత బలంగా ఉందో తెలియజేయడంలో పిటిఐ నిరసన సఫలమైంది.

క్రికెటర్‌గా, పాకిస్తాన్‌కు ప్రపంచకప్‌ను అందించిన ఇమ్రాన్‌ఖాన్ సైనిక కుట్రలకు భయపడి ఇతర పాలకుల్లా దేశం వీడి పారిపోలేదు. వాటిని ఎదిరించి నిలిచినందుకు ఆయన మీద 150కిపైగా క్రిమినల్ కేసులు పెట్టి కటకటాల వెనక్కి నెట్టారు. ఐఎంఎఫ్ ఆర్థిక విధానాలతో ఇప్పటికే ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్న పాకిస్తాన్‌లో రాజకీయ సంక్షోభం కూడా తలెత్తకుండా నివారించాల్సిన బాధ్యత పిఎంఎల్(ఎన్), పిపిపి నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వంపైన, సైన్యంపైన ఉంది. ప్రతిపక్ష నేతను విడుదలజేసేందుకు ప్రభుత్వం, సర్వాధికారిగా వ్యవహరిస్తున్న సైన్యం ససేమిరా అంటున్నాయి. ఇదే ప్రస్తుత పరిస్థితికి కారణం. సైన్యం మద్దతుతోనే ఇమ్రాన్ గద్దెనెక్కినప్పటికీ కొంతకాలం తరువాత తన అస్తిత్వాన్ని చాటుకునేందుకు స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకునేందుకు యత్నించారు. ఈ ధిక్కారాన్ని సైన్యం సహించలేకపోయింది. అదే సమయంలో రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో ఇమ్రాన్ చెలిమి చేయడం అమెరికాకు కోపం తెప్పించింది. అమెరికా సామ్రాజ్యవాదం, పాక్ సైన్యం కూడబలుక్కుని 2022లో ఇమ్రాన్ ప్రభుత్వాన్ని కూలదోశాయి. ఇమ్రాన్‌ను జైలులో పెట్టాయి. ఆ పార్టీని నాశనం చేయాలని చూశాయి. ఈ ఏడాది ఫిబ్రవరిలో జరిగిన ఎన్నికల్లో ఆ పార్టీ ఎన్నికల గుర్తు 'క్రికెట్ బ్యాట్' పై నిషేధం విధించాయి. ఎన్నికల్లో రిగ్గింగ్ వంటి పలు అక్రమాలకు సైన్యం పాల్పడింది. అయినప్పటికీ స్వతంత్రులుగా పోటీ చేసిన ఇమ్రాన్ మద్దతుదారులు గణనీయమైన సంఖ్యలో పార్లమెంటులోకి ప్రవేశించారు. ప్రజల్లో ఇమ్రాన్ పట్ల అంతకంతకూ ఆదరణ పెరుగుతున్నదనడానికి తాజా నిరసనలే నిదర్శనం. పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థ సంక్షోభంలో పడడానికి ఏ ఐఎంఎఫ్ విధానాలు కారణమో వాటినే మరింతగా అమలు చేయడానికి షెహబాజ్ ప్రభుత్వం పూనుకుంది. 700 కోట్ల డాలర్ల రుణం కోసం ఐఎంఎఫ్‌తో తిరిగి ఒప్పందం కుదుర్చుకుంది. ఈ విధానాలు పాక్ ఎదుర్కొంటున్న అధిక ధరలు, తీవ్ర రూపం దాల్చిన నిరుద్యోగం వంటి సమస్యలను ఏమాత్రం పరిష్కరించలేకపోయాయి. దీంతో ప్రజలు అసంతృప్తితో వీధుల్లోకి వస్తుండడంతో ప్రభుత్వం వీటిని నిరంకుశంగా అణచివేసేందుకు యత్నిస్తున్నది. ఇమ్రాన్ జైలులో నుండి ఇచ్చిన పిలుపునకు ఇంత పెద్దయెత్తున జనం స్పందించడానికి ఇది కూడా ఒక ముఖ్యకారణం. 'నా శత్రువు నోరు విప్పకుండా చేయగల బలం, బలగం, అధికారం నాకు ఉన్నప్పటికీ అతను తన అభిప్రాయాలను వెల్లడించే స్వేచ్ఛను నేను హరించను. చివరికి అతని మాటలు నాపై విమర్శలైనా సరే! అదే ప్రజాస్వామ్యం' అని అబ్రహాంలింకన్ అన్న మాటలు పాక్ పాలకుల చెవికెక్కుతాయా? నిరసనకారుల వాణి విని పరస్పర చర్చల ద్వారా సమస్యను సామరస్యంగా పరిష్కరించుకోడానికి ప్రభుత్వం, సైన్యం సిద్ధం కావాలి. లేకుంటే తరువాత జరిగే పరిణామాలకు వారే బాధ్యత వహించాల్సి ఉంటుంది. ఇటీవల కాలంలో బంగ్లాదేశ్, శ్రీలంకలో పరిణామాలు పాక్ పాలకులకు ఒక హెచ్చరిక కావాలి.

మంచి మాట

జ్ఞానం వంశపారంపర్యంగా వచ్చేది కాదు. దానిని ఎవరికివారు సంపాదించుకోవాల్సిందే.

- స్టీవ్ జాబ్స్

కృత్రిమ మేధ ప్రపంచాన్ని శాసిస్తుందా?

విశ్లేషణ



> **కృత్రిమ మేధ మహా చెడ్డదనో, పనికిమాలినదనో చెప్పడం నా ఉద్దేశ్యం కాదు. ఆ సాధనాలకు ఉన్న పరిమితులను గుర్తెరిగి సహాయకంగా వాడుకుంటే తప్పనిసరిగా ప్రయోజనాలు సమకూరుతాయి. అయితే కృత్రిమ మేధ పరిశ్రమ, ఆ సాధనాల చుట్టూ శృతి మించి అల్లుతున్న మీడియా ప్రచారం మాత్రం స్వార్థ ప్రయోజనాల రీత్యా చేపట్టినదే. కృత్రిమ మేధ మానవాళి సమస్యలను పరిష్కరించే పరమాద్భుతం ఏమీ కాదు. సైన్స్ ఫిక్షన్ సినిమాల్లో చూపించినట్లు ప్రపంచంలో ఉన్న ఉద్యోగాలన్నీ ఊడ్చుకు పోయేంత శక్తివంతమైనదీ కాదు. కృత్రిమ మేధ మానవాళిని బానిసలుగా చేసేదో, వినాశనం కావించేదో కాదు. అది ఎప్పటికీ సాధ్యపడేది కాదు. కృత్రిమ మేధ సాధనాలను శల్యపరీక్షలకు గురిచెయ్యకుండా, సరైన పర్యవేక్షణ లేకుండా వినియోగించడం మాత్రం ప్రజలను నష్టాలకు గురిచేస్తుంది. న్యాయబద్ధమైన వారి హక్కులు, సదుపాయాలకు భంగం వాటిల్లుతుంది.**

మనలో చాలా మంది కృత్రిమ మేధ సాధనాలైన (టూల్స్) ఛాట్ జి.పి.టి, డాల్-ఇ, మిడ్ జర్నీ వంటివి ఉపయోగించి, వాటి పని తీరు చూసి మతిపోయేంత రీతిలో ఆశ్చర్యపోయుంటాం. ఛాట్ జి.పి.టి ని వినియోగిస్తుంటే అచ్చం మరో సజీవ మానవుడితో సంభాషిస్తున్న అనుభూతికి లోనవుతాం. మనం అడిగిన ఏ ప్రశ్నకైనా బదులు ఇస్తుంది. సంక్షిప్త అంశాలను తేలిక పదాలతో అర్థమయ్యేలా వివరిస్తుంది. షేక్స్పియర్‌లా కవిత్వం అల్లుతుంది. వచనం రాస్తుంది. వ్యాసాలు, హోంవర్క్, అసైన్‌మెంట్లు ఇలా ఇదీ అదనీ కాదు. అన్నింటా మనకు సహకరిస్తుంది. డాల్-ఇ, మిడ్ జర్నీలను వినియోగించి మనం ఇచ్చిన సూచనల ఆధారంగా అద్భుతమైన చిత్రాలు రూపొందించవచ్చు. మనలో కళా నైపుణ్యాలు లేకపోయినా అద్భుతమైన కళాకారుడి అవతారం ఎత్తవచ్చు. కృత్రిమ మేధ సాధనాలు లా, మెడిసిన్, లెక్కల పరీక్షలు పెడితే విజయవంతంగా నెగ్గుకొచ్చాయన్న వార్తా కథనాలు వెలువడ్డాయి. వైద్య పరిశోధనా పత్రికల కోసం రూపొందించిన నివేదికలు మనుషులు రూపొందించినవే అన్నంతగా శాస్త్రవేత్తలను నమ్మించాయి. కృత్రిమ మేధ చుట్టూ నిరంతరాయంగా మీడియా సృష్టిస్తున్న ప్రచారపటాటోపం మూలంగా ఈ నూతన సాంకేతిక విప్లవంతో గతంలో ఎన్నడూ లేనంతగా మన జీవితాలు మారిపోనున్నాయనే అభిప్రాయం జనాల్లో పాదుకుంటున్నది.

బప్పా సిన్హా

మనుషులకు ఉండేంత మేధస్సుగల ఈ యంత్రాలు మనుషులు చెయ్యగలిగిన పనులన్నీ చేసేస్తూ వివిధ రకాల ఉపాధి అవకాశాలను కొల్లగొట్టేసి మనల్ని పనికిమాలిన వాళ్ళుగా మార్చేస్తాయన్న సాధారణ అభిప్రాయం జనంలో ప్రబలిపోయింది. కృత్రిమ మేధతో కూడిన ఆటోమేషన్ (యాంత్రీకరణ) ద్వారా లక్షలాది ఫ్యాక్టరీ ఉద్యోగాలు పోతాయని, అలాగే జర్నలిస్టులు, రచయితలు, ఉపాధ్యాయులు, సాఫ్ట్‌వేర్ ప్రోగ్రామర్లు, డాక్టర్లు వంటి వృత్తి నిపుణుల అవసరం లేకుండా పోతుందని ఇప్పటికే టన్నుల కొద్దీ వ్యాసాలు వచ్చాయి.

కృత్రిమ మేధ సాధనాలు అద్భుతాలే కావచ్చుగాక, కానీ అవి నిజంగానే అంత తెలివైనవా? ఛాట్ జి.పి.టి నిజంగానే మనం వేసిన ప్రశ్నలను అర్థం చేసుకుని, మనం లేవనెత్తిన అంశాలను అవలోకించి స్పందిస్తుందా? కళాకారులు తమ సృజనాత్మక శక్తితో రూపొందించే చిత్రాలు, రాసే కవిత్వం సృష్టించేటపుడు మనిషిలా ఆలోచిస్తాయా? కృత్రిమ మేధ సృష్టికర్తల సహా చాలామంది ఇప్పటికే ఇవి మానవ మేధస్సు వంటి లక్షణాలు కలిగి ఉన్నాయని ప్రకటించేశారు. కృత్రిమ మేధస్సు సాధనాలు మానవ మేధస్సుతో సమానంగా గానీ, దాన్ని దాటిపోయి ఏకైక అత్యుత్తమ సాధనాలుగా మారడానికి ఎంతోకాలం పట్టదన్న వాదన కూడా చేస్తున్నారు. ఈ వాదనలకు మనం మోసపోవాల్సిన అవసరం లేదు.

వాస్తవానికి ఈ కృత్రిమ మేధ సాధనాలు మానవ మేధస్సుకు దరిదాపుల్లో లేవు. ప్రస్తుతం వీటిపై కొనసాగుతున్న పరిశోధనలు సమీప భవిష్యత్తులో మానవ మేధస్సుతో సరితూగగల వ్యవస్థను సృష్టించలేవు. అవి రూపొందించే పాఠాలు, సందేశాలు, చిత్రాలు, ఆఖరికి 'కోడ్'లను కూడా అర్థం చేసుకునే పరిజ్ఞానం కానీ, వాటి మీద పట్టుగానీ ఈ సాధనాలకు ఉండవు. కృత్రిమ మేధ ప్రధానంగా ఇప్పటికే ఇంటర్నెట్‌లో అందుబాటులో ఉన్న సమాచారం, చిత్రాల మీద ఆధారపడి పని చేస్తుంది. అందుబాటులో ఉన్న సమాచారానికి సంబంధించిన గణాంక ధోరణుల సాయంతో ఏ పదం తర్వాత ఏ పదం, ఏ విభక్తి తర్వాత ఏ వాక్యం రావాలో గ్రహిస్తుంది. అవి రూపొందించే వాక్యాలు, చిత్రాలు, పాఠాలు అన్నీ ఈ గణాంక ధోరణుల ఆధారంగా కలగాపులగం చేసి కొత్తగా మనకు అందివ్వడంతో ఈ సాధనాలకు ఆ యా విషయాల మీద చాలా పట్టు ఉందని భ్రమపడతాం.

అంటే ఈ సాధనాలు పనికిమాలినవనో, గొప్ప ఆవిష్కరణలు కాదనో చెప్పడం నా ఉద్దేశ్యం కాదు. మన పనిలో ఇవి చాలా గొప్పగా ఉపకరిస్తాయి. కాకపోతే వాటి మేధస్సు మీద అతిగా ఆధారపడితే అది పొరపాటు ధోరణులకు దారితీస్తుంది. ఒక్కోసారి వినాశకర ఫలితాలు దాపురిస్తాయి. ఉదాహరణకు మన సెల్‌ఫోన్లలో 'ఆటో కలెక్ట్', 'ఆటో కంప్లీట్' అన్న ఫీచర్లు ఉంటాయి. మనం ఏదన్నా టైప్ చెయడానికి పూర్తిగా వాటి మీదే ఆధారపడితే అది ఇచ్చే సలహాలు పొరబాటు అర్థాలకు దారితీసే అవకాశం ఉంటుంది. కాబట్టి స్వయంగా మనం దానిని సరిచూసుకోవాల్సి ఉంటుంది. తప్పులు సరిదిద్దుకోవాల్సిన అవసరం ఉంటుంది. మనం ఈ ఫీచర్లను వాడుతున్నంత మాత్రాన అవి 'తెలివైనవి' అనుకోగలమా. కృత్రిమ మేధ సాధనాలన్నీ ఈ ప్రాతిపదికన అభివృద్ధి చేసినవే. మనం రూపొందించిన వ్యాసాలలో పదబంధాలలో మార్పులు, సంక్లిష్టంగా ఉన్న వాక్యాలను సాధారణీకరించడం సంక్షిప్తం చెయ్యడం వంటి పనులకు ఛాట్ జి.పి.టి ఉపయోగపడుతుంది. అంతే తప్ప సాధికారిక సమాధానాలు ఇచ్చే శక్తి వాటికి ఉండదు. మానవ మేధస్సుతో సృజించే రచనలకు ఎంత మాత్రం సరిసాటి కావు. అలాగే కోడ్ రాయడానికి అందుబాటులో ఉన్న కోపైలట్ వంటి వాటికి కూడా పరిమితులు ఉన్నాయి. ఇది రూపొందించిన కోడ్‌ను సమీక్షించకుండా ఎవరూ ఏ కోడ్‌నూ వినియోగంలోకి తీసుకురాలేరు. ఇవాళా రేపు కార్పొరేట్ వ్యాపార వాణిజ్య సంస్థలు మానవ వనరుల మీద చేసే ఖర్చు ఎప్పటికప్పుడు తగ్గించుకోవాలనే సంస్కృతికి అలవాటు పడ్డాయి. ఇందులో భాగంగానే అవకాశం ఉన్న ప్రతి చోటా ఉద్యోగులను తొలగించి ఈ సాధనాలను వినియోగిస్తున్నాయి. అయితే వీటి మీద సరైన పర్యవేక్షణ లేని మూలంగా పొరపాట్లు దొర్లే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. అలాగే ఈ కృత్రిమ సాధనాలను వినియోగించి తప్పుడు సమాచారం సృష్టించడం, డీప్-ఫేక్ వీడియోలు తయారు చేయడం వంటి హానికర ధోరణులకు పాల్పడే అవకాశాలు ఉన్నాయి. కాబట్టి వీటి పట్ల తగు జాగ్రత్త వహించాలి.

కృత్రిమ మేధ ద్వారా సృష్టించే కళలు, సాహిత్యం, సినిమాల పట్ల నైతిక విలువల ఆందోళనలూ ఉన్నాయి. కృత్రిమ మేధ సాధనాల ద్వారా ఒక కళాకారుడి సృజనాత్మక కళా సృష్టి ధోరణులను ఆధారంగా చేసుకుని చిత్రాలు రూపొందించవచ్చు. కానీ ఇది మేధో చౌర్యం కిందకు వస్తుంది.

ఇప్పటి వరకు మనం చర్చించిన కృత్రిమ మేధ ప్రోగ్రామ్‌లన్నీ జనరేటివ్ ఎ.ఐ కోవ కిందకు వస్తాయి. ఇవిగాక మరికొన్ని కృత్రిమ మేధ సాధనాలున్నాయి. వీటి ఆధారంగా అంచనాలు, నిర్ణయాలు రూపొందిస్తారు. ఈ ప్రోగ్రామ్‌లు గత సమాచారం ఆధారంగా భవిష్యత్తు పరిణామాల మీద ఒక అంచనాను అందిస్తాయి. ఇప్పటికే వీటిని ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలలో ప్రభుత్వ, ప్రైవేటు కార్యకలాపాల్లో విరివిగా వాడుతున్నారు. అయితే ఈ ఎ.ఐ నిర్ణయం తీసుకునే విధానాలలో తప్పుల మూలంగా చాలామందికి న్యాయంగా పరిష్కారం కావాల్సిన ఇన్సూరెన్స్ క్లెయిమ్‌లు, మెడికల్ క్లెయిమ్‌లు నిరాకరించబడడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందకుండా చేసిన దృష్టాంతాలు అనేకం వెలుగులోకి వచ్చాయి. అమెరికాలో ఎ.ఐ ఆధారంగా చేసిన నిర్ణయాల మూలంగా ఆ దేశంలోని మైనార్టీలు దీర్ఘకాలం కారాగార శిక్షలు అనుభవిస్తున్న వైనం బట్టబయలయ్యింది. పిల్లలకు సరైన పోషకాహారం అందించడం లేదనే తప్పుడు సమాచారం ఆధారంగా అనేక మంది తల్లిదండ్రులకు వారి బిడ్డల మీద ఉండే హక్కులకు దూరం చేశారు. ప్రజలకు వైద్య సదుపాయాలు అందకుండా పోయిన సందర్భాలూ ఉన్నాయి. ఈ కృత్రిమ మేధ సాధనాలకు...నిర్ణయాలు తీసుకునేందుకు అనువుగా...అందుబాటులో ఉంచిన సమాచారం శాస్త్రీయంగా నియంత్రించినది కాకపోవడమే ఇందుకు కారణం. ఈ సాధనాలు చేసే నిర్ణయాలకు ఉన్న ప్రాతిపదికలను బహిరంగంగా వెల్లడించడం లేదు. అందుకే ఇవి చేసే నిర్ణయాలు ఏకపక్షంగా, పారదర్శక లేమితో ఉంటున్నాయి. పౌరుల, ఖాతాదారుల న్యాయమైన హక్కులను నిరాకరించడానికి ప్రభుత్వాలు, ప్రైవేటు కార్పొరేట్ సంస్థలూ ఈ సాధనాలను వాడుతున్నాయనేది బహిరంగ రహస్యమే.

ఈ కృత్రిమ మేధ రూపొందించిన ఆల్గరిథమ్ మీద ఆధారపడి సామాజిక మాధ్యమాల్లో ఏ అంశాన్ని ప్రముఖంగా చలామణి చెయ్యాలో నిర్ణయిస్తున్నారు. అలాగే అభ్యంతరకర చిత్రాలు, పోస్టులను తొలగించడానికి వీటి సహకారం తీసుకుంటున్నారు. కానీ వాస్తవానికి అసంబద్ధ, విద్వేషపూరిత సమాచారాన్ని కనుగొని నిలవరించడంలో ఈ ఆల్గరిథమ్ విఫలమయ్యిందని ఈ మధ్యకాలంలో స్పష్టంగా తెలిసి వచ్చింది. ప్రభుత్వాలకు నొప్పి కలిగించే రాజకీయ అంశాలను తొక్కిపెడుతున్నాయి. ఇది 'కంటెంట్ మోడరేషన్' పేరిట సెన్సార్‌కి పాల్పడడమే. సామాజిక మాధ్యమాల్లో 'ఫేక్ న్యూస్' (తప్పుడు సమాచారం) ఎంతటి ఉత్పాతం సృష్టిస్తుందో మనం నిత్యం చూస్తున్నాం.

మరయితే కృత్రిమ మేధతో తయారైన మరమనుషులు-రోబోట్లు పారిశ్రామిక కార్మికులకు ఉద్వాసన పలకడం లేదా? వాస్తవిక ప్రపంచంలో మానవులు చేసే భౌతిక శ్రమ సంక్లిష్టంగా, బహు ముఖంగా, ఓ క్రమపద్ధతి లేకుండా, ఊహింపనలవికాని పరిస్థితులలో కూడా కొనసాగుతుంది. ఇది కేవలం అధ్యయనం ద్వారా సమకూరదు. సాధన కావాలి. రోబోట్లు మహా అయితే ఆటోమొబైల్ పరిశ్రమల్లో ఏకరీతిగా ఉండే 'అసెంబ్లింగ్' పనులు చేపట్టడానికి ఉపయోగపడతాయి. డ్రైవర్ రహిత కార్ల గురించి ఎంతకాలం నుంచి ఊదరగొడుతున్నారు! ఎన్నెన్ని నిధులు ఖర్చు చేస్తున్నారు! కానీ పూర్తిగా యంత్రం మీద ఆధారపడి వాహనం నడపడం అనేది సమీప భవిష్యత్తులో సాధ్యపడేలా లేదు. అందరూ ఊహించినట్లు కృత్రిమ మేధ ద్వారా శారీరక శ్రమ చేసే 'బ్లూ కాలర్' ఉద్యోగాలకు నష్టం వాటిల్లడానికి బదులు మేధోశ్రమ చేసే భాషా అనువాదకులు, ఉపన్యాసాలను అక్షరీకరించే పనులు, కాల్‌సెంటర్ ఉద్యోగాలు బలవుతున్నాయి.

కృత్రిమ మేధ మహా చెడ్డదనో, పనికిమాలినదనో చెప్పడం నా ఉద్దేశ్యం కాదు. ఆ సాధనాలకు ఉన్న పరిమితులను గుర్తెరిగి సహాయకంగా వాడుకుంటే తప్పనిసరిగా ప్రయోజనాలు సమకూరుతాయి. అయితే కృత్రిమ మేధ పరిశ్రమ, ఆ సాధనాల చుట్టూ శృతి మించి అల్లుతున్న మీడియా ప్రచారం మాత్రం స్వార్థ ప్రయోజనాల రీత్యా చేపట్టినదే. కృత్రిమ మేధ మానవాళి సమస్యలను పరిష్కరించే పరమాద్భుతం ఏమీ కాదు. సైన్స్ ఫిక్షన్ సినిమాల్లో చూపించినట్లు ప్రపంచంలో ఉన్న ఉద్యోగాలన్నీ ఊడ్చుకు పోయేంత శక్తివంతమైనదీ కాదు. కృత్రిమ మేధ మానవాళిని బానిసలుగా చేసేదో, వినాశనం కావించేదో కాదు. అది ఎప్పటికీ సాధ్యపడేది కాదు.

కృత్రిమ మేధ సాధనాలను శల్యపరీక్షలకు గురిచెయ్యకుండా, సరైన పర్యవేక్షణ లేకుండా వినియోగించడం మాత్రం ప్రజలను నష్టాలకు గురిచేస్తుంది. న్యాయబద్ధమైన వారి హక్కులు, సదుపాయాలకు భంగం వాటిల్లుతుంది.

/ వ్యాసకర్త 'ఫ్రీ సాఫ్ట్‌వేర్ మూవ్‌మెంట్ ఆఫ్ ఇండియా' సభ్యుడు /

అభిప్రాయం

'వక్ఫ్' సవరణ బిల్లు
ఆస్తులను దుర్వినియోగ పరచడానికేనా?

కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం (2014) వచ్చాక ముస్లిం మైనార్టీ వర్గాలలో అభద్రతా భావం పెరిగింది. ముస్లింల చట్టాల సవరణ, కొత్త చట్టాల పేరుతో భయాందోళనలకు గురి చేసే పరిస్థితులు ఆ సమాజాన్ని తీవ్ర ఆందోళనకు, కలవరానికి గురి చేస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఏకరూప పౌరస్మృతి (యుసిసి)ని బిజెపి తెర మీదకు తీసుకువచ్చింది. రెండో విడత అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న జార్ఖండ్‌లో ప్రచారం సందర్భంగా యుసిసి ని అమలు చేసి తీరుతామని ఇప్పటికే కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా ప్రకటించారు. ఇప్పుడు ముస్లింల ఆచార వ్యవహారాలు, సంస్కృతిపై దాడి మొదలు పెట్టింది.

అవి ఒక్కరి ఆస్తులు కావు..

ఏకరూప పౌరస్మృతి అనేది చాలా సున్నితమైన అంశం. దీనిపై ఏమాత్రం తొందరపాటు పనికిరాదు. దేశంలోని అన్ని రాజకీయ పార్టీలతో ముందుగా సంప్రదింపులు జరపాలి. ఏకాభిప్రాయం వచ్చాకే యుసిసి మీద నిర్ణయం తీసుకోవలసి ఉంటుంది. ఇటీవల వక్ఫ్ ఆస్తులపై కేంద్రంలోని బిజెపి సర్కార్ కన్నేసింది. వక్ఫ్ ఆస్తులను ప్రతికూలంగా చూపించడానికి ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం చేయాల్సిందంతా చేసింది. వాస్తవానికి వక్ఫ్ ఆస్తులు అంటే ఏ ఒక్కరి వ్యక్తిగత ఆస్తులు కావు. యావత్ ముస్లిం సమాజానికి సంబంధించిన ఆస్తులు. వీటిని సంరక్షించడానికి ఓ చట్టం ఉంది. అదే వక్ఫ్ చట్టం.

కనీస సమాచారం లేకుండానే....

మన దేశంలో కొన్ని దశాబ్దాల నుంచి ఈ చట్టం అమలులో ఉంది. ముస్లిం సమాజం మేలు కోసం గతంలో ముస్లిం చక్రవర్తులు, నవాబులు, దాతృత్వంగల పెద్దలు దానం ఇచ్చిన భూములు అవి. వీటిపై వచ్చే ఆదాయాన్ని దర్గాల నిర్వహణతో సహా ముస్లింల ధార్మిక కార్యక్రమాలకు, విద్య, వైద్య సేవలకు ఉపయోగించాల్సి ఉంటుంది. వ్యక్తిగతంగా ఏ ముస్లిం ప్రముఖుడికో ధారాదత్తం చేసే అవకాశాలు వక్ఫ్ చట్టంలో ఏమాత్రం వుండవు. నూటికి నూరు శాతం సమూహ ప్రయోజనాలే లక్ష్యంగా ఉంటాయి. ఇంతటి పటిష్టమైన వక్ఫ్ చట్టంలో ఇటీవల కీలక మార్పులు తీసుకువచ్చే దిశగా వక్ఫ్ చట్టం సవరణ బిల్లును కేంద్ర ప్రభుత్వం అకస్మాత్తుగా లోక్‌సభలో ప్రవేశపెట్టింది. ఇంతటి కీలకమైన సవరణ బిల్లును సభలో ప్రవేశపెట్టే ముందు సభ్యులకు ముందస్తు సమాచారం ఇవ్వాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై లేదా? దీనిని కూడా పట్టించుకోలేదు కేంద్రం.

భూములు లాక్కోవడానికేనా?

ముస్లిం సమాజానికి చెందిన ఆర్థిక మూలాలను దెబ్బ తీసే కుట్ర ఈ సవరణ బిల్లులో దాగి ఉంది. ఈ సవరణ బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందితే పర్యవసానాలు దారుణంగా ఉంటాయి. అందుకే ఈ బిల్లును రాజ్యాంగంపై దాడిగానే భావించాలి. నిధులు లేక ముస్లిం ధార్మిక సంస్థలు తమ రోజువారీ కార్యక్రమాలు కూడా నిర్వహించు కోలేకపోతాయి. దేశంలోని దర్గాలతో పాటు ముఖ్యమైన జాన్ పహాడ్, అజ్మీర్ వంటి పేరొందిన దర్గాలు కూడా బిచ్చమెత్తుకునే పరిస్థితులు ఉత్పన్నమవుతాయి. ఒకవైపు హిందూత్వ ఎజెండాతో ముస్లింలపై రాజకీయంగా దాడి చేస్తున్న కేంద్ర ప్రభుత్వం మరోవైపు దర్గాల నిర్వహణకు ఉపయోగపడే ఇనాం భూములను లాక్కోవడానికి పకడ్బందీ వ్యూహం వేసిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

వక్ఫ్ బోర్డులో ముస్లిమేతరులా ?

వక్ఫ్ బోర్డు అనేది మౌలికంగా ముస్లింలకు సంబంధించిన అంశం. అయితే బోర్డుల్లో ముస్లిమేతరులను సభ్యులుగా చేర్చేలా తాజా చట్టంలో నిబంధనలు రూపొందించారు. ముస్లింల ధార్మిక సంస్థల పర్యవేక్షణను చూడాల్సిన వక్ఫ్ బోర్డులో ముస్లిమేతరులకు చోటు కల్పించడం ఏ విధంగా సమంజసమో బిజెపి నాయకత్వం వివరించాలి. వక్ఫ్ సవరణ బిల్లు, 2024లోని నోట్ 1, క్లాజ్ 9, 11 ప్రకారం ప్రతి వక్ఫ్ బోర్డులో ఇద్దరు ముస్లిమేతర సభ్యులను తప్పనిసరిగా చేర్చాలని వాదించడం మత స్వేచ్ఛ హక్కును తీవ్రంగా ఉల్లంఘించడం కాదా? 1995 వక్ఫ్ చట్టం భారతదేశంలో వక్ఫ్ ఆస్తులకు సంబంధించిన వివాదాలను పరిష్కరించేందుకు, రాష్ట్ర ప్రభుత్వాలు ఒక ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేయాలని నిర్దేశించింది. వక్ఫ్ ఆస్తి హోదాపై వివాదం తలెత్తిన సందర్భంలో, 1995 చట్టంలోని సెక్షన్ 7(1) ట్రిబ్యునల్ తీర్పు అంతిమంగా ఉంటుందని తెలిపింది. కానీ ఇప్పుడు ఈ చట్టానికి సవరణలు తెచ్చి పూర్తిగా ముస్లిం సమాజం మత స్వేచ్ఛ హక్కు హరించివేస్తుందని, అందులో భాగంగానే ఎన్డీయే ప్రభుత్వం ఈ దుర్మార్గానికి తలపెడుతోందని భావించవచ్చా?



వక్ఫ్ చట్టం లక్ష్యం...

వక్ఫ్ బోర్డుల సాధికారత లక్ష్యంతో 1954లో వక్ఫ్ చట్టాన్ని ప్రవేశపెట్టింది అప్పటి కేంద్ర ప్రభుత్వం. ఆ తర్వాత 1995, అలాగే 2013లో వక్ఫ్ చట్టాన్ని సవరించారు. అయితే వాస్తవానికి వక్ఫ్ ఆస్తులు ముస్లిం సమాజం అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాయి. మసీదులు, మదర్సాలు, విద్యా సంస్థలు, శ్మశాన వాటికలు, ఆరోగ్య సంరక్షణ సౌకర్యాల స్థాపనకు దోహదపడ్డాయి. ఇది ఎవరూ కాదనలేని సత్యం. ఇలా ముస్లింల ప్రయోజనాలకు ఉపయోగపడాల్సిన ఆస్తులను దుర్వినియోగ పరచడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం సవరణ చట్టం తీసుకొస్తున్నప్పుడు రాజ్యాంగ పరిరక్షణ కోరుకునే శక్తులన్నీ ఒక్కటై ప్రతిఘటించాలి.

- జలీల్ ఖాన్

వ్యాఖ్య

ట్రంప్ - పన్ను బెదిరింపులు!

ఇల్లలకగానే పండగ కాదు. అలాగే వర్తమాన ప్రపంచీకరణ యుగంలో ఎవరైనా ఏకపక్షంగా వ్యవహరిస్తామంటే కుదరదు. దెబ్బకు దెబ్బ తీసే రోజులివి. తాను అధికారానికి వచ్చిన తొలి రోజే చైనా, మెక్సికో, కెనడాల నుంచి దిగుమతి చేసుకొనే వస్తువులపై పది, ఇరవై అయిదు శాతాల చొప్పున పన్ను విధిస్తానని రెండవసారి ఎన్నికైన అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రకటించాడు. తాము కూడా చేయాల్సింది చేస్తామని ఈ దేశాలు ఆ పెద్దమనిషికి స్పష్టం చేశాయి. వైట్‌హౌస్‌లో కొలువు తీరేందుకు ఇంకా యాభై రోజులకు పైగా గడువు ఉంది. ఈ లోగా ఈ మూడు, ఇతర దేశాలను కూడా లొంగదీసుకొని సాధ్యమైనంత మేరకు తమ కార్పొరేట్లకు లబ్ధి చేకూర్చాలన్నది ట్రంప్ ఎత్తుగడ. అందువలన అప్పటి వరకు ఈ వ్యవహారంలో దోబూచులాటలు నడుస్తాయి. గత అనుభవాన్ని బట్టి ఎవరూ తెగే దాగా లాగే అవకాశం లేదు. ఈ లోగా ఎవరి తురుపు ముక్కలను వారు ప్రయోగిస్తారు. విదేశాల మీద నుంచి దిగుమతి చేసుకొనే వస్తువులపై ఏ దేశమైనా సుంకం విధిస్తే ఆ మేరకు తమ వినియోగదారులపై భారాలు మోపాలి లేదా జనం నుంచి వ్యతిరేకత వస్తుందనుకుంటే ఆ మేరకు ప్రభుత్వాలు భరించాల్సి ఉంటుంది.

2023 వివరాలను పరిశీలించినపుడు చైనా, మెక్సికో, కెనడాల నుంచి అమెరికా దిగుమతి చేసుకున్న వస్తువుల విలువ 1.2 లక్షల కోట్ల డాలర్లుగా తేలింది. ఈ మొత్తంలో చైనా నుంచి 60 శాతం ఉంది. ట్రంప్ చెప్పినట్లుగా పన్ను విధిస్తే అమెరికాలోని ప్రతి కుటుంబం మీద 1,900 నుంచి 7,600 డాలర్ల వరకు భారం పడుతుంది. పర్యవసానంగా 1.4 నుంచి 5.1 శాతం వరకు ద్రవ్యోల్బణం పెరుగుతుందని ఆర్థిక నిపుణులు అంచనా వేశారు. తాము దిగుమతి చేసుకున్న వస్తువుల ధరలు పెరిగితే అంతిమంగా జనం నుంచే వసూలు చేస్తామని ఇప్పటికే వాల్‌మార్ట్ వంటి బడా సంస్థలన్నీ ప్రకటించాయి. మంచి తరుణం మించిపోతుంది, పాత స్టాకు ధర ఇది పన్ను పెరిగితే ఇంత అంటూ ఇప్పటికే అనేక సంస్థలు వినియోగదార్లను ఊరిస్తున్నాయి. చైనా నుంచి దిగుమతి చేసుకొనే ఎలక్ట్రానిక్ వస్తువు ధరలు పెద్ద మొత్తంలో పెరుగుతాయి. ట్రంప్ తొలిసారి అధికారంలో ఉన్నపుడు ప్రారంభించిన వాణిజ్య యుద్ధం విధించిన పన్నులు వినియోగదారుల మీద పెద్దగా ప్రభావం చూపలేదు గానీ, ఈ సారి అలా ఉండదని అంటున్నారు. చైనా నుంచి వినియోగ వస్తువులను ఎక్కువగా దిగుమతి చేసుకుంటుండగా మెక్సికో, కెనడాల నుంచి ఇంధనం సింహ భాగం ఉంది. దాని ధరలు పెరగటం అనివార్యం. అమెరికా దిగుమతి చేసుకొనే మొత్తం ఇంధన దిగుమతుల్లో కెనడా, మెక్సికోల నుంచి నాలుగో వంతు, ఖాద్య తైలాల్లో కెనడా నుంచి సగం ఉంది. వ్యవసాయ, గొడ్డు మాంస ఉత్పత్తులను, పొటాష్ ఎరువును కూడా ఈ రెండు దేశాల నుంచి అమెరికా పెద్ద మొత్తంలో దిగుమతి చేసుకుంటున్నది. అమెరికాలో విక్రయించే వంద చెప్పుల జతల్లో 99 విదేశాల నుంచి దిగుమతి చేసుకున్నవే, ఒక్క చైనా నుంచే 56 శాతం ఉన్నాయి. విదేశాల నుంచి దిగుమతి చేసుకొనే వస్తువులపై విధించే పన్నుతో కార్మికులకు సంక్షేమ కార్యక్రమాలను అమలు జరపవచ్చని, స్వదేశంలో ఉత్పత్తి పెంచటం ద్వారా ఉద్యోగ రక్షణ, కొత్త ఉపాధి కల్పించవచ్చని గతంలో ట్రంప్ అండ్ కో చెప్పిన కబుర్లకు ఎలాంటి విశ్వసనీయ ఆధారాలు లేవు.

దిగుమతి పన్ను విధించేందుకు ట్రంప్ చెప్పిన సాకులు తర్కానికి నిలిచేవి కాదు. మెక్సికో నుంచి అక్రమంగా వలసలు వస్తున్నారంటూ గతంలో ఆ దేశ సరిహద్దులో గోడ నిర్మించినప్పటికీ వలసలు ఆగలేదు, చైనా నుంచి మత్తుపదార్థాలు దిగుమతి అవుతున్నట్లు ఆరోపించాడు. ప్రపంచంలో ఏ దేశానికీ లేని నిఘా వ్యవస్థ ఉన్న అమెరికా అధినేత ఇలా మాట్లాడటం కుంటిసాకు, అమెరికన్లను వంచించటం తప్ప మరొకటి కాదు. పన్ను ప్రకటన తరువాత మెక్సికో, కెనడా అధినేతలతో ట్రంప్ ఫోన్ సంభాషణలు చేయటం బెదిరింపు-బుజ్జగింపు వ్యవహారం తప్ప మరొకటి కాదు. వాణిజ్య యుద్ధం ఎవరికీ మంచిది కాదు, తమ మంచితనాన్ని అలుసుగా తీసుకుంటే అనుభవిస్తారంటూ చైనా హెచ్చరించింది. గతంలో తమ వస్తువులపై విధించిన పన్నుకు ప్రతిగా అమెరికా ఎగుమతి చేసే సోయా, ఇతర వ్యవసాయ ఉత్పత్తులపై చైనా కూడా ప్రతి చర్యలు తీసుకుంది. ట్రంప్ పోయి బైడెన్, తిరిగి ట్రంప్ రాకతో తన ఎగుమతులకు ప్రత్యామ్నాయ మార్కెట్లను చూసుకుంటున్నది. అందువలన తన ఉడుత ఊపులకు బెదిరే దేశాలేవీ లేవన్నది ట్రంప్ ఎంతగా గ్రహిస్తే అన్ని దేశాలకూ అంత మంచిది.

- ఫీచర్స్ అండ్ పాలిటిక్స్

నాడు అయోధ్య.. నేడు సంభాల్

- రెండు ఘటనలకూ సారూప్యతలు
- హింస, కోర్టులలో పిటిషన్లతో హిందుత్వ శక్తుల వ్యూహాలు
- సర్వే సమయంలో సంభాల్ రణరంగం
- ముస్లిం సమాజమే టార్గెట్

సర్వేను వ్యతిరేకిస్తూ ఆందోళన చేపట్టిన వారిపై కాల్పులు జరుపుతున్న పోలీసులు (ఫైల్)

లక్నో : ఉత్తరప్రదేశ్‌లోని సంభాల్‌లో ఇటీవలి హింసాత్మక ఘటనలతో ఎప్పుడు ఏం జరుగుతుందో? అని భయాందోళన మేఘాలు అలరించాయి. ప్రస్తుత పరిస్థితులు అదే రాష్ట్రంలోని 'అయోధ్య'లో గతంలో చోటు చేసుకున్న హింసను, ఘటనలను గుర్తు చేస్తున్నాయి. రామ మందిర నిర్మాణం పేరుతో బాబ్రీ మసీదును కూల్చివేసిన హిందుత్వ శక్తులు.. ఇప్పుడు సంభాల్‌లోని షాహీ జామా మసీదును టార్గెట్ చేస్తున్నాయని విశ్లేషకులు అంటున్నారు. ఇందులో భాగంగానే అయోధ్యలోని ఫార్ములాను హిందుత్వ శక్తులు పాటిస్తున్నాయని చెప్తున్నారు. వారణాసిలోని జ్ఞానవాపి, మధురలోని షాహీ ఈద్గా కేసుల్లోనూ ఇదే సారూప్యతను చూడొచ్చని వారు అంటున్నారు. మసీదు ఉన్న ప్రాంతంలో ఆలయం ఉండేదంటూ మొదట కోర్టును ఆశ్రయించటం, ఆ తర్వాత సర్వేల కోసం న్యాయస్థానాలు ఆదేశించటం వంటివి ఇందులో కనిపిస్తాయని అంటున్నారు. ఇప్పుడు సంభాల్ మసీదు విషయంలోనూ ఇదే జరుగుతున్నదని విశ్లేషకులు చెప్తున్నారు.

రెండో సర్వేతో చెలరేగిన హింస

ఈనెల 24న షాహీ జామా మసీదులో అధికారుల సర్వే విషయమై అక్కడి స్థానికులు వ్యతిరేకించటం, ఆ తర్వాత పోలీసులు, నిరసనకారులకు మధ్య తీవ్ర ఘర్షణ పరిస్థితులు తలెత్తిన విషయం విదితమే. ఆందోళన చేస్తున్న స్థానికులను కట్టడి చేయటానికి పోలీసులు బాష్పవాయువు ప్రయోగించటమే గాక కాల్పులు సైతం జరిపారు. ఈ కాల్పుల్లో నలుగురు ముస్లింలు ప్రాణాలు కోల్పోయారు. స్థానికులు, పోలీసులతో మొత్తం 30 మందికి పైగా గాయాలైనట్టు సమాచారం.

ఆ తర్వాత ఈ అంశం దేశవ్యాప్తంగా తీవ్ర చర్చకు దారి తీసింది. రాజకీయంగానూ విమర్శలకు దారి తీసింది. ఈ హింసాత్మక ఘటనపై ఆందోళన వ్యక్తం చేసిన రాహుల్ గాంధీ..దీనికి బిజెపిదే బాధ్యత అని చెప్పారు. ఉత్తరప్రదేశ్‌లోని యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వంపై అక్కడి ప్రధాన ప్రతిపక్షమైన సమాజ్‌వాదీ పార్టీ (ఎస్‌పి) అధినేత అఖిలేశ్ యాదవ్ కూడా ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. అసలు ఘటనతోనే సంబంధం లేని తమ పార్టీ ఎంపీ జియాఉర్ రహ్మాన్, స్థానిక ఎమ్మెల్యే కుమారుడిపై కేసులు పెట్టటాన్ని తప్పుబట్టారు. కుట్రతో ఒక ప్రణాళిక ప్రకారం అల్లర్లు జరిగేలా చేసి, వారిపై కేసులు నమోదు అయ్యేలా చేసిందని యోగి సర్కారుపై ఎస్‌పి ఆరోపణ. అయోధ్య అంశంలోనూ ఇదే విధమైన హింస చెలరేగి, తీవ్ర ఉద్రిక్త పరిస్థితులకు దారి తీసిందని, ఇప్పుడు సంభాల్ కూడా అవే పరిస్థితులను ఎదురు చూస్తున్నదని విశ్లేషకులు చెప్తున్నారు.

జిల్లా యంత్రాంగంపై బాధిత కుటుంబాల ఆగ్రహం

అల్లర్ల సమయంలో స్థానిక జిల్లా యంత్రాంగం, పోలీసులు వ్యవహరించిన తీరుపై మృతుల కుటుంబ సభ్యులు, స్థానికులు ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. సర్వేపై వ్యతిరేకంగా నిరసన చేస్తున్న గుంపుపై పోలీసులు కాల్పులు జరిపారని అంటున్నారు. మసీదు మేనేజ్‌మెంట్ కమిటీ ఛైర్మెన్, లాయర్ జాఫర్ అలీ సైతం అధికారులు వ్యవహరించిన తీరును ఎత్తి చూపారు. మసీదులోని వాటర్ ట్యాంకును సబ్-డివిజనల్ మేజిస్ట్రేట్ ఖాళీ చేయించి, దానిని తనిఖీ చేయాలని చెప్పటంతో నిరసనకారుల్లో ఆందోళన వ్యక్తమైందని తెలిపారు. మసీదుల్లో తవ్వకాలు జరుపుతారేమోనని స్థానికులు భావించారని చెప్పారు.

సామాజిక మాధ్యమాల్లో పోలీసు కాల్పుల వీడియో వైరల్

పోలీసులు తుపాకులతో కాల్పులు జరుపుతున్నట్టువంటి కొన్ని వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావటం గమనార్హం. దీంతో, అధికారులు, పోలీసుల వాదనల పట్ల అనుమానాలను రేకెత్తిస్తున్నాయి. అయితే, ఈ వీడియోలకు సంబంధించి అధికారికంగా స్పష్టత రావాల్సి ఉన్నది. అయితే గుంపుపై కాల్పులు జరపాలని పోలీసు అధికారులు, జిల్లా మేజిస్ట్రేట్ చర్చించుకుంటున్న సమయంలో తాను ఉన్నానని జాఫర్ అలీ చెప్పారు. ఈ వ్యాఖ్యలు చేసిన కొన్ని గంటలకే పోలీసులు జాఫర్ అలీని కస్టడీలోకి తీసుకోవటం గమనార్హం. గుంపు కాల్పులు జరిపిందని పోలీసులు చెప్తున్నారని, అయితే నిరసనకారులు ఒకరినొకరు చంపుకుంటారని ఆయన అన్నారు. హింసాత్మక ఘటనల అనంతరం ఇప్పుడు ఈ వాదన సంభాల్‌లోని ముస్లిం సమాజంలో వినిపిస్తున్నది. పోలీసు వాదనల్లో లాజిక్ లేదనీ, తొందరపాటుగా సర్వేకు ఆదేశించి, నిర్వహించిన విధానం ముస్లిం సమాజాన్ని టార్గెట్ చేస్తున్నదనటానికి ఒక రుజువని అక్కడి స్థానికులు అంటున్నారు.

సర్వేపై సమాచారం కూడా లేదు..

అయితే, రెండో సర్వే కోసం నవంబర్ 24న అధికారులు మసీదు వద్దకు చేరుకోవటంతో సంభాల్‌లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ సర్వే గురించి తమకు సమాచారం లేదని స్థానికులు చెప్పారు. రెండోసారి సర్వే విషయంలో పోలీసులు, జిల్లా యంత్రాంగం అత్యుత్సాహం ప్రదర్శించినట్టు తెలిపారు.

నవంబర్ 19 నాటి సర్వే కంటే పెద్ద మొత్తంలో పోలీసులు మసీదు వద్ద మోహరించారని మసీదుకు దగ్గరలో నివసించే స్థానికుడు ఇష్తియాక్ హుస్సేన్ తెలిపారు. రెండో సారి జరిగిన సర్వే గురించి ఒకరోజు వరకే సమాచారం లేకపోవటంతో, ఏదో జరగబోతున్నదన్న ఆందోళన, భయం అందరిలో నెలకొన్నదని, దీంతో మసీదుకు వెళ్లే దారి పెద్ద జనంతో నిండిపోయిందని స్థానికులు తెలిపారు. రెండోసారి జరిగిన సర్వే సమయంలో హిందూ పిటిషనర్ల తరఫున 20 మంది మసీదులోకి వెళ్లారని, ముస్లిం సమాజం నుంచి జాఫర్ అలీ ఒక్కడే ఉన్నాడని చెప్పారు. హింసలో చనిపోయిన మృతుల బంధువులు తీవ్ర ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. తమ,తమ పిల్లలు, తల్లిదండ్రుల భవిష్యత్తు ఏంటని ప్రశ్నిస్తున్నారు.

గిరిజనుల బతుకుల్లో చిరునవ్వు

- స్మైల్ పథకం కింద భూమి, ఇళ్ల పట్టాల పంపిణీ
- కేరళలో వామపక్ష ప్రభుత్వ నిర్ణయం

తిరువనంతపురం : కేరళలో గిరిజనుల బతుకుల్లో చిరునవ్వులు చిందించేలా అక్కడి వామపక్ష ప్రభుత్వం ఆదర్శనీయమైన పథకాన్ని చేపట్టింది. 'ఆపరేషన్ స్మైల్' పేరిట రూపొందించిన ఈ పథకం కింద స్థానిక 'కొరగ' తెగకు చెందిన గిరిజనులకు భూమి పంపిణీ చేయాలని నిర్ణయించింది. కాసర్‌గోడ్ జిల్లాలోని కాసర్‌గోడ్, మంజేశ్వరం తాలుకాల్లో ఉండే కొరగ గిరిజనులకు భూమి పట్టాలు అందజేయనున్నారు. తొలి విడతలో 16 గ్రామాల్లో 193.557 హెక్టార్ల భూమిని గుర్తించి పంపిణీ చేయనున్నారు. ఈ నెల 30న కాసర్‌గోడ్ కలెక్టరరేట్‌లో 'ఆపరేషన్ స్మైల్'ను గిరిజన సంక్షేమ, అభివృద్ధి శాఖ మంత్రి ఒఆర్ కేలు, రెవెన్యూ శాఖ మంత్రి కె రాజన్ ప్రారంభించనున్నారు. ఇందులో భాగంగా సరైనరీతిలో పత్రాల ధ్రువీకరణ, మరణించినవారికి సంబంధించిన టైటిల్ డీడ్స్‌ను వారి వారసులకు బదలాయించడం వంటి భూ సమస్యలను కూడా పరిష్కరించనున్నట్లు కాసర్‌గోడ్ జిల్లా కలెక్టర్ కె ఇంబాశేఖర్ తెలిపారు. మూడు నెలల్లో ఈ ప్రాజెక్టును పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన చెప్పారు. 16 గ్రామాల్లోని 193.557 హెక్టార్ల భూమిని ఇందుకోసం గుర్తించినట్లు తెలిపారు. ఈ జిల్లాలో 539 కొరగ కుటుంబాలు ఉన్నట్లు అంచనా. ఇన్నాళ్లూ పట్టాలు లేకపోవడంతో ఇళ్ల నిర్మాణం, సాగు తదితరవాటికి సమస్యలుండేవి..ఇప్పుడు పట్టాల పంపిణీతో ఆ చిక్కులన్నీ తొలగిపోనున్నాయని ఆదివాసీలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

విక్రయ నోటీసు
మెసెర్స్.ఫాస్ట్‌లేన్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ (లిక్విడేషన్‌లో)
నమోదిత కార్యాలయం : 5-87-60, ఎటిఆర్ కాంప్లెక్స్, 1వ అంతస్తు, చైతన్య టెక్నో స్కూల్ ఎదురు, లక్ష్మీపురం, గుంటూరు-522007, ఆంధ్రప్రదేశ్.
లిక్విడేటర్ : శ్రీనివాస్ గుడ్లరావు
లిక్విడేటర్ చిరునామా : ఫ్లాట్ నం.201, బిఆర్స్ ప్రిన్సన్ అపార్టుమెంట్లు, సిబిఎమ్ కాంపౌండ్, విఐపి రోడ్డు, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530003.
ఇమెయిల్ ఐడి: fastlanecirp@gmail.com, సంప్రదించాల్సిన నం.: 8885524036

ఇ-వేలం
దివాలా మరియు దివాలా కోడ్ 2016 క్రింద స్వీకరించదగిన వస్తువుల అమ్మకం.
బిడ్ ముగింపు తేది : 11.12.2024, సా.4 గం.
వేలం తేది : 12.12.2024 (ప్రతీది 5 నిమిషముల అపరిమిత పొడిగింపులతో)

తేదీ ఏప్రిల్ 10, 2024న గౌరవనీయమైన నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, అమరావతి బెంచ్ ఐఎ (ఐబిసి)/118/2023 ద్వారా నియమించబడిన మెసెర్స్. ఫాస్ట్‌లేన్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ (లిక్విడేషన్‌లో) లిక్విడేషన్ ఎస్టేట్ భాగం యొక్క రాబడుల విక్రయం కోసం లిక్విడేటర్ ద్వారా సాధారణంగా ప్రజలకు నోటీసు ఇవ్వబడింది. ఇ వేలం ప్లాట్‌ఫారం **https://ncltauction.auctiontiger.net** వద్ద దిగువసంతకందారు ద్వారా విక్రయం జరుగుతుంది.

లాట్లు	అసెట్	రిజర్వుధర	ఇఎమ్‌డి ధర
లాట్ 1	యు ఎస్ టెక్నాలజీ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు ఆంధ్రప్రదేశ్ ఫైబర్ నెట్ కార్పొరేషన్ నుండి కంపెనీ మొత్తం రాబడులు	Rs.4,17,13,007/-	Rs.20,86,000
(లేదా)			
లాట్ 2	ఆంధ్రప్రదేశ్ ఫైబర్ నెట్ కార్పొరేషన్ నుండి కంపెనీ రాబడులు	Rs.2,02,74,438/-	Rs.10,14,000/-
లాట్ 3	యు ఎస్ టెక్నాలజీ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ రాబడులు	Rs.2,14,38,569/-	Rs.10,72,000/-

ఇ వేలం లాట్ సమయాలు

లాట్ 1	లాట్ 2	లాట్ 3
12:00 pm to 1:00 pm	01:00 pm to 02:00 pm	02:00 pm to 03:00 pm

ఇ వేలం బిడ్ పెరుగుదల విలువ

లాట్ 1	లాట్ 2	లాట్ 3
Rs. 10,00,000/-	Rs. 5,00,000/-	Rs. 5,00,000/-

1. వర్తించే విధంగా జిఎస్‌టి అదనంగా ఉంటుంది.
2. పైన జాబితా చేయబడిన రాబడుల వివరాలను కలిగి ఉన్న ఈ విక్రయ నోటీసు పూర్తి ఇ-వేలం ప్రక్రియ మెమోరాండం డాక్యుమెంట్‌తో చదువుతూ, ఆన్‌లైన్ ఇ-వేలం బిడ్ ఫారమ్ డిక్లరేషన్ మరియు ఇ-వేలం విక్రయానికి సంబంధించిన సాధారణ మరియు సాంకేతిక నిబంధనలు మరియు షరతులు **https://ncltauction.auctiontiger.net** వద్ద అందుబాటులో ఉన్నాయి.

శ్రీనివాస్ గుడ్లరావు
తేది : 28.11.2024 మెసెర్స్.ఫాస్ట్‌లేన్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ విషయంలో లిక్విడేటర్
ప్రదేశం : విశాఖపట్నం IBBI/IPA-001/IP-P02093/2020-2021/13333

బంగ్లాదేశ్‌లో మైనార్టీల రక్షణకు చర్యలు తీసుకోండి

- సిపిఎం పొలిట్‌బ్యూరో

ఇండియా న్యూస్ నెట్‌వర్క్-న్యూఢిల్లీ : బంగ్లాదేశ్‌లో హిందువులు, ఇతర మైనార్టీల పరిస్థితి ఆందోళనకరంగా కొనసాగుతోందని, వారి రక్షణకు చర్యలు తీసుకోవాలని సిపిఎం పొలిట్‌బ్యూరో కోరింది. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేసింది. బంగ్లాదేశ్‌లో మైనార్టీల భద్రతకు ముప్పు కలిగించే వివిధ సంఘటనలు జరుగుతున్నాయని, మతపరమైన విభజనను సృష్టించేందుకు ఛాందసవాద శక్తులు క్రియాశీలకంగా ఉన్నా, మతపరమైన దాడులను అరికట్టేందుకు బంగ్లాదేశ్ అధికారులు ఎలాంటి తీవ్రమైన చర్యలు తీసుకోలేదని విమర్శించింది. శాంతి, సామరస్యల కోసం బంగ్లాదేశ్‌లోని తాత్కాలిక ప్రభుత్వం ఆలస్యం చేయకుండా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేసింది. మరోవైపు బంగ్లాదేశ్ పరిస్థితికి సంబంధించి భారత్‌లోని హిందుత్వ శక్తులు క్రూరమైన, రాజకీయ లబ్ధితో కూడిన ప్రచారానికి పాల్పడుతున్నాయని పొలిట్‌బ్యూరో విమర్శించింది. భారత్‌లో ముస్లింలపై దాడులు చేసే ఈ శక్తులు ఇలాంటి ప్రచారానికి పాల్పడుతుండటం అనేక అనుమానాలకు తావుఇస్తుందని తెలిపింది. మతతత్వం ఆధారంగా చేసే విభజన రాజకీయాలు బంగ్లాదేశ్, భారతదేశానికి హానికరమని పొలిట్‌బ్యూరో తన ప్రకటనలో తెలిపింది.

మతపరమైన ప్రాంతాల్లో న్యాయ వివాదాలు ఆపండి

రాజస్థాన్‌లోని అజ్మీర్‌లో దర్గా క్రింద ఆలయం ఉందో లేదో నిర్ధారించడానికి సర్వేను నిర్వహించాలని కోరుతూ దాఖలైన పిటీషన్‌ను స్థానిక సివిల్ కోర్టు విచారణకు స్వీకరించడాన్ని సిపిఎం పొలిట్‌బ్యూరో తప్పుపట్టింది. కోర్టు నిర్ణయం అసంబద్ధమైనదని, చట్టపరంగా ఆమోదం కాదని పేర్కొంది. కోర్టు తీసుకున్న నిర్ణయం 1991 ఆరాధన స్థలాల (ప్రత్యేక నిబంధనలు) చట్టంలోని నిబంధనలకు విరుద్ధంగా ఉందని పొలిట్‌బ్యూరో పేర్కొంది. ఇప్పటికే ఈ చట్టాన్ని ఉల్లంఘించడం వలన సంభాల్‌లో మసీదు సర్వేపై లోపభూయిష్ట నిర్ణయం జరిగిందని, అది హింసకు దారి తీసిందని, చివరికి ఐదుగురు మరణానికి దారి తీసిందని విమర్శించింది. 2019 ఆయోధ్య తీర్పు సందర్భంగా ఆరాధన స్థలాల చట్టాన్ని సమర్థించిన సుప్రీంకోర్టు ఈ చట్టం ఉల్లంఘనలు నివారించేందుకు, మతపరమైన ప్రాంతాల్లో న్యాయ వివాదాలను ముగించేందుకు తక్షణమే జోక్యం చేసుకోవాలని కోరింది.

పురోభివృద్ధిలో దేశ రక్షణ రంగం

- రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

ఉదకమండలం : కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'మేక్ ఇన్ ఇండియా' కార్యాక్రమం కారణంగా దేశం వేగంగా వృద్ధి చెందుతోందని, ప్రత్యేకించి రక్షణ సాంకేతికత విషయాల్లో పురోభివృద్ధి చెందుతోందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గురువారం పేర్కొన్నారు. తమిళనాడులో నీలగిరి సమీపాన కూనూర్‌లోని వెల్లింగ్టన్‌లో డిఫెన్స్ సర్వీసెస్ స్టాఫ్ కాలేజ్ (డిఎస్ఎస్‌సి) జరిగిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా ప్రసంగించారు. డిఎస్ఎస్‌సిలో 28 దేశాలకు చెందిన 38 మంది అంతర్జాతీయ స్టూడెంట్ ఆఫీసర్లు కూడా వున్నారు. రక్షణ తయారీ కేంద్రంగా భారత్ అభివృద్ధి చెందుతోందని, ఈ విషయాన్ని ప్రపంచ దేశాలు గుర్తించాయని ఆమె అన్నారు. రక్షణ ఎగుమతుల్లో అగ్రగామిగా వుంటూ విశ్వసనీయమైన రక్షణ భాగస్వామిగా మారుతోందన్నారు. హెచ్ఎఎల్, డిఆర్‌డిఓ వంటి సంస్థలు కొత్త ప్రామాణికాలను రూపొందిస్తున్నాయన్నారు. ప్రస్తుతం వందకు పైగా దేశాలకు భారత్ రక్షణ పరికరాలను ఎగుమతి చేస్తోందన్నారు. త్రివిధ బలగాల్లో మరింత ఎక్కువ మంది మహిళా అధికారులు ప్రవేశించాలని ఆమె ఆకాంక్షించారు. అంతకుముందు వెల్లింగ్టన్‌లోని యుద్ధ స్మారకం వద్ద పుష్పగుచ్ఛాలుంచి ఆమె నివాళులు అర్పించారు.



వెల్లింగ్టన్‌లో యుద్ధవీరుల స్మారకం వద్ద నివాళులర్పిస్తున్న రాష్ట్రపతి ముర్ము

అణు జలాంతర్గామి నుండి బాలిస్టిక్ క్షిపణి ప్రయోగం

భారత నావికాదళంలోకి కొత్తగా తీసుకున్న అణు జలాంతర్గామి ఐఎన్ఎస్ అరిఘాత్ నుండి 3500 కిలోమీటర్ల దూరంలో లక్ష్యాన్ని ఛేదించగల కె-4 బాలిస్టిక్ క్షిపణిని గురువారం నేవీ ప్రయోగించింది. ఈ పరీక్షా ఫలితాలను విశ్లేషిస్తున్నట్ల రక్షణ వర్గాలు తెలిపాయి. ఆగస్టులో విశాఖపట్నంలోని షిప్ బిల్డింగ్ సెంటర్‌లో ఈ జలాంతర్గామిని నేవీలోకి తీసుకున్నారు. పూర్తి స్థాయిలో క్షిపణి ప్రయోగాన్ని చేపట్టడానికి ముందుగా నీటి అడుగున వేదికలపై నుండి క్షిపణిని ప్రయోగించే ట్రయల్స్‌ను కూడా డిఆర్‌డిఓ విస్తృతంగా చేపట్టింది.

పావరగ్రిడ్ పవర్‌గ్రిడ్

1) తూర్పు, పశ్చిమ మరియు దక్షిణ ప్రాంత రీజియన్‌లో **శ్రీకాకుళం ఏరియా పార్ట్-బిలో "ఈస్ట్ కోస్ట్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ మరియు ఎసిసి పవర్ ప్రాజెక్ట్స్ లిమిటెడ్ LTOA జనరేషన్ ప్రాజెక్ట్"** కింద ఆస్తుల సెంట్రల్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ (టర్మ్స్ అండ్ కండిషన్ ఆఫ్ టారిఫ్ రెగ్యులేషన్స్) 2024తో చదవగల సెంట్రల్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ (కండక్ట్ ఆఫ్ బిజిఎస్) రెగ్యులేషన్స్, 2013లోని రెగ్యులేషన్ 15 (1) (ఎ) మరియు రెగ్యులేషన్ 23 ప్రకారం ఎలక్ట్రిసిటీ యాక్ట్, 200లోని సెక్షన్ 79 (1) (డి)తో చదవగల సెక్షన్ 62 క్రింద టారిఫ్ నిర్ణయించుటకు ప్రకటన.

2) పైన పేర్కొన్న ట్రాన్స్‌మిషన్ సిస్టమ్ యొక్క లబ్ధిదారులు: (i) బీహార్ స్టేట్ పవర్ (హోల్డింగ్) కంపెనీ లిమిటెడ్, (ii) పశ్చిమ బెంగాల్ స్టేట్ ఎలక్ట్రిసిటీ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్, (iii) గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఒరిస్సా లిమిటెడ్., (iv) దామోదర్ వ్యాలీ కార్పొరేషన్, (v) విద్యుత్ శాఖ, సిక్కిం ప్రభుత్వం, గ్యాంగ్‌టక్, (vi) జార్ఖండ్ బిజిలీ విత్రన్ నిగమ్ లిమిటెడ్, (vii) మహారాష్ట్ర స్టేట్ ఎలక్ట్రిసిటీ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్, (viii) గుజరాత్ ఉర్జా వికాస్ నిగమ్ లిమిటెడ్, (ix) విద్యుత్ శాఖ- గోవా (x) DNHDD పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్, (xi) ఛత్తీస్‌గఢ్ స్టేట్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్, (xii) మహారాష్ట్ర స్టేట్ ఎలక్ట్రిసిటీ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్, (xiii) తమిళనాడు జనరేషన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్, (xiv) కేరళ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డ్ లిమిటెడ్, (xv)విద్యుత్ శాఖ, పాండిచ్చేరి ప్రభుత్వం, (xvi) ఈస్టర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ లిమిటెడ్, (xvii) ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్ యొక్క సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ, (xviii) ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్, (xix) సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ తెలంగాణ లిమిటెడ్, (xx) నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్, (xxi) బెంగళూరు ఎలక్ట్రిసిటీ సప్లై కంపెనీ లిమిటెడ్, (xxii) గుల్బర్గా ఎలక్ట్రిసిటీ సప్లై కంపెనీ లిమిటెడ్,ద(xxiii) హుబ్లీ ఎలక్ట్రిసిటీ సప్లై కంపెనీ లిమిటెడ్ (xxiv) మంగళూరు ఎలక్ట్రిసిటీ సప్లై కంపెనీ లిమిటెడ్ మరియు (xxv) చాముండేశ్వరి ఎలక్ట్రిసిటీ సప్లై కార్పొరేషన్ లిమిటెడ్.

3) టారిఫ్ వివరాలు:

ఎ) 2019-24 బ్లాక్ రూ.లక్షలలో

అసెట్ వివరాలు	E_COD	31.03.2024 నాటికి పూర్తిచేసిన విలువ	టారిఫ్	2019-20	2020-21	2021-22	2022-23	2023-24
అసెట్-1	13.11 2018	301286.96	ట్రూయింగ్ అప్ ఆధారంగా AFC సవరించబడింది	49244.33	48151.74	47044.56	46263.19	45588.12

బి) 2024-29 బ్లాక్ రూ.లక్షలలో

అసెట్ వివరాలు	31.03.2024 నాటికి పూర్తిచేసిన విలువ	టారిఫ్	2024-25	2025-26	2026-27	2027-28	2028-29
అసెట్-1	301286.96	AFC	44560.07	43287.65	42059.89	40892.67	39691.60

4) టారిఫ్ నిర్ణయం కోసం చేసిన దరఖాస్తు కాపీని దరఖాస్తుదారు వెబ్‌సైట్: **www.powergrid.in** లో పోస్ట్ చేయబడింది.
5) అప్లికేషన్‌లో ఉన్న సుంకాన్ని నిర్ణయించే ప్రతిపాదనలపై ఏవైనా సూచనలు మరియు అభ్యంతరాలు ఉంటే, లబ్ధిదారుడితో సహా ఎవరైనా సెక్రటరీ, సెంట్రల్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమీషన్, 3& 4వ అంతస్తు, చంద్రలోక్ బిల్డింగ్, జన్‌పథ్, న్యూఢిల్లీ-110001 (లేదా కమిషన్ కార్యాలయం ఉన్న ఇతర చిరునామా) వారికిదాఖలు చేయాలి,ఈ నోటీసును ప్రచురించిన 30 రోజులలోపు దరఖాస్తుదారునికి దాని కార్పొరేట్ కార్యాలయం చిరునామాలో ఒక కాపీని అందించండి.

ప్రదేశం: గుర్గామ్ సం/-
తేదీ: 16-10-2024 చీఫ్ జనరల్ మేనేజర్ (కమర్షియల్/ఆర్‌సి)

పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్
(భారత ప్రభుత్వరంగ సంస్థ)
రిజిష్టర్డు ఆఫీస్: బి-9, కుతాబ్ ఇన్స్టిట్యూషనల్ ఏరియా, కత్వారియా సరాయ్, న్యూఢిల్లీ-110 016
కార్పొరేట్ ఆఫీసు: "సౌదామిని", ప్లాట్ నెం.2, సెక్టార్-29, గురుగ్రామ్-122 001, (హర్యానా)
ఎ మహారత్న పిఎస్‌యు

టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
TATA
సంప్రదించాల్సిన చిరునామా : 11వ అంతస్తు, టవర్ ఎ, పెనిన్సుల బిజినెస్ పార్కు, గణపత్రావ్ కదం మార్గ్, లోవర్ ప్యారెల్, ముంబయి 400013. సిఐఎన్ నం.: U67190MH2008PLC187552
జనంప్రదించాల్సిన నెం.: (022) 61827414, (002) 61827375

స్వాధీనతా నోటీసు (స్థిరాస్తి కొరకు)
(సెక్యూరిటీ ఇంట్రస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ 8(1) ప్రకారం)

ఏదైతే, దిగువసంతకందారు **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, క్రింద పేర్కొన్న తేదీన డిమాండ్ నోటీసు జారీచేసి, రుణగ్రహీతలను సదరు నోటీసు తేది నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొనబడిన మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరడమైనది. రుణగ్రహీత, మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజలకు ప్రకటన ఇవ్వడమేమనగా, దిగువసంతకందారు సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుతూ పేర్కొన్న చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించు కుంటూ దిగువ వివరించిన ఆస్తిని స్వాధీనం చేసుకోవడమైనది.
ప్రత్యేకించి రుణగ్రహీత, మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమేమనగా, ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరుపుట అనునది, **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** వారికి దిగువ పేర్కొన్న మొత్తాలను మరియు డిమాండ్ నోటీసు తేది నుండి దానిపై వడ్డీ మరియు ఫైనల్ వడ్డీ, చార్జీలు, ఖర్చులు మొ॥వాటిని చెల్లించుటకు లోబడి ఉంటుంది.
రుణగ్రహీత జాగ్రత్త వహించవల్సింది ఏమనగా సెక్యూర్డ్ అసెట్స్‌ను విడిపించుకొనుటకు మీకు లభించిన సమయం మేరకు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను అహ్వానించడమైనది.

లోన్ అకౌంట్ నం.	అబ్లిగర్స్ / చట్టబద్ధ వారసులు / చట్టబద్ధ ప్రతినిధుల పేరు	మొత్తం మరియు డిమాండ్ నోటీసు తేది	స్వాధీనతా తేది
TCHHL0803 0001000844 06	శ్రీ చెన్వ్ సాయి కృష్ణ రుణగ్రహీత మరియు శ్రీ సిహెచ్.హనుమంతరావు (సహ-రుణగ్రహీత)	06-09-2024 నాటికి రూ. 48,23,319/- (నలభై ఎనిమిది లక్షల ఇరవై మూడు వేల మూడు వందల పంతొమ్మిది రూపాయలు మాత్రమే) మరియు డిమాండ్ నోటీసు తేది : 06.09.2024	26th November 2024

సెక్యూర్డ్ అసెట్స్/ స్థిరాస్తుల వివరణ : ఎపి, కృష్ణాజిల్లా, ఉయ్యూరు సబ్ రిజిస్ట్రీ-521165, తోట్లవల్లూరు మండలం, పెనమకూరు గ్రామ పంచాయతీ ఏరియా, పెనమకూరు గ్రామం వద్ద ఉన్న డో.నం.3-101 వద్ద, ఆర్.ఎస్.నం.314/2 లో శ్రీ చెన్వ్ సాయికృష్ణ పేరు మీద ఉన్న వైడ్ రిజిస్టర్డ్ సేల్ డీడ్ నం.5796/2015 రెసిడెన్షియల్ సైట్ మొత్తం ఆ ముక్క మరియు పార్సిల్ పరిధి 520 చ.గ.లు. లేదా 434.72 చ.మీ.లు. తో అన్నీ సౌలభ్య హక్కులు అంశం నం.1 కొరకు 30 చ.గ.లు.: **అంశం నం.2** కొరకు 490 చ.గ.లు. సైట్ మొత్తం పరిధి 520 చ.గ.లు. మరియు క్రింది విధమైన **హద్దులు : 1వ అంశం : తూర్పు :** ప్రక్యా శ్రీనివాస శర్మ మరియు ఇతరుల ఆస్తి, **దక్షిణం :** కోడె వెంకటేశ్వరరావు ఆస్తి, **పడమర :** కనకమేడల కోనరాజు ఆస్తి, **ఉత్తరం :** 2వ అంశం. **2వ అంశం : తూర్పు :** ప్రక్య పట్టాభి రామశర్మ మరియు ఇతరుల ఆస్తి, **దక్షిణం :** 1వ అంశం, కనకమేడల కోనరాజు ఆస్తి, **పడమర :** కనమేడల కోనరాజు ఆస్తి, **ఉత్తరం :** ఎనిగళ్ల సూర్యనారాయణ ఆస్తి.

ప్రదేశం : కృష్ణాజిల్లా సం/- అధీకృత అధికారి
తేది : 26.11.2024 టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరపున

మధ్యప్రదేశ్‌లో కుల దురహంకార హత్య

బావి నుంచి నీరు తీసుకున్నాడని...దళితుడిని కొట్టి చంపిన వైనం

భోపాల్ : స్వాతంత్ర్యం సాధించి 75 సంవత్సరాలు దాటినా దేశంలో కుల వివక్ష అంతం కాలేదు. ఏదో ఒక రూపంలో అది కోరలు చాపుతూనే ఉంది. తాజాగా మధ్యప్రదేశ్‌లో షెడ్యూల్డ్ కులాలకు చెందిన ఓ యువకుడు పెత్తందార్ల కుల దురహంకారానికి బలయ్యాడు. బోరు బావి నుంచి నీరు తీసుకోవడమే ఆ దళిత యువకుడు చేసిన నేరం. గ్రామ సర్పంచ్, అతని భార్య సహా ఐదుగురు వ్యక్తులు ఆ యువకుడిపై దాడి చేసి కొట్టి చంపారు. మధ్యప్రదేశ్‌లోని శివపురి జిల్లా ఇందర్‌గర్ గ్రామంలో ఈ దారుణం చోటుచేసుకుంది. గ్వాలియర్ జిల్లాకు చెందిన దళిత యువకుడు నరద్ జాతవ్ మంగళవారం గ్రామంలోని తన బంధువు పొలానికి బోరు బావి నుండి నీరు పెడుతున్నాడు. ఆ సమయంలో గ్రామ సర్పంచ్ పదమ్ సింగ్ ధాకడ్, అతని భార్య దఖా బాయ్, మరో ముగ్గురు సహాయకులు అతనిపై దాడి చేశారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాలలో వైరల్ అయింది. జాతవ్‌పై కర్రలు, రబ్బరు పైపులతో దుండగులు విచక్షణారహితంగా దాడి చేయడం ఆ వీడియోలో కన్పించింది. బోరు బావి విషయంలో ఓబీసీలైన ధాకడ్ కులానికి, ఎస్సీ జాతవ్ కులానికి మధ్య వివాదం నడుస్తోందని పోలీసులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి ఎనిమిది మంది నిందితులపై హత్య కేసు, ఎస్సీ-ఎస్టీ వేధింపుల నిరోధక చట్టం కింద అభియోగాలు నమోదు చేశారు. గ్రామ సర్పంచ్ సహా నలుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. కాగా నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని యూరప్ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ ఆదేశాలు జారీ చేశారు. హతుడి కుటుంబానికి ముఖ్యమంత్రి విచక్షణ నిధి నుండి నాలుగు లక్షల రూపాయలు అందించాలని కూడా ఆయన ఆదేశించారు. గ్రామానికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించాలని శివపురి జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రిగా ఉన్న ప్రద్యుమన్ సింగ్ తోమర్‌కు సూచించారు.

'అజ్మీర్ దర్గాలో సర్వే'పై మెహబూబా ఆందోళన

శ్రీనగర్ : రాజస్థాన్‌లోని అజ్మీర్ దర్గాలో సర్వేపై పిడిపి అధ్యక్షులు మెహబూబా ముఫ్తీ, జెకెపిసి అధినేత సజాద్ లోన్‌తో సహా జమ్ముకాశ్మీర్‌కు చెందిన రాజకీయ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. దర్గాలో శివాలయం ఉందని పేర్కొంటూ దాఖలైన పిటిషన్‌కు స్పందిస్తూ దర్గాలో సర్వేకు అనుమతిస్తూ స్థానిక కోర్టు బుధవారం తీర్పు ఇచ్చిన సంగతి తెలిసిందే. అయితే ఈ తీర్పు ఒక ఘోరమైన తప్పు అని, విభజనకాలం నాటి గాయాలను మళ్లీ రేకెత్తించేవిధంగా ఉందని ముఫ్తీ ఆందోళన వ్యక్తం చేశారు. దేశాన్ని విద్వేషం, హింసాత్మక వాతావరణంలోకి నెట్టివేసే విధంగా ఉందని ఆమె వ్యాఖ్యానించారు. ముందుగా మసీదులు, ఇప్పుడు దర్గాలు లక్ష్యంగా మారాయని అన్నారు. సంభాల్ చోటుచేసుకున్న హింసాకాండను చూస్తే తాజా పరిణామాలు మరింత రక్తపాతానికి దారితీసే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు. హింస చెలరేగినప్పుడు నష్టపోయేది రోజువారీ కూలీ, చిన్న దుకాణదారులు, రైతులు, గృహిణులే అని ఆమె పేర్కొన్నారు. జెకెపిసి అధ్యక్షులు, ఎమ్మెల్యే సజాద్ గని లోన్ కూడా స్థానిక కోర్టు తీర్పుపై 'తీవ్ర అసమ్మతి'ని వ్యక్తం చేశారు.

'వక్ఫ్' జెపిసి కాల పరిమితి పొడిగింపు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జెపిసి) కాల పరిమితి 2025 బడ్జెట్ సమావేశాల చివరి రోజు వరకు పొడిగించారు. గురువారం లోక్‌సభలో జెపిసి ఛైర్మన్ జగదాంబికా పాల్ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. వీలైనంత ఎక్కువ మంది భాగస్వామ్యంతో ఏకాభిప్రాయం సాధించడానికి కాల పరిమితిని పొడిగించాల్సిన అవసరముందన్నారు. ఇప్పటి వరకు ఒక్క ఢిల్లీలోనే 147 మంది ప్రతినిధులతో జెపిసి 29 సమావేశాలు నిర్వహించిందని ఆయన పేర్కొన్నారు. ఈ తీర్మానంపై చర్చ జరిపిన అనంతరం మూజువాణీ ఓటుతో సభ ఆమోదించింది.

హైవేలపై వీర బాదుడు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

జాతీయ రహదారులపై సామాన్యుల నుంచి ముక్కుపిండి మరీ టోల్ వసూలు చేస్తున్నారు. హైవేలపై ఏర్పాటు చేసిన టోల్ ప్లాజాల వద్ద వాహనదారుల నుంచి రూ.1.44 లక్షల కోట్లు వసూలు చేసినట్లు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. లోక్‌సభలో ఒక ప్రశ్నకు ఆయన లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. జాతీయ రహదారులపై ప్రభుత్వ ప్రయివేటు భాగస్వామ్యం (పిపిపి)తో ఈ టోల్ ప్లాజాలు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

కొత్త నగరాల అభివృద్ధికి 28 ప్రతిపాదనలు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

కొత్త నగరాలను అభివృద్ధి చేసేందుకు 23 రాష్ట్రాల నుంచి 28 ప్రతిపాదనలను కేంద్రానికి వచ్చినట్లు కేంద్ర పట్టణ వ్యవహారాల సహాయ మంత్రి తోఖాన్ సాహు తెలిపారు. లోక్‌సభలో ఒక ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం స్వీకరించిన ప్రతిపాదనలు వివిధ దశల్లో పరిశీలనలో ఉన్నాయని తెలిపారు.

అనుబంధం IV-A
స్థిరాస్తి విక్రయం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)కి ప్రతిబంధంతో కలిపి చదవవలసిన ఆర్థిక ఆస్తుల సెక్యూరిటైజేషన్ మరియు పునర్నిర్మాణం మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 అమలు కింద స్థిరాస్తుల విక్రయం కొరకు ఈ-వేలం అమ్మకపు ప్రకటన.

ఇందుమూలంగా ప్రజానీకానికి సాధారణంగామరియు రుణగ్రహీత(ల)కు మరియు గ్యారంటార్(ల)కు ప్రత్యేకంగా తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కి తనఖాపెట్టిన/చార్జ్‌చేసిన, **సమ్మాన్ క్యాపిటల్ లిమిటెడ్ (గతంలో ఇండియాబుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పిలవబడేది) (CIN : L65922DL2005PLC136029)** (''సెక్యూర్డ్ క్రెడిటార్''), సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారి **భౌతిక స్వాధీనం** చేసుకున్న ఈ కింద వివరించిన స్థిరాస్తిని, **ఎ కె చౌదరి అలియాస్ అరెమండ కోటయ్య చౌదరి (యజమాని, నవయుగ హోటల్)** మరియు **అరెమండ లక్ష్మీ రాజేశ్వరి** నుంచి సెక్యూర్డ్ క్రెడిటార్‌కి బకాయివున్న ఉన్న లీగల్ ఖర్చులు మరియు ఇతర చార్జీలతో పాటు **23.11.2024** నుంచి రుణ ఒప్పంద నిబంధనలతో ప్రకారం వర్తించే భవిష్యత్తు వడ్డీతో కలిపి అసలు, బకాయిలను (ప్రాప్తించిన ఆలస్య చార్జీలతో సహా) మరియు **22.11.2024** వరకు అయిన వడ్డీని రుణ ఖాతా నం. **HHLGUN00444755** కింద బాకీవున్న రూ. **95,59,695/-** (తొంభై అయిదు లక్షల యాభై తొమ్మిది వేల ఆరు వందల తొంభై అయిదు రూపాయలు మాత్రమే) మొత్తాన్ని రికవరి చేసేందుకు ''ఎక్కడ ఉన్నది అక్కడ'', ''ఏది ఉంటే అది'' మరియు ''అక్కడ ఉన్నదేదైనా'' ప్రాతిపదికన **31.12.2024**న **04.00** పి.ఎం నుంచి **05.00** పి.ఎం గంటల మధ్య విక్రయించబడును.

సదరు స్థిరాస్తి వేలానికిరిజర్వు ధర రూ. **1,21,00,000/-** (ఒక కోటి ఇరవై ఒక్క లక్షల రూపాయలు మాత్రమే) మరియు ధరావతు సొమ్ము (''ఇఎండి'') రూ. **12,10,000/-** (పన్నెండు లక్షల పది వేల రూపాయలు మాత్రమే) అంటే రిజర్వు ధరలో 10%కి సమానం.

స్థిరాస్తి/స్థిరాస్తుల వివరాలు

గుంటూరు జిల్లా, తెనాలి ఉప-జిల్లా, తెనాలి మున్సిపల్ వార్డు నం. 7, బ్లాక్ నం. 13, టి. ఎస్. నం. 493/2, ఎకరం 0.93 సెంట్ల విస్తీర్ణంలో, టి. ఎస్. నం. 493/3లో, ప్రాపర్టీ డోర్ నం. : 24-1-22/1ఎ, ఎకరం 0.38 సెంట్ల విస్తీర్ణంలో. ఈ విధంగా ఉభయ నంబర్లు ఒకే భూమిలో ఎకరం 0.76 సెంట్లలో, దీనిలో300 చదరపు గజాల సైట్, ఐ. ఇ.,లో. సదరు ప్రాపర్టీకి హద్దులు ఇలా ఉన్నాయి :-
తూర్పు : జానం శ్రీలక్ష్మికి చెందిన కాంపౌండ్ వాల్- 45.0 అడుగులు,
దక్షిణం : 12 అడుగుల వెడల్పు బజార్- 60.0 అడుగులు,
పడమర : బిట్ర సాంబశివరావుకు చెందిన కాంపౌండ్ వాల్- 45.0 అడుగులు,
ఉత్తరం : 20 అడుగుల వెడల్పు బజార్- 60.0 అడుగులు,
ఈ సరిహద్దుల సైట్ లోపల సకల సదుపాయాలు గల ఆర్. సి. సి. డూప్లెక్స్‌తో పాటు, 300 చదరపు గజాలు లేదా 250.83 చదరపు మీటర్ల విస్తీర్ణం గల సైట్.

విక్రయం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, దయచేసి సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క వెబ్‌సైట్‌లో ఇవ్వబడిన లింకు www.sammaancapital.com చూడండి. సంప్రదించవలసిన నం. : 0124 - 6910910, +91 7065451024; ఈ-మెయిల్ ఐడి : auctionhelpline@sammaancapital.com. బిడ్డింగ్ కోసం, https://assets.matexauctions.comకి లాగాన్ అవ్వండి.

సంతకం చేసినవారు
ఆథరైజ్డ్ ఆఫీసర్
తేదీ : 25.11.2024 సమ్మాన్ క్యాపిటల్ లిమిటెడ్
స్థలం : గుంటూరు (గతంలో ఇండియాబుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పిలవబడేది)

ట్రంప్ హెచ్చరికల వల్ల అమెరికాకూ నష్టమే !

- 4 లక్షల ఉద్యోగాలకు కోత పడుతుందని మెక్సికో హెచ్చరిక

మెక్సికో సిటీ : తాను అధికారంలోకి వచ్చిన వెంటనే టారిఫ్‌లను భారీగా పెంచుతామని ట్రంప్ హెచ్చరించిన నేపథ్యంలో మెక్సికో కూడా దీటుగానే స్పందించింది. అమెరికా టారిఫ్‌లు పెరిగితే మెక్సికో కూడా టారిఫ్‌లను పెంచుతుందని మెక్సికో అధ్యక్షులు క్లాడియా షబ్నమ్ చెప్పారు. బుధవారం ఒక పత్రికా సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ట్రంప్ వ్యాఖ్యలతో ప్రాంతీయ వాణిజ్య యుద్ధం ఆరంభమైందని ఆర్థిక శాఖ మంత్రి మార్సెలో ఎబ్రార్డ్ హెచ్చరించారు. దీనివల్ల పెద్ద సంఖ్యలో అమెరికన్ కార్మికులు నష్టపోతారని, అమెరికాలో దాదాపు 4లక్షల ఉద్యోగాలను మూల్యంగా చెల్లించాల్సి వస్తుందని అన్నారు. మెక్సికోలో అమెరికా కార్ల తయారీ ప్లాంట్ల నుండి అందిన గణాంకాలపై చేసిన అధ్యయనం వివరాలను ఈ సందర్భంగా వివరించారు. కేవలం కార్మికులే కాదని, అమెరికా వినియోగదారులు కూడా దీనివల్ల ప్రభావితమవుతారని హెచ్చరించారు. అమెరికాలో బాగా ప్రజాదరణలో వుండే ట్రక్కులు మెక్సికోలో తయారవుతాయని చెప్పారు. ట్రంప్ టారిఫ్‌లను పెంచితే ఒక్కో కొత్త వాహనానికి 3వేల డాలర్లు అదనంగా ఖర్చవుతుందన్నారు. ఇటువంటి బెదిరింపులన్నీ ఆమోదయోగ్యం కానివని షబ్నమ్ వ్యాఖ్యానించారు. ట్రంప్‌తో తాను ఫోన్‌లో మాట్లాడానని ఆమె సోషల్‌మీడియాలో పోస్టు పెట్టారు. అమెరికా-మెక్సికో సరిహద్దు పొడవునా జరిగే వలసలపై చర్చించినట్లు చెప్పారు. ట్రంప్ భయాందోళనలను పోగొట్టేందుకు తాను ప్రయత్నించానని ఆమె తెలిపారు.

SMFG Grihashakti
Nayi Asha. Naya Vishwas.

ఎస్ఎమ్ఎఫ్‌జి ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
(గతంలో ఫుల్లెర్టన్ ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్)
కార్పొరేట్ కార్యాలయం : 503 మరియు 504, 5వ అంతస్తు, జి-బ్లాక్, ఇన్‌స్పైర్ బికెసి, బికెసి మెయిన్ రోడ్డు, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, బాంద్రా (ఈ), ముంబై-400 051
నమోదిత కార్యాలయం : కమ్మెర్‌జోన్ ఐటి పార్క్, టవర్ బి, 1వ అంతస్తు, నం.111, మౌంట్ పూనమల్లె రోడ్డు, పోరుర్, చెన్నై-600 116, టి.ఎన్.

((అనుబంధం-4) రూల్ 8(1)) స్థిరాస్తి కొరకు స్వాధీనతా ప్రకటన

ఏదైతే, దిగువసంతకందారు ఎస్ఎమ్ఎఫ్‌జి ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (గతంలో ఫుల్లెర్టన్ ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్) ఒక హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ (నేషనల్ హౌసింగ్ బ్యాంక్ (ఆర్‌బిఐ చేత పూర్తి యాజమాన్యత్వం) తో రిజిస్టర్ చేయబడింది **(ఇకపై "ఎస్ఎమ్‌హెచ్ఎఫ్‌సి"గా పిలువబడుతుంది)** అధీకృత అధికారి, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, దిగువ పేర్కొన్న తేదీనాటి డిమాండ్ నోటీసు జారీచేసి, సదరు చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద రుణగ్రహీతలు **(పేర్లు దిగువ పేర్కొనబడినవి)**లను సదరు నోటీసులో పేర్కొన్న మొత్తాలను దానిపై వడ్డీని సదరు నోటీసు స్వీకరించిన తేది నుండి **60 రోజుల్లోగా** తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది. ఇందు దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, దిగువ పేర్కొన్న రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు ప్రకటన ఇవ్వడమేమనగా, దిగువసంతకందారు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువబడే చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని ఇందు దిగువ వివరించిన ఆస్తిని లాంఛనప్రాయంగా స్వాధీనపరుచుకోవడం జరిగింది. ప్రత్యేకంగా పైన పేర్కొన్న రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, సదరు ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరుపుట అనునది ఇందు దిగువ పేర్కొన్నట్లుగా మొత్తాలను మరియు దానిపై వడ్డీని **"ఎస్ఎమ్‌హెచ్ఎఫ్‌సి"** కు చెల్లించుటకు లోబడి జరుపుకోవచ్చును.

క్ర.సం.	రుణగ్రహీతలు/ హామీదారుల పేర్లు ఎల్ఎఎన్	సెక్యూర్డ్ అసెట్స్ (స్థిరాస్తి) వివరణ	డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం	స్వాధీనతా తేది
1	1. ఎల్ఎఎన్ : 605707510271519 & 605707510494375 1. ధనలక్ష్మి రావు చెన్నూరి (దరఖాస్తుదారు), భర్త. దుర్గారావు చెన్నూరి, 2. దుర్గారావు చెన్నూరి (సహ దరఖాస్తుదారు), తండ్రి. చెన్నూరి నాంచారయ్య, 3. రాఘవేంద్ర సెక్యూరిటీస్ (సహ దరఖాస్తుదారు)	గుంటూరు జిల్లా, మంగళగిరి సబ్ రిజిస్ట్రీ, తాడేపల్లి మున్సిపల్ ఏరియా, తాడేపల్లి శివారు, సీతానగరం వద్ద ఉన్న మూల్యాంకనం నం.1143009015, డో.నం.13-136, వార్డు నం.13, డిమార్కేషన్ నం.71, ఆర్‌సిసి రూఫ్డ్ నిర్మాణం మరియు సైట్ విస్తీర్ణం 399 చ.గ.లు. లేదా 335.16 చ.మీ.లు. ఉన్న హద్దులు : తూర్పు : దాత ఆస్తి మిగిలిన పరిధి, దక్షిణం : కరోడి వీరయ్య ఇల్లు మరియు సైట్, పడమర : మున్సిపల్ బజారు, ఉత్తరం : మనుపాటి సరోజనమ్మ ఇల్లు మరియు సైట్.	29.08.2024 రూ. 83,32,611.94/- (ఎనభై మూడు లక్షల ముప్పై రెండు వేల ఆరు వందల పదకొండు రూపాయల తొంభై నాలుగు పైసలు మాత్రమే) 29.08.2024 నాటికి వడ్డీతో.	26.11.2024

సం/-
ప్రదేశం : గుంటూరు, ఆంధ్రప్రదేశ్ అధీకృత అధికారి, ఎస్ఎమ్ఎఫ్‌జి ఇండియా ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
తేది : 26.11.2024 (గతంలో ఫుల్లెర్టన్ ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్)

మీకోసం

కడుపులో మంటగా ఉన్నప్పుడు ఒక గ్లాస్ మజ్జిగలో కొత్తిమీర వేసుకొని తాగితే ఉపశమనం లభిస్తుంది.

జీవన సౌరభం

మన గురించి మనం గొప్పలు చెప్పేకొద్దీ మన ప్రమేయం లేకుండానే ఎన్నో అందమైన అబద్ధాలు దొర్లుతాయి.

JEEVANA

జీవన the family

జీబ్రా క్రాసింగ్

జీబ్రా క్రాసింగ్ చారలు
నలుపు తెలుపు గీతలు
రోడ్డు దాటువారికి
పాదచారులకు రక్షణ దారులు

పాఠశాలలు కూడళ్ల చెంత
ఉండు స్పష్టమైన దృశ్యమానత
అక్కడ రోడ్డు దాటుట భద్రత
పాదచారులు చారల గుర్రమెక్కినంత

జీబ్రా ఆల్జీబ్రా కాదు
గుణకార కూడికల లెక్క కాదు
రోడ్డు అటు ఇటు దాటువారు
రోడ్డుకు సమానమే వారందరు

జీబ్రా క్రాసింగ్ రంగులు
చీకట్లో వెలుగు ఆధునిక హంగులు
డిజిటల్ సిగ్నలింగ్ లైటింగ్‌లు
కన్ఫ్యూజన్ లేకుండా క్రాసింగ్‌లు

అక్షాంశ రేఖాంశాలైన రహదారులు
అదుపు లేని వేగాల వాహనాలు
అరక్షణమైన ఆగలేని ఆత్రుతలు

అరికట్టలేని రోడ్డు ప్రమాదాలు!

కిక్కిరిసిన నేటి రహదారులు
పాదచారులకు పగలే చుక్కలు
రోడ్డు దాటాలంటే మహాచిక్కులు
ఎక్కలేరు పెద్దవారు పై వంతెనలు

జీబ్రా చారలు ,సిగ్నల్స్ లేని చోట
పగలైన రాత్రైనా రోడ్డు దాటుట
ప్రాణాలతో చెలగాటమాడుట
పద్మవ్యూహం నుంచి బయటపడుట!

- పి.బక్కారెడ్డి,
. 97053 15250.



ఖాళీలు పూరించండి

పిల్లలూ, ఇక్కడ కొన్ని బొమ్మలు, వాటి కింద వాటి పేర్లూ ఉన్నాయి. అయితే, స్పెల్లింగ్‌లో కొన్ని అక్షరాలు లేవు. వాటిని నింపండి.

నేను గీసిన బొమ్మ

ఆర్.పి.పల్లావు,
8వ తరగతి,
ఎస్‌కెవిటి గవర్నమెంటు హైస్కూలు,
రాజమహేంద్రవరం.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

ఆహార పదార్థాల్లో కల్తీ జరభద్రం...

'మీ టూత్‌పేస్టులో ఉప్పుందా? అన్నయ్య బిర్యానీ అవ్వలేదా?' అంటూ ఆకర్షణీయంగా వచ్చే ప్రకటనలు నమ్ముతున్నారా? తస్మాస్ జాగ్రత్త. మసాలాల్లో కల్తీలు, టూత్‌పేస్టుల్లో రసాయనాలు, బిర్యానీల్లో రంగుల మిశ్రమాలు కలిపేస్తున్నారు. చూసుకోకుండా బయట ప్యాకెడ్‌ఫుడ్స్ తింటున్నారా? ఖచ్చితంగా అనారోగ్యం పాలవ్వటం ఖాయం. ఆహార పదార్థాల్లో ఏయే రూపాల్లో కల్తీలు జరుగుతాయనే విషయాన్ని ఎజిఎస్ అండ్ జిఎస్ డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రయోగాత్మకంగా చూపించి బట్టబయలు చేశారు.

కృష్ణాజిల్లా ఉయ్యూరులోని అడుసుమిల్లి గోపాలకృష్ణయ్య, చెరకు రైతుల సిద్ధార్థ కళాశాల (ఎజిఎస్ అండ్ జిఎస్ డిగ్రీ కళాశాల- విజయవాడ సిద్ధార్థ అకాడమీ అనుబంధం) రసాయనశాస్త్ర విభాగం, ఫుడ్ సేఫ్టీ స్టాండర్డ్ అథార్టీ ఆఫ్ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో మంగళ, బుధ వారాల్లో రెండురోజులపాటు 'ఆహార పదార్థాల్లో కల్తీ-ప్రభావం' అనే అంశంపై వర్కుషాపు జరిగింది. కళాశాల డిగ్రీ, పీజీ విద్యార్థినీ విద్యార్థులు మార్కెట్లో కల్తీలు ఎలా జరుగుతున్నాయనేది ప్రయోగాత్మకంగా వివిధ ప్రాజెక్టు నమూనాలు తయారుచేసి ప్రదర్శించారు. పసుపులో కల్తీపై ఎంఎస్‌సి ఆర్గానిక్ కెమెస్ట్రీ ద్వితీయసంవత్సరం విద్యార్థులు ఎస్‌డి మహిమున్నీసా, కె.భార్గవ, ఎస్.విష్ణు ప్రియాంక, అబ్దుల్ ఆయేషా, బి.సుమతి, సిహెచ్ హరిత, ఎం.భువనశ్రీ, కాపీ పొడిపై టి.లావణ్య, డి.హేమాంజలి, ఫర్జానాబేగం, టీపైన టి.ఆకాంక్ష, డి.వనతి, పచ్చి బఠాణీలపై ఎండి షర్మిలా, అబ్దుల్‌షాబీరున్నీసా, షేక్ షాకీరున్నీసా, చిలకడదుంపపై ఎస్‌కె షాదియా, వై.దివ్య, షేక్ పంగ్జేనా, తేనెలో ఎం.శ్రావణి, కె.దుర్గాసాయి, ఎస్.పూర్ణశ్రీ, ఆర్.రాజీ, ఎబి షాహినాబేగం, ఎల్.తేజ ప్రయోగాత్మకంగా వివరించారు.

కల్తీలు ఎలా జరుగుతాయంటే...

మనం నిద్ర లేచింది మొదలు పడుకునే వరకూ రోజువారీగా అనేక వస్తువులు ఉపయోగిస్తుంటాం. టూత్ పేస్టు నుంచి ఇంట్లో సామాన్లు, నూనెలు, పప్పులు, కూరగాయలు, బిస్కెట్లు, తినే పదార్థాలు, ధరించే దుస్తులు... తొడుక్కునే చెప్పులు... ఆభరణాలు.. మార్కెట్లో కనిపించే ప్రతి వస్తువూ... కల్తీలు నకిలీల మయమే. ఫ్యాకెడ్ ఫుడ్ నుంచి ఆహార పదార్థాలు.. తాగే నీరుతో సహ సమస్తం కల్తీల మయం.. ఇవేకాదు మందులు, పెట్రో ఉత్పత్తులు ఇలా ఏ వస్తువు కొన్నా కల్తీల బారిన పడాల్సివస్తుందని వివరించారు.

ఆహార పదార్థాల్లో కల్తీతో పెనుప్రమాదం

ఆహార పదార్థాల్లో విషపూరిత పదార్థాలు, యూరియా, లెడ్ క్రోమైట్, కృత్రిమరంగులు వంటి సాధారణ కల్తీలు విషపూరితంగా మారతాయి. బాక్టీరియల్ కాలుష్యం, కల్తీ ఆహారం హానికరమైన సూక్ష్మజీవులను కల్గివుంటుంది. ఇది అంటువ్యాధులు, ఇతర వ్యాధులకు దారితీస్తుంది. ఒక్కోసారి ఫుడ్ పాయిజనింగ్ జరిగి ప్రాణాలకే ప్రమాదం రావొచ్చు. అలర్జీలు పెరిగిపోతాయి. గ్యాస్‌తోపాటు కడుపునొప్పి వంటి సమస్యలతోపాటుగా కడుపులో రుగ్మతలు వంటివి వస్తాయి. దీర్ఘకాలిక అనారోగ్యాలకు గురికావొచ్చు. కల్తీ వస్తువులను ఎక్కువగా వినియోగిస్తే క్యాన్సర్, కాలేయం, మూత్రపిండాల సమస్యలు, హార్మోన్లలో అసమతుల్యత, రోగ నిరోధక శక్తి తగ్గిపోవటం వంటి దుష్ప్రభావాలు ఉంటాయి. పై అంశాల గురించి ఆయా ప్రాజెక్టుల్లో విద్యార్థినీ విద్యార్థులు సోధాహరణంగా వివరించారు.

- జీవన డెస్క్

ఆలోచింపజేసేలా ప్రాజెక్టు నమూనాలు

మేము ప్రయోగాత్మకంగా చేపట్టిన ఈ ప్రాజెక్టులో 350 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. వారు తయారుచేసిన ప్రాజెక్టులు మేము ఊహించిన దానికంటే చాలా ఎక్కువ ఫలితాలు వచ్చేలా నమూనాలు వచ్చాయి. ఆహార భద్రత, నాణ్యత తదితర అంశాలపై సోధాహరణంగా వివరించారు. భవిష్యత్తు తరాలు చైతన్యం కావటానికి ఇది దోహద పడతాయి.

డాక్టర్ ఎం.శివనాథ్, ప్రిన్సిపాల్

కల్తీల నిరోధానికి చర్యలు

విద్యార్థులు చేసిన ప్రయోగాలు ఆచరణాత్మకంగా ఉన్నాయి. చట్టప్రకారంగా మా వంతుగా కల్తీలు, నకిలీ వస్తువులను మార్కెట్లో నియంత్రించేందుకు కృషిచేస్తున్నాం. ప్రజలకు అవగాహనా కార్యక్రమాలు కూడా కొన సాగిస్తున్నాం. పలు రకాల తనిఖీలు నిర్వహించటం ద్వారా కల్తీ ఆహార పదార్థాలు మార్కెట్లో విక్రయాలు జరగకుండా చూస్తున్నాం. సమాజంలో జరిగే ఆహారాల్లో కల్తీ, ప్యాకెడ్‌ఫుడ్ వల్ల కలిగే నష్టాలు గురించి అవగాహన కల్పించాం.

-సిహెచ్.గోపాలకృష్ణ, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్

పప్పుధాన్యాలు-రంగులు

పప్పుధాన్యాలను ఆకర్షణీయంగా కనపడటానికి కృత్రిమరంగులతో పూత వేస్తారు. వీటిలో ఉన్న రసాయనాలు తిన్న తర్వాత మన శరీరంలోకి వెళ్లిపోయి క్యాన్సర్ వంటి అనారోగ్య కారకాలుగా మారతాయి. కొద్ది మొత్తంలో పప్పుధాన్యాలను తీసుకుని నీటిలో వేసి కొద్దిసేపు ఉంచాలి. నీటి రంగుమారితే కృత్రిమ రంగులు కలిసినట్లుగా గుర్తించొచ్చు. మారకపోతే స్వచ్ఛమైనవిగా పరిగణించొచ్చు.

-ఎన్.హేమలత, పి.హేమంజలి, రుక్సానా

కృత్రిమ పాలు ఇలా గుర్తించొచ్చు

పాలలో కల్తీని గుర్తించటానికి 5 మిల్లీలీటర్ల పాలు తీసుకుని అందులో టించర్ రెండు, మూడు చుక్కలు వేయటంతో ఆ పాలు పసుపురంగులోకి మారతాయి. అప్పుడు అవి సహజసిద్ధమైనవి. బ్రౌన్‌కలర్‌లోకి మారితే రసాయనాలు కలిసినట్లుగా లెక్క. పాలపొడిలో రసాయనాలు, యూరియా కలిపే అవకాశం ఉంది. మన ఇంట్లోనే పాల గిన్నెలో మన చూపుడు వేలు ముంచితే పాలు చేతికి అంటితే అవి స్వచ్ఛమైనవి, తడి తడిగా నీళ్లలాగే అంటితే కృత్రిమ పాలుగా భావించొచ్చు.

- కె.దీక్షిత, జి.వి.వెంకటేశ్వరమ్మ, జి.నవ్య, ఎం.జేజి, పి.రేణుక, సిహెచ్.దివ్యశ్రీ

సురక్షితమైన కూరగాయలేనా?

కూరగాయలకు కూడా రసాయనాలు పూయడం ఇటీవల పెరిగింది. చిన్న దూదిని నీళ్లలో ముంచి దానితో కూరగాయల పైభాగాన్ని రుద్దితే అది ఎలాంటి రంగు మారకుండా ఉంటే అవి సహజమైనవి. ఆరోగ్యానికి ఎలాంటి ప్రమాదం ఉండదు. దూది ఆకుపచ్చ రంగులోకి మారితే రంగుల కల్తీ జరిగినట్లుగా నిర్ధారించొచ్చు. కల్తీ కూరగాయలను తింటే అనారోగ్యం బారినపడే ప్రమాదం ఉంది

-ఎం.సాయిలక్ష్మి, వి.షణ్ముక, వి.కుసుమ

ప్రజారోగ్య పరిరక్షణకు దోహదం

ఆహార పదార్థాల్లో పరిమాణాన్ని పెంచటానికి, రూపాన్ని మెరుగుపర్చడానికి, బరువు పెంచడానికి ప్రత్యామ్నాయంగా వేరే పదార్థాలను కలుపుతుంటారు. కొందరు స్వార్థం వల్ల వీటిని కొనుగోలు చేసి తినే వారు ఆయా రసాయనాలు, ఇతర క్రిమి సంహారక మందులు శరీరంలోకి వెళ్లి తీవ్ర అనారోగ్యం పాలవుతున్నారు. ఈ వర్కుషాపులో ప్రదర్శించిన నమూనాలు ఆహార భద్రతను గుర్తుచేయటంతోపాటుగా కల్తీ ఆహార పదార్థాలతో అనారోగ్యాలకు ఎలా గురవుతారో వివరించారు.

- డాక్టర్ జి.గిరిప్రసాద్, డాక్టర్ విఎన్‌వి కిశోర్, కన్వీనర్లు, డిగ్రీ, పీజీ కళాశాలల రసాయనశాస్త్ర విభాగాధిపతులు

ఉప్పులోనూ అయోడిన్ లోపమా?

మనం తినే ఉప్పులోనూ కల్తీ జరుగుతుంది. దీనిని కనుగొనడానికి బంగాళ దుంప ముక్కను కట్‌చేసి ఉప్పు వేసి నిముషం పాటు వేచి చూడాలి. నిమ్మరసం రెండు చుక్కలు వేసినా తెలుస్తుంది. అయోడైజ్డ్ ఉప్పు నీలం రంగులోకి మారుతుంది. సాధారణ ఉప్పు ఎలాంటి రంగులోకి మారదు

- పి.ఉమా, జి.ధనీష, బి.జాహ్నవి, కె.విజయశ్రీ

కార్పొరేట్లకు రూ.3.14 లక్షల కోట్ల లబ్ధి

- తక్కువ పన్ను రేట్ల ప్రభావం
- ఐదేళ్లలో బిజెపి సర్కార్ ఉదారత
- టాప్ 10 శాతం కంపెనీలకు బంఫర్ ఆఫర్

న్యూఢిల్లీ : పేద ప్రజల సంక్షేమానికి పైసా వదల్చడానికి, మధ్య తరగతి ప్రజలపై పన్ను రేట్లను తగ్గించడానికి ఒక్కటికి నాలుగు సార్లు ఆలోచించే బిజెపి ప్రభుత్వం.. కార్పొరేట్లకు మాత్రం అడక్కుండానే లక్షల కోట్ల లబ్ధి చేకూర్చింది. తక్కువ పన్ను రేట్లను అమలు చేయడం ద్వారా గడిచిన ఐదేళ్లలో బడాబాబులకు రూ.3.14 లక్షల కోట్లు ఆదా అయ్యింది. మోడీ సర్కార్ రెండో దఫా అధికారంలోకే రాగానే 2019లో కార్పొరేట్లకు భారీగా పన్నులు తగ్గిస్తూ సంస్కరణాలు చేసింది. ది హిందూ కథనం ప్రకారం.. గడిచిన దశాబ్ద కాలంలో కంపెనీలకు మంజూరు చేయబడిన వివిధ ప్రోత్సాహకాలు, తగ్గింపుల ద్వారా వాటి రాబడి అదనంగా రూ.8 లక్షల కోట్లు పెరిగింది. దీంతో ఆ మొత్తం ప్రభుత్వ ఖజానకు గండి పడినట్లయ్యింది. ముఖ్యంగా దేశంలోని అత్యంత ఆదాయాలు కలిగిన టాప్ 10 శాతం కంపెనీలు భారీగా లాభపడ్డాయి. 2018-19తో ముగిసిన ఐదేళ్లలో కంపెనీల లాభాలు నెమ్మదిగా 10.4 శాతం మాత్రమే పెరిగాయి. పన్ను రేట్ల తగ్గింపు తర్వాత అదే ఐదేళ్లలో కంపెనీల లాభాలు 32.5 శాతం పెరగ్గా.. చెల్లించే పన్నుల్లో మాత్రం 18.6 శాతం పెరుగుదల ఉండటం గమనార్హం. పన్ను సంస్కరణలకు ముందు రూ.400 కోట్ల వరకు వార్షిక టర్నోవర్ కలిగిన దేశీయ కంపెనీలపై 25 శాతం పన్ను విధించారు. ఇతర కంపెనీలపై 30 శాతం రేటు అమల్లో ఉంది. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 2019లో కార్పొరేట్ పన్ను రేటును 22 శాతానికి తగ్గించింది. మరోవైపు కంపెనీలకు ఆదాయపు పన్ను చట్టం కింద కొన్ని మినహాయింపులను ఇచ్చింది. కొత్తగా స్థాపించబడిన తయారీ సంస్థలకు మరింత తక్కువ పన్నులను కల్పించింది. దీంతో ప్రభుత్వ ఆదాయాలు తగ్గాయి. కార్పొరేట్లపై పన్ను రేట్లను తగ్గించినప్పటికీ ప్రయివేటు రంగ పెట్టుబడులు మాత్రం మిశ్రమంగానే ఉన్నాయని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఫైనాన్స్ అండ్ పాలసీ అసోసియేట్ ప్రొఫెసర్ సురంజలి టాండన్ పేర్కొన్నారు. కరోనా కాలం నుంచి ఇప్పటికీ పన్ను ప్రోత్సాహకాలు సమానంగానే ఉన్నాయన్నారు. కార్పొరేట్‌లపై పన్న తగ్గింపునతో ఆ వ్యాపార వర్గాలకు అసమాన ప్రయోజనం చేకూరుతుందని ఐఐటి బాంబే సీనియర్ ఫెలో ఆర్ నాగరాజ్ పేర్కొన్నారు. ఈ తరహా విధానం ప్రపంచంలో ఎక్కడా కూడా మెరుగ్గా పని చేస్తుందనడానికి తమ వద్ద ఆధారాలు లేవన్నారు. ముఖ్యంగా భారత్‌లో ఎలాంటి ప్రయోజనం లేదన్నారు.

బిఎస్‌ఇ-500 కంపెనీలను విశ్లేషిస్తే.. ఆర్థిక సంవత్సరం 2018-19 నాటికి కార్పొరేట్ టాక్స్ సగటున 30 శాతంగా ఉంది. మోడీ ప్రభుత్వ నూతన విధానంతో ఇది 2023-24 నాటికి 21.2 శాతానికి తగ్గిపోయింది. దీంతో దేశంలోని టాప్ 10 శాతం కంపెనీలు తక్కువ పన్ను రేట్లతో భారీగా లబ్ధి పొందాయి. 2019 ముందు నాటి పన్ను రేట్లతో పోల్చితే సంస్కరణల తర్వాత రూ.3.14 లక్షల కోట్ల అదనపు ఆదాయం పొందాయని.. దీంతో ఆ మొత్తం రాబడిని ప్రభుత్వాలు కోల్పోయిందని అంచనా.

ఇతర ప్రోత్సాహకాలు అదనం

కార్పొరేట్ సంస్థలు పన్ను రేటు తగ్గింపులతో పాటు ఇతర ప్రోత్సాహకాలు అందుకుంటున్నాయి. ఐటి చట్టంలోని వివిధ సెక్షన్ల కింద కంపెనీలు పన్ను రాయితీ తగ్గింపులను కూడా పొందుతున్నాయి. ఈశాన్య రాష్ట్రాల్లోని స్వచ్ఛంద సంస్థలకు విరాళాలు, రాజకీయ విరాళాలు, శాస్త్రీయ పరిశోధన, సంస్థలకు విరాళాల కోసం ఆదాయపు పన్ను చట్టం కింద వివిధ మినహాయింపులను పొందాయి. బడ్జెట్ పత్రాల ప్రకారం.. ఈ రాయితీల వల్ల ప్రభుత్వానికి 2012-13 నుంచి 2021-22 మధ్య రావాల్సిన రూ.8.22 లక్షల కోట్ల ఆదాయం గండిపడింది. పన్ను రేట్ల తగ్గింపునతో ప్రయివేటు పెట్టుబడిని ప్రోత్సహించడం, ప్రపంచవ్యాప్తంగా పోటీ వాతావరణాన్ని ఎదుర్కొనే ఉద్దేశ్యం అయినప్పటికీ దీని ప్రభావం అసంపూర్తిగానే ఉందని అజీమ్ ప్రేమ్‌జీ యూనివర్శిటీలో ఎకనామిక్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ జికో దాస్‌గుప్తా పేర్కొన్నారు. ప్రయివేటు పెట్టుబడులను ప్రోత్సహించడం, ఉద్యోగాలను సృష్టించడం, పోటీ వ్యాపార వాతావరణాన్ని నెలకొల్పానే ఉద్దేశ్యంతో సాధారణంగా పన్ను ప్రోత్సాహకాలు ఇస్తారన్నారు. కాగా.. ఇటీవల మోడీ సర్కార్ కొత్త ట్రెండ్‌ను అవలంబిస్తున్న విషయం తెలిసిందే. తనకు అత్యంత కావాల్సిన అదానీ లాంటి పెట్టుబడదారులకు పన్ను తగ్గింపులు, ప్రోత్సాహకాలతో పాటు కారు చౌకగా ప్రభుత్వ ఆస్తులు, సంస్థలను కట్టబెట్టడం, ప్రజలపై అనేక భారాలు మోపి అదానీ ఆదాయాలు పెరిగేలా చేస్తున్న ఘటనలు విపరీతంగా పెరిగినట్లు రిపోర్టులు రావడం మరింత ఆందోళనకర అంశం.

భారత క్రికెటర్లకు ఆస్ట్రేలియా ప్రధాని ప్రశంసలు

రేపటినుంచి ప్రెసిడెంట్స్ ఎలెవెన్‌తో రెండ్రోజుల మ్యాచ్

కాన్‌బెర్రా: ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ ఆల్బనీస్ భారత క్రికెట్ బృందానికి గురువారం విందు ఇచ్చారు. ఈ సందర్భంగా జట్టు సభ్యులను కెప్టెన్ రోహిత్ శర్మ.. ఆస్ట్రేలియా ప్రధాని ఆల్బనీస్‌కు పరిచయం చేశారు. పెర్త్ టెస్టులో విజయం సాధించిన భారత క్రికెటర్లను అల్బనీస్ ప్రశంసించారు. బుమ్రా, కోహ్లిని ప్రత్యేకంగా మెచ్చుకున్నారు. మరోవైపు నవంబర్ 30నుంచి ప్రైమ్ మినిస్టర్ లెవన్ జట్టుతో టీమిండియా రెండు రోజుల పింక్ బాల్ ప్రాక్టీసు మ్యాచ్ ఆడనుంది. మనూకా ఓవల్ మైదానంలో ఆ మ్యాచ్ జరగనుండగా.. డిసెంబర్ 6 నుంచి ప్రారంభంకానున్న రెండవ టెస్టుకు.. ఇది ప్రాక్టీస్ మ్యాచ్ దోహదపడనుంది. జాక్ ఎడ్వర్డ్స్ నేతృత్వంలోని ప్రైమ్ మినిస్టర్స్ లెవన్ జట్టు కూడా ప్రధాని ఆల్బనీస్‌ను కలిసింది. ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్న భారతజట్టు పెర్త్ వేదికగా జరిగిన తొలిటెస్ట్‌లో ఏకంగా 295పరుగుల తేడాతో ఆస్ట్రేలియాను చిత్తుచేసింది. దీంతో టెస్ట్ సిరీస్‌లో 1-0 ఆధిక్యతలోనూ నిలిచింది.

15న మహిళల ప్రిమియర్ లీగ్ మినీ వేలం

బెంగళూరు: ఇండియన్ ప్రిమియర్ లీగ్(ఐపిఎల్) సీజన్-2025 వేలం ముగిసింది. ఇక మహిళల ప్రిమియర్ లీగ్(డబ్ల్యుపిఎల్) మినీ వేలం జరగనుంది. డిసెంబర్ 15న బెంగళూరు వేదికగా ఈ వేలం జరగనుంది. మొత్తం రూ.15కోట్లతో తమ జట్లలో ఖాళీలను భర్తీ చేసుకోనున్నాయి. ఆ ఫ్రాంచైజీ రూ.4.40కోట్ల నగదును ఖర్చు చేయాల్సి ఉంది. డిఫెండింగ్ ఛాంపియన్, స్మృతి మంధాన సారథ్యంలోని రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు రూ.3.25కోట్లు, రెండుసార్లు రన్నరప్ ఢిల్లీ క్యాపిటల్స్ రూ.2.50 కోట్ల నగదును కలిగి ఉన్నాయి. ప్రతి ఫ్రాంచైజీ 18నుంచి 20మంది ఆటగాళ్లను తప్పనిసరిగా కొనుగోలు చేసుకోవాల్సి ఉంది.

ఫ్రాంచైజీ	ఉన్న ఆటగాళ్లు	ఖాళీలు
బెంగళూరు	14	6
ముంబయి	14	4
ఢిల్లీ క్యాపిటల్స్	14	4
యుపి వారియర్స్	14	5
గుజరాత్ జెయింట్స్	14	6

క్వార్టర్స్‌కు లక్ష్యసేన్, ప్రియాన్ష

సయ్యద్ మోడీ సూపర్-300 బ్యాడ్మింటన్ టోర్నీ

న్యూఢిల్లీ: సయ్యద్ మోడీ సూపర్-300 బ్యాడ్మింటన్ టోర్నీ పురుషుల సింగిల్స్‌లో భారత షట్లర్లు సత్తా చాటారు. టాప్‌సీడ్ లక్ష్యసేన్, 2వ సీడ్ ప్రియాన్ష రాజ్‌వత్‌తోపాటు ఆయుష్ శెట్టి, సతీశ్ కుమార్ కూడా క్వార్టర్స్‌కు చేరారు. గురువారం జరిగిన ప్రి క్వార్టర్స్‌లో లక్ష్యసేన్ 21-14, 21-13తో డానియేల్ డుబావెంకో(మకావు), ప్రియాన్ష 21-15, 21-9తో లీ-ద్యూ పట్(సింగపూర్)ను చిత్తుచేశారు. ఇక సతీశ్ కుమార్ 23-21, 7-3తో వాంగ్-జెంగ్(చైనా)ను ఓడించి క్వార్టర్స్‌కు చేరారు. ఇక 8వ సీడ్ ఆయుష్ శెట్టి 21-12, 21-19తో మలేషియాకు చెందిన హో జస్టిన్‌ను చిత్తుచేశాడు. ఇక మహిళల సింగిల్స్‌లో ఉన్నతి హుడా 21-18, 21-19తో 4వ సీడ్ థాయ్‌లాండ్‌కు చెందిన పోంపిచాను చిత్తుచేయగా.. మహిళల డబుల్స్‌లో 2వ సీడ్ త్రీసా జోలీ-గాయత్రి గోపీచంద్ జంట 21-13, 21-10తో భారత్‌కే చెందిన భక్తి-గౌతమ్‌లను చిత్తుచేశారు. తీయ ప్రి క్వార్టర్స్‌లో సింధు 21-10, 12-21, 21-15తో భారత్‌కే చెందిన ఇరా వర్మను, తస్నిమ్ మీర్ 21-15, 13-21, 21-7తో భారత్‌కే చెందిన అనుమ ఉపాధ్యాయను ఓడించి క్వార్టర్స్‌కు చేరింది.

తెలుగు టైటాన్స్, యుపి గెలుపు

ప్రొ కబడ్డీ సీజన్-11

నోయిడా: ప్రొ కబడ్డీ సీజన్-11లో భాగంగా గురువారం జరిగిన పోటీల్లో తెలుగు టైటాన్స్, యుపి యోధా జట్లు విజయం సాధించాయి. తొలి మ్యాచ్‌లో యుపి జట్టు 33-29పాయింట్ల తేడాతో జైపూర్‌ను, తెలుగు టైటాన్స్ జట్టు 41-35 పాయింట్ల తేడాతో యు ముంబాను ఓడించాయి. యుపి జట్టులో భవానీ రాజ్‌పుట్(8), గగన్(6) రైడ్స్‌లో రాణించగా.. సుమిత్(5), హితేశ్(4) ట్యాకిల్స్‌లో మెరిసారు. జైపూర్ జట్టులో అర్జున్(6), నీరజ్(5) మాత్రమే రైడ్స్‌లో రాణించారు. ఇరుజట్లు రెండేసి సార్లు ప్రత్యర్థి జట్లను ఆలౌట్ చేయగా.. యుపి జట్టు రైడ్‌ల ద్వారా 15, ట్యాకిల్స్ ద్వారా 14పాయింట్లు సాధించింది. ఇక జైపూర్ జట్టు రైడ్‌ల ద్వారా 12, ట్యాకిల్స్ ద్వారా 13పాయింట్లు రాబట్టింది. ఇక తెలుగు టైటాన్స్ జట్టు అర్ధభాగం ముగిసేసరికి 25-12 పాయింట్ల ఆధిక్యతలో నిలిచింది.

ఢిల్లీలోని ప్రశాంత్ విహార్‌లో పేలుడు..

- ఒకరికి గాయాలు

న్యూఢిల్లీ : దేశ రాజధాని నగరం న్యూఢిల్లీలో శాంతిభద్రతలు క్రమేపి క్షీణిస్తున్నాయి. కేంద్ర హోంశాఖ స్వీయ పర్యవేక్షణలో ఉన్న రాజధాని ఇటీవల కాలంలో వరుస పేలుళ్ల చోటుచేసుకోవడం ఆందోళన కలిగిస్తోంది. తాజాగా ఢిల్లీలో గురువారం ఉదయం పేలుడు జరిగింది. రోహిణీలోని ప్రశాంత్ విహార్ ప్రాంతంలో పివిఆర్ మల్టీప్లెక్స్ సమీపాన తక్కువ తీవ్రతతో పేలుడు సంభవించిందని పోలీసులు తెలిపారు. ఈ ఘటనలో అదే ప్రాంతంలో పార్క్ చేసిన త్రీ వీలర్ డ్రైవర్‌కి స్వల్ప గాయాలైనట్లు పేర్కొన్నారు.

"గురువారం ఉదయం 11.48 గంటలకు ప్రశాంత్ విహార్ ప్రాంతంలో పేలుడు జరిగినట్లు కాల్ వచ్చింది. ఘటనాస్థలానికి నాలుగు ఫైరింజన్లు తరలించాం. మా బృందాలు మిగిలిన వివరాలను సేకరిస్తున్నాయి" అని ఢిల్లీ ఫైర్ సర్వీస్ అధికారి ఒకరు తెలిపారు. ప్రశాంత్ విహార్‌లోని సిఆర్‌పిఎఫ్ పాఠశాల సరిహద్దు గోడ సమీపంలో గత నెల పేలుడు జరిగిన సంగతి తెలిసిందే. ఈ పేలుళ్ల ఘటనలకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానిదే బాధ్యత అని, వరుస పేలుళ్లపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా సమాధానం చెప్పాలని ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషి డిమాండ్ చేశారు. రోహిణీలో చోటుచేసుకున్న పేలుడు ఘటనను ఆమె తీవ్రంగా ఖండించారు. శాంతిభద్రతల వైఫల్యానికి ఈ ఘటన నిదర్శనమని ఆమె పేర్కొన్నారు.

పశ్చిమాసియా సంక్షోభంలో తొలి ఆశా కిరణం !

లెబనాన్‌లో కాల్పుల విరమణపై యుఎన్ చీఫ్ వ్యాఖ్యలు

లిస్బన్ : తాజాగా ఇజ్రాయిల్, లెబనాన్‌లోని హిజ్బుల్లా మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం పశ్చిమాసియాను ముసురుకొన్న సంక్షోభం నేపథ్యంలో తొలి ఆశా కిరణమని ఐక్యరాజ్య సమితి సెక్రటరీ జనరల్ ఆంటానియో గుటెరస్ వ్యాఖ్యానించారు. ఈ ఒప్పందంలోని ఇరు పక్షాలు కూడా కాల్పుల విరమణ పట్ల నిబద్ధతను పాటిస్తూ, ఒప్పందాన్ని గౌరవించడం చాలా కీలకమని పేర్కొన్నారు. తన స్వస్థలమైన లిస్బన్‌కు వచ్చిన ఆయన టెలివిజన్‌లో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. కాల్పుల విరమణ ఎలా అమలవుతోందన్న అంశంపై లెబనాన్‌లోని ఐరాస శాంతి పరిరక్షక బలగాలు పర్యవేక్షించడానికి సిద్ధంగా వున్నా యన్నారు. గాజాలో కూడా తక్షణమే కాల్పుల విరమణ జరగాలని ఆయన ఆకాంక్షించారు. నెలల తరబడి అలుముకున్న అంధకారంలో తొలి ఆశా కిరణంగా లెబనాన్‌లో కాల్పుల విరమణ జరిగిందని, ఇది శుభ సూచకమన్నారు. ఈ ఘర్షణలకు అపారమైన మూల్యాన్ని చెల్లించిన సామాన్య పౌరులకు ఇది చాలా కీలకమని పేర్కొన్నారు.

న్యాయస్థానాల్లో 5 వేలకు పైగా ఖాళీలు

న్యూఢిల్లీ బ్యూరో: న్యాయస్థానాల్లో 5 వేలకు పైగా ఖాళీలు ఉన్నట్లు కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ తెలిపారు. రాజ్యసభలో ఒక ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. సబార్డినేట్, జిల్లా కోర్టులు 5,000 మందికి పైగా న్యాయమూర్తుల పోస్టులు భర్తీ చేయాల్సివుందన్నారు. అలాగే 25 హైకోర్టుల్లో 360 కంటే ఎక్కువ ఖాళీలు ఉన్నాయని తెలిపారు. జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ హిమా కోహ్లీ పదవీ విరమణ చేసిన నేపథ్యంలో సుప్రీంకోర్టులో రెండు ఖాళీలు ఉన్నాయని పేర్కొన్నారు. రాష్ట్రాలు, హైకోర్టుల మధ్య భిన్నాభిప్రాయాలు ఉన్న కారణంగా.. అఖిల భారత న్యాయ సేవ (ఎఐజెఎస్) ఏర్పాటు ముందుకు సాగడం లేదని ఆయన తెలిపారు. దిగువ కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసుల సంఖ్య 11 నెలల్లో 9 లక్షలకు పైగా పెరిగిందని తెలిపారు. 2024 జనవరి 1 నాటికి వివిధ దిగువ కోర్టుల్లో 4.44 కోట్లకు పైగా కేసులు పెండింగ్‌లో ఉండగా, ఇవి నవంబర్ 1 నాటికి 9.22 లక్షలకు పెరిగియాని తెలిపారు.

పాక్‌దే సిరీస్

మూడో వన్డేలో జింబాబ్వేపై గెలుపు

బులవాయో: జింబాబ్వేతో జరుగుతున్న మూడు వన్డేల సిరీస్‌ను పాకిస్తాన్ జట్టు 2-1తో విజయం సాధించింది. గురువారం జరిగిన మూడో, చివరి వన్డేలో పాక్ జట్టు 99 పరుగుల తేడాతో జింబాబ్వేను చిత్తుచేసింది. తొలిగా బ్యాటింగ్‌కు దిగిన పాకిస్తాన్ నిర్ణీత 50 ఓవర్లలో 6వికెట్ల నష్టానికి 303పరుగుల భారీస్కోర్‌ను నమోదు చేసింది. కమన్ ఘుమం(103) సెంచరీకి తోడు షఫీక్(50) అర్ధసెంచరీతో రాణించారు. జింబాబ్వే బౌలర్లు సికిందర్ రాజా, నవారుకు రెండేసి, ముజరబ్బాని, ఫరాజ్‌కు ఒక్కో వికెట్ దక్కాయి. అనంతరం పాకిస్తాన్ బౌలర్లు ఆయుబ్, అహ్మద్, రవూఫ్, జమాల్ రెండేసి వికెట్లతో రాణించి జింబాబ్వేను 204 పరుగులకే ఆలౌట్ చేశారు. జింబాబ్వే కెప్టెన్ ఎర్విన్(51) మాత్రమే అర్ధసెంచరీతో రాణించాడు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ కమ్రన్ గులామ్‌కు, సిరీస్ సైమ్ ఆయుబ్‌కు దక్కాయి. ఇరుజట్ల మధ్య మూడు టి20ల సిరీస్ ఆదివారం నుంచి ప్రారంభం కానుంది.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68